


# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 38 • పేజీలు : 12 • శుక్రవారం 8 నవంబరు 2024 • వెల : రూ. 5.00

Published from : Vijayawada | Visakhapatnam | Srikakulam | Rajahmundry | Kurnool | Guntur | Ongole | Nellore Tirupati







# విద్యుత్తు ఛార్జీలు పెరగవు

- గత జగన్ దుర్మార్గ పాలన వల్ల రాష్ట్రం వెనుకబాటు
- ఐదేళ్లు చేసిన పాపాల వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు
- దుర్మార్గులకు అధికారం ఇవ్వడమే ప్రజలు చేసిన తప్పు..
- కేంద్రం నిధులను దారి మళ్లించిన వైసీపీ ప్రభుత్వం
- పోలవరం డయాఫ్రమ్ వాల్‌ను నాశనం చేశారు
- విద్యుత్ ఉప కేంద్రాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు

అమరావతి, నవంబర్ 7 (ఆంధ్రపత్రిక) : ఐదేళ్లు సీఎంగా జగన్ చేసిన పాపాలతో నేడు ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. గురువారం రాజధాని అమరావతి ప్రాంతంలో పర్యటించిన ఆయన తుళ్లూరు మండలం తాళ్లాయపాలెం గ్రామంలో నిర్మించిన విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. జగన్ దుర్మార్గ పాలనతో రాష్ట్రం వెనకబడిందన్నారు. వైసీపీ పాపాలకు జనం బలవుతున్నారన్నారు. జగన్ చేసిన పాపాలకు బదులుగా ఓటర్లు ఎన్నికల్లో వాతలు పెట్టి ఇంటికి పంపించారన్నారు. దుర్మార్గులకు అధికారం ఇవ్వడమే ప్రజలు చేసిన మిగతా 7లో

## అమెరికా-భారత్ బంధం బలపడేనా?

- ఆశాజనకంగా ఉంటుందన్న అంచనాలు..
- హెచ్-1 వీసాలు, గ్రీన్ కార్డులు, ఉద్యోగావకాశాలు వంటి వాటిపైనే యువత దృష్టి



7

## పవన్ కళ్యాణ్‌తో హోంమంత్రి భేటీ



- తాజా రాజకీయాలతో పాటు.. శాంతిభద్రతలపై చర్చ
- నేరాల అదుపులో ప్రత్యేక దృష్టి సారించాలని పవన్ సూచన

7

## క్షీణిస్తోన్న సునీతా విలియమ్స్ ఆరోగ్యం?



న్యూఢిల్లీ,నవంబరు 7: వ్యోమగామి సునీత విలియమ్స్ అంతకుముందు చాలాసార్లు స్పేస్ స్టేషన్‌లోకి వెళ్లినా తాజాగా స్పేస్ స్టేషన్‌లో ఇరుక్కుపోయారు. బోయింగ్ స్టార్‌లైనర్ ప్రోబ్‌ను పరీక్షించేందుకు స్పేస్ స్టేషన్‌కు వెళ్లిన సునీత విలియమ్స్, బుచ్ విల్‌మోర్‌లు ప్రోబ్‌లో తలెత్తిన సమస్య కారణంగా అంతరిక్షంలోనే ఉండాల్సి వచ్చింది. జూన్ 5వ తేదీన స్పేస్ స్టేషన్‌లోకి వెళ్లిన వారు వచ్చే ఏడాది వరకు ఉండాల్సి వచ్చింది. అయితే ఎక్కువ రోజులపాటు అంతరిక్షంలో ఉండడంతో సునీత విలియమ్స్ అనారోగ్యానికి గురయినట్లు వార్తలు వస్తున్నాయి.. తాజా గా విడుదల చేసిన ఫొటోల్లో సునీత ఆరోగ్యం క్షీణించినట్లు స్పష్టమవుతోంది. సునీత విలియమ్స్ బరువు తగ్గినట్లు ఫొటో చూస్తే మిగతా 7లో

## ముంబై నటి జత్వాని కేసు




అమరావతి, నవంబరు 7 (ఆంధ్రపత్రిక):ముంబయి నటి కేసులో ఐపీఎస్ అధికారుల ముందస్తు బెయిల్ పిటిషన్లపై హైకోర్టులో గురువారం విచారణ జరిగింది. ముందస్తు బెయిల్ కోరుతూ ఐపీఎస్ అధికారులు కాంతిరాణా టాటా, విశాల్ గున్ని, ఏసీపీ హనుమంతరావు, సీఐ సత్యనారాయణ, న్యాయవాది ఇంకొల్లు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఇదే కేసులో సినీనటి ఇంప్లీడ్ అయ్యారు. వాదనలు విన్న న్యాయస్థానం. తదుపరి విచారణను నవంబర్ 26కు వాయిదా వేసింది. అప్పటివరకు గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పొడిగిస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

## పోరాటాన్ని మాత్రం ఆపేది లేదు



అమెరికా, నవంబరు 7:అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాలను అంగీకరిస్తున్నానని.. పోరాటాన్ని మాత్రం ఆపేది లేదని కమలా హారిస్ పేర్కొన్నారు. అధ్యక్ష ఎన్నికల్లో ఓటమి అనంతరం ఫలితాలపై ఆమె తొలిసారి స్పందించారు.వాషింగ్టన్ డీసీలోని హొవార్డ్ యూనివర్సిటీ వేదికగా తన మద్దతుదారులను ఉద్దేశించి ప్రసంగించారు. స్వేచ్ఛ కోసం శ్రమించాల్సి ఉంటుందన్నారు. అయితే.. దేశం కోసం చేసే పోరాటం ఎప్పుడూ విలువైనదేనని చెప్పారు. “ఇది ఆశించిన ఫలితం కాదు. దీని కోసం మనం పోరాడలేదు. కానీ.. దీన్ని అంగీకరించాల్సిందే. ఎన్నికల్లో పోటీపడిన తీరుపై గర్వంగా ఉంది. దేశం పట్ల ప్రేమ, సంకల్పంతోపాటు మీరు నాపై మిగతా 7లో

## అసభ్యకర పోస్టులతో రాక్షస ఆనందం

- సోషల్ మీడియా సైకో బాధితుల్లో నేనూ ఉన్నా..
- అసభ్యకర పోస్టులతో పరువు, ప్రతిష్ట దెబ్బతీసే పోస్టులు..
- పైశాచిక ఆనందం పొందే సైకోలపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల మండిపాటు



అమరావతి, నవంబరు 7 (ఆంధ్రపత్రిక): కొందరు సైకోలు, సైకో పార్టీలతో కలిసి సోషల్ మీడియాను భ్రష్టు పట్టించారని ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల మండిపడ్డారు. మానవ సంబంధాలు, మిగతా 7లో



## నియమాలను మధ్యలో మార్చలేం

సుప్రీంకోర్టు కీలక తీర్పు
ఉద్యోగ నియామకాల ఎంపిక ప్రక్రియ మధ్యలో నిబంధనలు మార్చరాదు

7

## చంద్రబాబు అనుభవంతో అభివృద్ధి

- డిప్యూటీ సీఎం పవన్ కీలక వ్యాఖ్యలు
- ప్రభుత్వంలో ఆ వాలంటీర్ల అంశమే లేదు
- వైసీపీ పాలనలో గ్రామ పంచాయతీ నిధులను దారి మళ్లించారు..
- గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేశాం



7

## ఉగ్రవాదంపై ఉక్కుపాదం



ఉగ్రవాద కట్టడికి ప్రధాని ప్రణాళికలు
“ఉగ్రవాదంపై పోరాడేందుకు బలమైన వ్యవస్థను ఏర్పాటు చేశాం..
కేంద్రమంత్రి అమిత్ షా 7



## గుత్తాధిపత్యానికి వ్యతిరేకం

నన్ను వ్యాపార వ్యతిరేకిగా చిత్రీకరించేందుకు భాజపా ప్రయత్నాలు..
ఉద్యోగాల కల్పన, వ్యాపారానికి, ఆవిష్కరణలకు, పోటీతత్వానికి మద్దతిస్తా...
బిజెపి విమర్శలపై రాహుల్ స్పష్టీకరణ 7

## టీడీపీ కార్యకర్తలు చెప్పిన వాళ్లకే పథకాలు

- చంద్రబాబును ప్రశ్నించే ధైర్యం పవన్‌కు లేదు
- దళిత హోంమంత్రి మీద ఇంత అక్కసా..
- ఏపీలో అరాచక పరిస్థితి కొనసాగుతుంది
- రాష్ట్రంలో చీకటి రోజులు నడుస్తున్నాయి
- ప్రశ్నించే వాళ్లు లేకుండా చేయాలని చూస్తున్నారు
- వైకాపా అధినేత జగన్ విమర్శలు



అమరావతి, నవంబర్ 7 (ఆంధ్రపత్రిక):డిప్యూటీ సీఎం స్థాయి వ్యక్తి లా అండ్ ఆర్డర్ లేదని అనటం ఆశ్చర్యంగా ఉందని మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ అన్నారు. దళిత మంత్రి మీద విమర్శలు చేసి ఊరుకున్నారని.. లా అండ్ ఆర్డర్ గురించి ప్రశ్నించాల్సింది చంద్రబాబుని మిగతా 7లో



## రైతుల ఇళ్లకు మంత్రి

విజయవాడలో రైతుల ఇంటికి స్వయంగా వెళ్లిన ఏపీ మున్సిపల్ శాఖ మంత్రి
ల్యాండ్ పూలింగ్‌పై అనుమానాలు నివృత్తి చేసేందుకు కార్యక్రమం.. 7

## చర్యలు చేపట్టినా కానరాని ఫలితం

- వాతావరణంలో ఎలాంటి మార్పు రాలేదు
- ఇంకా దిగజారుతున్న గాలిలో నాణ్యత
- పంట వ్యర్థాలను తగలబెడితే రెట్టింపు జరిమానాలు
- రూ.30 వేల వరకూ పెంచిన జరిమానా..
- యయునా నదిలో తీవ్రస్థాయికి చేరిన నురగ

న్యూఢిల్లీ, నవంబర్ 7: దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం రోజు రోజుకూ తీవ్రమవుతోంది. గత కొన్ని రోజులుగా ఢిల్లీ ఎన్సీఆర్ ప్రాంతంలో గాలి నాణ్యత చాలా పేలవమైన స్థాయిలో నమోదవుతోంది. ఏక్యూఐ లెవల్స్ రాజధాని ప్రాంతంలో 400కు మిగతా 7లో



ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# సర్వే జీవా సుఖినో భవంతు

భస్మాసురుడు అనేవాడు అసలు చరిత్రలో ఉన్నాడో, లేడో అనే అంశం అలా ఉంచితే, వాడికి ప్రతినిధిగా మానవాళి సజీవంగా ఉంది. వాడి లక్షణాలను పుణికిపుచ్చుకొని, ప్రపంచాన్ని శాసించాలను కుంటున్న మనిషి,తన మానసిక ప్రకృతికి తానే భస్మమైపోతున్నాడు.తనతోపాటు తన చుట్టూ ఉన్న ప్రకృతిని, కోట్ల జీవరాశులను భస్మం చేస్తున్నాడు.అందుకే, కంటికి కనిపించని కరోనా వంటి సూక్ష్మజీవులు,మంకీ పాక్స్ వంటివి పుట్టుకొస్తున్నాయి. మనిషి స్థాయి, భవిత ఏంటో తెలియజేస్తున్నాయి.. భూకంపాలు, సునామీ లు, బీభత్సమైన తుపానులు, ప్రకృతి వైపరీత్యాలన్నింటికీ మానవ తప్పిదాలే మూలం.ఈ భూమిపై కోట్లాది జీవరాసులున్నాయి. అందులో మానవజాతి ఒకటి. మిగిలిన జీవులన్నీ తమపని తాము చేసుకుంటూ పోతున్నాయి. తమ బతుకులు తాము బతుకుతున్నాయి. కానీ, మనిషి ఒక్కడే వాటిని కుదురుగా ఉండనివ్వ దంలేదు. తన అభివృద్ధి కోసం జీవరాశులను, ప్రకృతిని ధ్వంసం చేసుకుంటూ వెళ్తున్నాడు. తిరిగి ప్రకృతి కోపానికి తానే బలి అవుతున్నాడు. ఈ సమస్త సృష్టిలో జీవవైవిధ్యమే ఒక అందమైన అమరిక.కోట్ల జీవరా శుల్లో ఏ ప్రయోజనం లేనిది ఒక్కటీ ఉండదు. గడ్డిపరక నుంచి గద్ద దాక, తూతువుపిట్ట నుంచి తుమ్మచెట్టు దాకా అన్నీ అవసరమైనవి.ప్రతిదానికి ఇంకోదానితో సంబంధం ఉంది. ఇవ్వన్నీ కలిసి,ఈ జీవవ్యవస్థ నడుస్తోంది. చెరువుల్లో ఉండే కీటకాలను తిని కప్పలు జీవిస్తాయి. ఆ కప్పలను తిని పాములు జీవిస్తాయి.ఆ పాములను తిని గద్దలు జీవిస్తాయి.గద్దలు చచ్చిపోయిన తర్వాత వాటిని క్రిములు తింటాయి. తిని వూరుకోవు.వాటిని భూమిలో కలిపేస్తాయి.అవి మొక్కలకు ఎరువుగా మారుతాయి. అవి మనిషిని,మనిషితో పాటు మిగిలిన జీవవ్యవస్థలను బతికిస్తాయి.ప్రతి జీవికి,ఇంకొక జీవితో ఇంత అవసరం, ఇంత అనుబంధం ఉంది.ఇదంతా ఒక గొలుసుకట్టు విధానం. ఈ జీవవైవిధ్యంలో ఉన్న సత్యాన్ని, అవసరాన్ని, అనుబంధాన్ని మనిషి మెల్లగా మరిచిపోతూ ఈ బంధాలను తెంచేస్తున్నాడు. ఈ కోట్ల జీవరాశుల్లో ఒక్క ప్రాణి నశించినా, దాని ప్రభావం మిగిలినవాటిపై ఉంటుంది. వీటన్నింటిలో మనిషి జోక్యం ఎక్కువై పోతోంది. వీటి వినాశనానికి కారణమవుతున్నాడు.ప్రస్తుతం, ప్రతి ఏటా సుమారు 10,000 జీవరాశులు అంతరించి పోతున్నాయి.ఏ ఒక్క జీవి అంతరించినా,అది మానవ మనుగడకు ప్రశ్నగా మిగులుతోంది. జీవవైవిధ్యాన్ని క్షిద్రం చేస్తున్న సంధియుగంలో మనం ఉన్నాం. వీటన్నింటికీ కారణం మనిషిలో పెరిగిపో తున్న మితిమీరిన స్వార్థం. లక్షల సంవత్సరాల మనిషి మనుగడలో జీవనశైలి మారుతూ వస్తోంది. అనాగరికత నుంచి నవీన నాగరికత వైపు మనిషి పయనించాడు. ఆకులు అలములు తింటూ, చెట్టు బెరడ్లు కట్టుకొని, రాళ్లు కొట్టుకుంటూ, నిప్పును సృష్టించుకుంటూ జీవించిన దశ నుంచి అంతరిక్షంలో అడుగుపెట్టే వరకూ ఎదిగాడు. అంతటితో ఆగడం లేదు. అక్కడ కూడా మేడలు, మిద్దెలు కట్టాలనుకుంటున్నాడు. నేలవిడిచి సాముచేస్తున్నాడు. ఈ క్రమంలో, ఈ పరిణామంలో ఆధునిక జీవనశైలిలోకి వచ్చాడు.పరిశ్రమలు పేరుతో పర్యావరణ కాలుష్యం సృష్టించుకున్నాడు.దీంతో భూగోళం మొత్తం వేడెక్కిపోయింది. ఋతువులు మారిపోతున్నాయి. జీవవైవిధ్యం మొత్తం దెబ్బతింటోంది.మహాజీవ వైవిధ్యాలున్న ప్రాంతాల్లో భారతదేశం ప్రధానమైన దేశం. సుమారు 45వేల వృక్ష జాతులు, 77వేల జంతుజాతులు ఒకప్పుడు ఉండేవి.వీటిల్లో పదిశాతం పైగా ప్రమాదంలో పడ్డాయి. అడవులు దాదాపు యాభైశాతం అంతరించిపోయాయి. నీటి వనరులు డెబ్బై శాతం కోల్పోయాం.పచ్చికబైళ్ళు రూపుమాసిపోయాయి.వేట పేరుతో వన్యప్రాణులను చంపేస్తున్నాం. సముద్రతీరాలన్నీ అతలాకుతలం అయిపోయాయి.పిచ్చుకలు, కాకులు,రాబందులు, ఖడ్గమృ గాల వంటి అరుదైన జాతుల మనుగడ ప్రమాదంలో ఉంది. ఇవ్వన్నీ జీవవైవిధ్యానికి గొడ్డలిపెట్టులు. ఆరోగ్యానికి పునాదుల్లో ఒకటైన ఆహారం కాలుష్య కాసారమయ్యింది. ప్రకృతివ్యవసాయం నుంచి రసాయానికి వ్యవసాయం లోకి వచ్చాం.ఈ విధానంలో చేస్తున్న ఆహార ఉత్పత్తిలో మనిషికి శక్తి చేరడం లేదు. నిస్సత్తువ, నిస్సారంలోకి వెళు తున్నాడు. "కొంతమంది కుర్రవాళ్ళు పుట్టుకతో వృద్ధులు", అని శ్రీశ్రీ అన్నట్లు, చిన్న వయస్సు లోనే మనిషి వృద్ధుడవుతున్నాడు.రసాయన మందులతో ఉత్పత్తి చేసిన ఆహారం తింటూ, అనారోగ్యం పాలై, తాను కూడా మందులతోనే బతుకు సాగిస్తున్నాడు. ఒక్కమాటలో చెప్పాలంటే, ప్రకృతికి దూరమై, మందులకు దగ్గర య్యాడు. మొన్నమొన్నటి వరకూ ప్రకృతిహితుడుగా ఉండే భారతీయు డు కూడా ప్రకృతిహతుడుగా మారిపో యాడు. జీవవైవిధ్య సంరక్షణ అంశంగా ప్రతి సంవత్సరం అంతర్జా తీయ సదస్సులు జరుగుతూనే ఉన్నాయి. కానీ, ఆచరణలో వేడి పుంజు కోవడం లేదు.పర్యావరణ విధ్వం సం-జీవవైవిధ్యంలో ఎదుర్కొంటున్న సవాళ్లు చర్చనీయాంశాలుగానే మిగిలిపోతున్నాయి. కాలుష్యం, వాతావ రణ మార్పులు, ఆవాసాల నష్టం మొదలైన అంశాలు ఇప్పటికే ముసాయిదా ప్రతిపాదనలో చేర్చారు. మానవ జీవన పరిణామ క్రమంలో, ప్రగతి మాటున మహానగరాలు, నగరాలు, పట్టణాలు పూర్తిగా జీవవ్యతిరేక వాతావరణంలోకి వెళ్లిపోయాయి. ఆదివాసులు జీవించే కొండలు,కోనల్లోనే జీవవైవిధ్యం ఇంకా పదిలంగా ఉంది. కనీసం, వాటినైనా పచ్చగా కాపాడుకుందాం. మిగిలిన దేశాలతో పోలిస్తే, భారతీయులు ప్రకృతిని ప్రేమిస్తారు. పూజిస్తారు. ఇంకా, ఇక్కడ జీవవైవిధ్యానికి అనువైన భౌగోళిక పరిస్థితులు ఉన్నాయి. జీవవైవిధ్య సంరక్షణకు అంతర్జాతీయంగా అనేక ఒప్పందాలు కుదుర్చుకున్నారు. చట్టాలు చేసుకున్నారు. కానీ,అవి ఆశించిన స్థాయిలో అమలుకు నోచుకోవడం లేదు.ప్రభుత్వాలు క్షేత్రస్థాయిలో అమలయ్యే చర్యలు చేపట్టడం అత్యంత ఆవశ్యకం. జీవవైవిధ్యాన్ని మనిషి ఎంత కాపాడుకుంటే? అంత మనుగడ సాగిస్తాడు. లేకపోతే,మిగిలిన జీవుల్లా,వాడూ ఏదో ఒకనాడు అంతరిస్తాడు. అశోకుడు చెట్లు నాటించెను.వృక్షో రక్షతి రక్షితః.. అనే వాక్యాలు కాగితాలకే పరిమితం చెయ్యకుండా,జీవితాలకూ అన్వయించుకుందాం.

బతుకుదాం, బతికిద్దాం.

# అంతర్జాతీయంగా కొనుగోళ్ల మద్దతులో క్షీణత

## స్వల్పంగా తగ్గుతున్న బంగారం ధరలు



అక్టోబరులో ఎన్నడూ లేనంత గరిష్ఠస్థాయిలకు బంగారం, వెండి ధరలు చేరినా.. కొనుగోళ్ల మద్దతు లేకపోవడంతో మెల్లగా దిగివస్తున్నాయి. అయితే పెరిగినప్పుడు ఉన్న దూకుడు దిగిరావడంలో కనిపించడం లేదు. దీంతో బంగారం ఇప్పటికీ ఖరీదైనదిగానే ఉంది. అంతర్జాతీయంగా, దేశీయంగా గిరాకీ తగ్గడంతో బంగారం, వెండి ధరలు కొంతమేర దిగి వచ్చాయి. డాలర్ విలువ ఎన్నడూ లేనంత గరిష్ఠస్థాయి అయిన రూ.84.30కు చేరింది. మనదేశం బంగారం దిగుమ తులకు పూర్తిగా దిగుమతులపైనే ఆధారపడి ఉన్నందున, డాలర్ల రూపేణానే అంతర్జాతీయంగా కొనుగోలు చేయాల్సి వస్తోంది. ఫలితంగా ఇతర దేశాల్లో బంగా రం ధరలు బాగా తగ్గినా, మనదేశంలో ఆ మేర ప్రయోజనం మన కొనుగోలుదార్లకు ఉండటం లేదు. అంతర్జాతీయ విపణిలో ఔన్సు (31.10 గ్రాములు) బంగారం ధర బుధవారం ఒక్కరోజే 75 డాలర్ల మేర తగ్గి 2660 డాలర్లకు చేరింది. ఫలితంగా హైదరాబాద్ బులియన్ విపణిలో బుధవారం 10 గ్రాముల మేలిమి (999 స్వచ్ఛత) బంగారం ధర రూ.80,000 కంటే దిగి, రూ.79,100కు పరిమితమైంది. కిలో వెండి ధర కూడా రూ.92,700కు చేరింది. పసిడి ఔన్సు గరిష్ఠంగా అక్టోబరు 30న 2801 డాలర్లకు చేరింది కూడా. ఆ పరిస్థితుల్లో దేశీయంగా 10 గ్రాముల మేలిమి బంగారం ధర రికార్డు స్థాయిలో రూ.82,000కు చేరింది. కిలో వెండి ధర రూ.1.02 లక్షలను అధిగమించింది కూడా. ఫలితంగా దేశీయంగా ఈ లోహాల అమ్మకాలు గణనీయంగా తగ్గాయని బులియన్ సంఘాలు చెబుతున్నాయి. దీపావళి ముందొచ్చే ధన త్రయోదశి సందర్భంగా కూడా బంగారం అమ్మకాలు గతేడాదితో పోల్చుకుంటే 15 తగ్గాయని అంచనా. పాత ఆభరణాలు మార్చుకుని, కొత్తవి కొనుగోలు చేసుకునే వారు పెరిగారని బులియన్ సంఘాలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం అంతర్జాతీయ విపణిలోనూ బంగారం, వెండిపై లాభాల స్వీకరణ జరుగుతోంది. అధిక ధరల వద్ద కేంద్రబ్యాంకులు కూడా బంగారం కొనుగోళ్లను నిలిపేశాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ తాజా సమీక్షలోనూ వడ్డీరేట్లను 0.25 శాతం తగ్గిస్తుందనే అంచనాల మధ్య, డాలర్‌కు గిరాకీ పెరిగి పుత్తడికి గిరాకీ తగ్గింది. అక్టోబరులోనే డాలర్ సూచీ 3 శాతం రాణించింది. ఫలితంగా పెట్టుబడులు అటు మళ్లుతున్న సూచనలున్నాయి. ట్రంప్ అధ్యక్షుడిగా ఎన్నికైనందున డాలర్ మరింత బలోపేతం అవుతుందని భావిస్తున్నారు. పశ్చిమాసియా ఉద్రిక్తతలను బట్టి పసిడి ధరలు కదలాడే అవకాశం ఉందని, ఔన్సు బంగారం 2600 డాలర్ల స్థాయికి దిగిరావచ్చనే అంచనాలు ఉన్నాయి.

# పరహితమే పరమధర్మం

***ఆర్ట్ ఆఫ్ లివింగ్, ఆర్ట్ ఆఫ్ లీవింగ్‌ని సాధకులకు చూపిన మాస్టర్!***
***సనాతన ధర్మమును ఆచరించడం ఈ రోజుల్లో అసాధ్యం! అనే వారికి సుసాధ్యం చేసి చూపించిన టీచర్!***
***పరహితమే పరమధర్మం. యజ్ఞార్థజీవనమే దేహప్రయోజనం అని ఆచరించి చూపిన ఆధర్! డాక్టర్ కంభంపాటి పార్వతీకుమార్. భారతీయ సమాజానికి ఆదర్శ సనాతని కంభంపాటి. నిశ్శబ్దాకాశానికి మెట్లు నిర్మించిన శిల్పి పార్వతీకుమార్. వైవిధ్యభరితం వారి జీవితం. ఆదర్శమయం వారి జీవన విధానం. ఋషి తుల్యం వారి జీవనశైలి.***




**ఆర్ట్ ఆఫ్ లివింగ్ :** ఈ విషయాన్ని బయట్నుంచి చూసిన వారికంటే వారి సతీమణి కృష్ణకుమారి (ఆమెకూడా దేహాన్ని వదిలారు.) గారు చెబితే అర్థవంతంగా వుంటుంది. ఆమె అందరి కోరికపై జీవితంలో ఒకేఒక్క వ్యాసం రాశారు. అందులో ఇలా తెలిపారు. "శ్రీవారు నాకు ప్రప్రథమముగ వ్రాసిన లేఖలో 'తాను ఆధ్యాత్మిక మార్గనుయాయిననని, మార్గానుసరణలో భాగముగానే సమస్తము నడుచునని, అందులకు నా(భార్య) సహకారమున్నచో మార్గము సుగమము అగునని' తెలిపినారు. తెలిసో తెలియకో నా మార్గము కూడా అదేనని తెలిపితిని. వారి వృత్తి నిర్వహణ ఉదయం 8 గంటల నుండీ రాత్రి 8 గంటల వరకూ సాగేది. జగద్గురు పీఠము, సోదర బృందంతో కార్యక్రమా లు నిర్వహించుటకు ముందే, చిన్నవయసులోనే ఊరిలో పేరు ప్రఖ్యాతులు గల పెద్దవారు వారి సలహాలకోసం వచ్చేవారు. వచ్చినవారందరినీ వృత్తిరీత్యా సంతృప్తిపరచేవా రు. అంతర్గతంగా వారు భాగవత మార్గమున అందరిలోనూ అంతర్యామినే దర్శించేవారు. వాసుదేవోపాసన నిరంతరమూ కొనసాగించే వారు. ఓర్పు, నేర్పు, చురుకుదన ము కలవారు. వారి జ్ఞానంతో ఇతరులను ప్రచోదనము గావించు చున్ననూ భక్తికే ప్రాధాన్యత నిచ్చేవారు. "భక్తిని మించిన మాధుర్యము జ్ఞానము నందు లేదు. జ్ఞానమున కు గాని, యోగమునకు గాని, వైరాగ్యమునకు గాని భక్తియే పునాది అని పలుకుతుంటారు. భక్తిలేని వారికి పరమానందము కలుగదని వారి అభిప్రాయము. భాగవతము వారిహృదయము." అని తెలిపారు. **ఐడెంటిటీ ఆన్ ఎర్త్ : వైవిధ్య భరితం.** శ్రీకుమార్, హరేరామ హరేకృష్ణ శాస్త్రిగా పేరుగాంచిన కంభంపాటి వెంకటప్పయ్య, రామలక్ష్మీలకు తృతీయ సంతానం. విజయవాడలో, 7 నవంబర్ 1945 లో జన్మించారు. పార్వతీకుమార్, కృష్ణకుమారి దంపతికి కుమారుడు, కుమార్తె, మనవలు, మనుమరాలు ఉన్నారు. విశాఖపట్నంలో రావ్ అండ్ కుమార్ సంస్థ ఎంతో మంది చార్టెర్డ్ అకౌంటెంట్సు దేశానికి అందించినది, అందిస్తున్నది. రావ్ అండ్ కుమార్ కుమార్ వీరే. గొప్ప చార్టర్డ్ అకౌంటెంట్గా, ఫైనాన్షియల్ అడ్వయిజర్గా ఖ్యాతిగాంచిన వారు పారమార్థిక గ్రంథాలను అందించడం ఊహకు అందని విషయం. ఎప్పుడూ చిరునవ్వుతో ఏ సమస్యకైనా చక్కని పరిష్కారం చూపే వ్యక్తిగా మెలిగే వీరు, జ్ఞానామృత వాహికగా బోధలందిస్తారన్నది, వారి సహవాసులే నమ్మలేని నిజం. సర్కిల్ ఆఫ్ గుడ్విల్ ద్వారా సమాజానికి అనేక సేవలందిస్తున్న వీరు ఉచిత నేత్ర వైద్యశాల శంకర్ ఫౌండేషన్ వంటి అనేక సేవా సంస్థలకు సలహాదారుగా సేవలందించారు. వారి పేరుమీద నిత్యాన్నదాన కార్యక్రమం సాగుతూనే ఉన్నది. పార్వతీకుమా ర్ గారు చేసిన సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక సేవలను గుర్తించిన ఆంధ్ర విశ్వవిద్యాలయం వారిని 'డాక్టర్స్ ఆఫ్ లెటర్స్ హానోరిస్ కాజా, డి.లిట్ పట్టాతో సత్కరించింది. **వదలిన ముద్రలు :** గ్రంథకర్తగా... మాస్టర్ గారి సతీమణి భారతీయ ఋషిపత్ని కోవకు చెందినవారేనన్నది ఏకగ్రీవ అభిప్రాయం. మాస్టర్ కుమార్ రచనలన్నీ 'శృతు'లే తప్ప స్వయంగా రాసినవి కాదు. వారు శూన్యంలోకి చూస్తూ చెబుతుంటే కృష్ణకుమారి గారు, మరో ఇద్దరూ వ్రాస్తూ ఉండేవారు. అగ్ని, జూపిటర్-ది పాత్ ఆఫ్ ఎక్స్పాన్షన్, సన్-దట్ ఐయామ్, యురేనస్-ది ఆల్కెమిస్ట్ ఆఫ్ ఏజ్, మూన్-ద కీ, మెర్క్యురీ- ది ఆల్కెమిస్ట్, మాథ్స్-ద కుమారా, వీనస్ - ది పాత్ ఆఫ్ ఇమ్మోర్టాలిటీ, సాటర్న్- ది పాత్ ఆఫ్ సింథసైజ్డ్ గ్రోత్, హెర్క్యులెస్-ది మాన్ అండ్ ది సింబల్, శ్రీదత్తాత్రేయ, హెల్త్ అండ్ హార్మోనీ మున్నగు గ్రంథాలున్నాయి. వారి గ్రంథాలు ఆంగ్లములోనే కాక స్పానిష్, జర్మన్ భాషల్లోనే ఎక్కువగా ముద్రితమైనాయి. ఆదరణ పొందినాయి. "జ్ఞానం ఎవరికీ చెందినది కాదు. కానీ అందరూ జ్ఞానానికి చెందిన వారే." జ్ఞానమే అర్హులైన వారిని వాహికలుగా చేసుకుంటుంది. అందుకే అందరూ సంకలనకారులే తప్ప గ్రంథ కర్తలు కాదు. భగవద్గీతను అందించిన గీతాచార్యుడు శ్రీకృష్ణుడు తప్ప! అన్నది శతాధిక గ్రంథకర్తగా వారి అభిప్రాయం. ముఖ్యంగా ప్రపంచానికి తెలియని "శంబళ" గురించి అనేక రహస్యాలతో ఇంగ్లీష్ లో గ్రంథాన్ని అందించారు. పురాణాలలో తప్ప అగస్త్యమహర్షి ఆశ్రమం ఎక్కడుందో ఎవరికీ తెలీదు. ఆ ఆశ్రమం తమిళనాడు, కొడనాడు వద్ద నీలగిరి హిల్స్లో ఉన్నదని శోధించి ఆ పర్వతాన్ని గుర్తించారు. అదే అగస్త్య మహర్షి ఆశ్రమంగా నిర్ధారణ చేశారు. అక్కడ ధ్యాన కేంద్రాన్నీ ఏర్పాటు చేశారు. విశాఖపట్నంలో సాగరతీరాన ఉన్న భవతారిణీ కాళీమాత ఆలయం, హీలింగ్ సెంటర్లో స్ఫటిక గోళ ప్రతిష్ఠాపన, సుందరవనంలో మాస్టర్ ఎక్కిరాల కృష్ణమాచార్యులవారి విగ్రహావిష్కరణ, అన్నమాచార్య విగ్రహావిష్కరణ, రుషికొండ దగ్గర్లో రామాద్రిలో అనేక ఆలయాల సమూహం, వేదవిద్యాబోధన, గోశాలతో, శ్రీరామ కోటి స్థూపాలతో, 33 అడుగుల 'అభయ హనుమాన్' శిల్పము, దాని చుట్టూ 108 ఆంజనేయ విగ్రహాల ప్రతిష్ఠాపన, అమెరికా, ఫ్లోరిడా, మయామీ నగరంలో శ్రీకృష్ణ విగ్రహ ప్రతిష్టాపన వంటివి ఇప్పటికీ ఎవరికీ తెలియని సజీవ సాక్ష్యాలే.

**మిషన్:** "నిత్యానందం, జ్ఞాన వితరణ, స్వేచ్ఛగా జీవించడం అనేది ఆర్యుల శాశ్వత సందేశం" అన్నారు సద్గురు శ్రీ శివానందమూర్తిగారు. ఈ లక్షణాలు పార్వతీకుమార్లో ప్రస్ఫుటంగా గోచరిస్తాయి. పుట్టపర్తి సాయిబాబా వారి వంటి అనేమంది మహాత్ములు కుమార్ గారిని ఆలింగనం చేసుకొని మురిసిపోయారు. ఎందరో యోగులు (అన్నోన్ మాస్టర్స్) ప్రత్యేకంగా రాధామాధవం, జగద్గురు పీఠం (వారి నివాసం కూడా అదే వచ్చి ఆశీర్వదించి వెళ్లేవారు. 'భృక్తరహిత తారక రాజయోగం' ద్వారా మానవాళిని ఉద్ధరించేందుకు అవతరించిన "మాస్టర్ సి.వి.వి" అనుయాయులుగా మాస్టర్ ఎక్కిరాల కృష్ణమాచార్యులవారు నెలకొల్పిన 'జగద్గురు పీఠం' 'ది వరల్డ్ టీచర్ ట్రస్ట్' అంతర్జాతీయ గౌరవ అధ్యక్షులుగా మాస్టర్ కుమార్ భారతీయ సంస్కృతిని విశ్వవ్యాప్తం చేశారు. ఇందుకు రెండుమార్లు భూప్రదక్షిణ చేశారు. భారత్, యూరప్, లాటిన్ అమెరికా, ఉత్తర అమెరికా, లండన్, స్పెయిన్, జర్మనీ వంటి అనేక దేశాలలో బృందాలను తయారు చేసి యోగమార్గంలో నడిపిస్తున్నారు. విదేశీయుల్ని భారతీయ సంస్కృతికి వారసుల్ని చేశారు. దీనికి ఉదాహరణ మాస్టర్ దేహం వదలిన తరువాత కూడా ప్రతియేటా విశాఖపట్నంలో జనవరిలో జరిగే గురుపూజలు(వేలాదిమంది పాల్గొనే ఆధ్యాత్మిక బృంద సహజీవనం)కు విదేశీ బృందాలకుచెందినవారు హాజరవుతుండడమే. అందుకే వారి గ్రంథాలు తెలుగులో కంటే ఇంగ్లీష్, జర్మనీ, స్పెయిన్ భాషల్లోనే ఎక్కువ ఉన్నాయి. విదేశీయులపై పార్వతీకుమార్ బోధల ప్రభావానికి సాక్ష్యాలు : "ది మాస్టర్- ది బ్రిడ్జ్ బిట్వీన్ ఈస్ట్ అండ్ వెస్ట్' అన్నారు మాస్టర్ కుమార్ గారిని పరిశోధించి వారు జీవించి ఉండగానే సంక్షిప్త జీవిత చరిత్ర రాసిన స్విట్జర్లాండ్ దేశీయురాలు సబైన్ మ్రోసెక్. "ది హీలర్- మాస్టర్ కెపికె అన్న వ్యాసాన్ని జర్మనీలో ప్రచురించారు ఆ దేశానికి చెందిన పైలర్ సోపేనా. "వైబ్రేటింగ్ లైట్ మాస్టర్ కెపికే" పేరిట అర్జెంటీనావాసి అలీసియా డెలూకా ఒక వ్యాసాన్ని ప్రచురించారు. ముఖ్యంగా 21 సంవత్సరాలుగా మాస్టర్ కెపికే చేసిన భౌగోళిక సేవలలో భాగంగా ఒక సదస్సులో "మార్తాపైలట్" అనే సత్సాధకురాలు కుమార్ గారి అర్ధాంగి కృష్ణకుమారితో ఇలా అన్నారు. "నీ భర్త పరమగురువులకు వాహిక. ఇది నిస్సం దేహము. వారి నిర్వర్తించే మే కాల్ (మాస్టర్ సి జ్ఞానసిద్ధిని పొందిన సుదినం) సభలలో నేను మూడు సార్లు పాల్గొన్నాను. నీ భర్త ప్రసంగిస్తున్న సమయంలో ఎందరెందరో పరమగురువులను నేను దర్శిస్తూ ఉంటాను. ఇదొక అద్భుతమైన విషయము. మేము ఆయన్నే గురువుగా ఆరాధిస్తాము. మరణ సమయంలో వారి కళ్లలోకి చూస్తూ దేహాన్ని వదుల్తాం" అని చెప్పిన సన్నివేశం పార్వతీకుమార్ ఏమిటో ఆవిష్కరిస్తుంది.

**ఆర్ట్ ఆఫ్ లీవింగ్:** "ఆధ్యాత్మికత అంటే సమాజానికి మేలు చేసేది. సమానత్వాన్ని నేర్పేదే ఆధ్యాత్మికత. విభజించేది కాదు!" అన్నది ఆధ్యాత్మికవేత్తగా వారి వివరణ. సనాతనధర్మం మనిషికి జీవించే కళనే కాక, మృత్యువును జయించే కళను కూడా నేర్పుతుంది. అటువంటి వారు దేహాన్ని మృత్యుబాధ లేకుండా సునాయాసంగా విడిచిపెడతారు. భారతీయ సంస్కృతిలో క్రమశిక్షణ, యోగమార్గమంతా అందుకే. అని బోధించడమే కాకుండా అంతే సునాయాసంగా నవంబర్ 1, 2022న దేహాన్ని వదలి తమ స్వస్థానం చేరుకున్నారు. వారున్నప్పుడే కాదు లేనప్పుడు కూడా వారు ప్రారంభించిన ఆధ్యాత్మిక, సామాజిక, సాంస్కృతిక సేవా కార్యక్రమాలు, నిత్యాన్నదాన కార్యక్రమాలు ప్రచారార్భాటాలు లేకుండా నిశ్శబ్దంగా వారున్నప్పటిలాగే కొనసాగుతుండడం విశేషం.

– నట్టి శ్రీనివాస్ రావు

# కార్తీకమాసం సందడి



"ఏరా చిట్టి నీరసంగా ఉందా! పిల్లలు పాలు తాగొచ్చు రా మధ్యలో. అయినా మేం పెద్ద వాళ్ళు ఉంటున్నాం కదా మీకెందుకురా ఈ ఉపవాసాలు అంటూ మాటిమాటికి పేరుపేరునా పిల్లలందరినీ ఆ ప్రత్యేకమైన రోజున అడుగుతూ ఉండేది ఆ పిల్లల తల్లి సీతమ్మ. మామూలుగా అయితే ఉదయం నుంచి సాయంకాలం వరకు ఏదో ఒక చిరుతిండి నములుతూ ఉండే పిల్లలకి ఆరోజు నోరు కట్టేసినట్లు ఉండేది. ఏవి తినడానికి వీల్లేదు. పిల్లలు ఉపవాసం ఉండాలనే రూలేమీ లేదు కానీ వాళు సరదా కొద్దీ ఉపవాస ఉండేవారు.ఇంతకీ ఆ ప్రత్యేకమైన రోజు ఏమిటి ?కార్తీక సోమవారం. అసలు కార్తీకమాసంలో ప్రతిరోజు ఒక ప్రత్యేకమైన రోజు. కార్తీకమాసం వచ్చిందంటే చాలు బోల్డు హడావుడి ఇంట్లో. అమ్మ తెల్లవారుజామునే లేచి కార్తీక స్నానం చేసి దీపాలు పెట్టుకోవడం. దగ్గర ఉన్న గుడిలో దీపాలు పెట్టడం. నాలుగు సోమవారాలు ఉపవాసాలు. నాగుల చవితి కార్తీక పౌర్ణ మి లక్ష పత్రి పూజలు కార్తీక సమారాధనలు వనభోజనాలు అబ్బ ఒకటేమిటి చాలా సందడిగా ఉండేది మా చిన్నతనాల్లో. పెద్ద వాళ్లతో పాటు పిల్లలు కూడా ఒకపక్క ఆకలి వేస్తున్న సరదాకి ఉపవాసాలు ఉండేవాళ్ళం. ఆకలి వేస్తుంది అని చెప్పడానికి మళ్లీ అహం అడ్డు వచ్చేది. పెద్దవాళ్లు పిల్లల పరిస్థితి మధ్యలో కనిపెట్టి వాళ్లే బలవంతంగా ఏదో ఒకటి తాగించేవారు. అదో సరదా. సాయంకాలం నాలుగు గంటలు అయితే చాలు అమ్మ స్నానం చేసి మడి బట్ట కట్టుకుని వంట ప్రారంభించేది. అప్పట్లో అన్ని కట్టెల పొయ్యిలు. ఒకపక్క ఉపవాసం ఉంటూ ఇంతమందికి రకరకాల పదార్థాలు రుచిగా శుభ్రంగా తయారుచేసే ఆ తల్లులకే ఉపవాస పుణ్యం . మామూలుగా చేసే వంట కాదు అది. ప్రతి సోమవారం ఏదో ఒక స్వీట్ హాట్ స్పెషల్ . చీకటి పడిన దగ్గర్నుంచి నక్షత్ర దర్శనం ఎప్పుడు అవుతుందని ఎదురుచూడడం అదొక సరదా. సరదా ఏముందిలెండి. చిన్నపిల్లలం కదా ఆకలి దంచేస్తుండేది. మరొక పక్కన నీరసం. మధ్యలో అమ్మతోపాటు శివాలయానికి వెళ్లి దర్శనం చేసుకుని రావడం అదొక వింత అనుభూతి. మామూలు రోజుల్లో అయితే కొబ్బరిచిప్ప ప్రసాదం అక్కడే కొట్టుకుని తినడం అలవాటు. ఉపవాసం రోజున ముట్టుకోవడానికి వీల్లేదు. చాలా కష్టంగా ఉండేది. ఏదో తెలిసి తెలియని వయసు.అమ్మ వంట చేసి కూర్చున్న నక్షత్రాలు కనపడకపోతే విస్తరి వేయడానికి లేదు. స్నానం చేసి మడిబట్టగట్టుకుని నక్షత్రాలు కోసం ఆకాశం వైపు చూడడం అది రాగానే దండం పెట్టుకుని ఆత్రుతగా అరిటాకు ముందు కూర్చుని ఇంక మాటల్లేవ్ ముద్ద దింపడమే. అరిటాకు భోజనం అంటేనే చాలా సరదా. ఆకుపచ్చటి అరిటాకులో వడ్డించిన రకరకాల పదార్థాలు చూడడానికి చాలా అద్భుతమైన బొమ్మలా కనపడేవి. ఆకులోపదార్థాలు వడ్డించడం కూడా ఒక కళ. బహుశా ఏ చిత్రకారుడు అటువంటి బొమ్మ గీయలేదేమో. మూలన ఉన్న ముద్దపప్పు కమ్మని నెయ్యితో మొదటి ముద్ద తినిపించేది. నోరు దురద పెడుతుందని భయపడిన కాస్తంత ఆవ పెట్టి బెల్లం కలిపి వండిన కంద బచ్చలి కూర తింటుంటే స్వర్గమే కనిపించేది. కొత్తిమీర వేసిన దప్పళం తెల్లగా మల్లె పువ్వు లాగమెరిసిపోతున్న పంచదార వేసిన పరమాన్నం ఒకపక్క పులిహోర ఆఖరి అంకం పెరుగు ఇలా భోజనం చేసి వచ్చిన తర్వాత అప్పుడు నిజంగా శివుడు కనపడేవాడు. ఇలా నాలుగు సోమవారాలు ఆనందంగా గడిచేవి. అయితే ఆకులోని పదార్థాలు మటుకు మారిపోయేవి. ఇక పిండి వంటలు అయితే చెప్పక్కర్లేదు. ఇంక నాగుల చవితి పండగ అయితే చెప్పక్కర్లేదు. పిల్లలం ఉపవాసం ఉండే వాళ్ళం కాదు గాని ఇంట్లో ఉండే అమ్మలు తప్పనిసరిగా ఉపవాసం ఉండేవారు. మేము ఉదయమే లేచి స్నానం చేసి పొట్టలో ఏమి పోసుకోకుండా పుట్టలో పాలు చలిమిడి చిమిలి ఆ నాగేంద్రుడికి నైవేద్యం పెట్టి చెవులకి పుట్టమన్ను పెట్టుకుని దండం పెట్టుకునేవాళ్ళం. " ఈ నూకను నువ్వు తీసుకుని నీ మూకను మాకు ఇవ్వు తండ్రి అని దండం పెట్టుకునే వాళ్ళు పెద్దవాళ్లు. సాధారణంగా సంతాన క్షేమం కోసం వివాహం ఆలస్యం అయినవాళ్లు పిల్లలు పుట్టని వాళ్ళు నాగేంద్రుడు గురించి ఎక్కువగా పూజలు చేస్తారు. ఆరోజు తోటలు దొడ్లు వీధులు అన్ని పుట్టల కోసం వెతుక్కునే ప్రజల తోటి సందడిగా ఉండేవి. ఇంకా దీపావళి రోజున కాల్చగా మిగిలిన బాణసంచా కొన్ని ఆరోజు కాల్చుకునే వాళ్ళం. ఇంకే ముంది ఆ రోజంతా చలివిడి చిమిలి అంతు తేల్చే వాళ్ళం. ఆ మర్నాడు సంగతి మీకు చెప్పక్కర్లేదు. కార్తీక మాసం నెల రోజులు పవిత్రమైన రోజులైనప్పటికీ మరొక ముఖ్యమైన రోజు కార్తీక పౌర్ణమి. ప్రవహించే నదిలో కానీ సముద్రంలో కానీ స్నానం చేయడం దీపాలు వెలిగించడం పగలంతా ఉపవాసం ఉండి రాత్రిపూట ఫలహారం చేయడం చంద్రుడికి చలిమిడి నైవేద్యం పెట్టడం శివారాధన సత్యనారాయణ స్వామి వ్రతాలు ఇవన్నీ వింత అనుభూతులు. ఆ వెన్నెల వెలుగులో చంద్రుడు అందం చెప్పక్కర్లేదు. ఈరోజు శివుడికి విష్ణువుకి కూడా ప్రీతికరమైన రోజు. ఇకపోతే సాయంకాలం శివాలయంలో జ్వాలాతోరణం ఒక ప్రత్యేకత. ఇది పార్వతి దేవి మ్రొక్కు. వరిగడ్డిని ఒక పెద్ద తాడులా చేసి ఈ పక్క ఆ పక్క స్తంభాలు పాతి ఈ వరి గడ్డి తాడుని ఆ స్తంభాలకు కట్టి కాగడాతో ఆ తాడును వెలిగించి మూడుసార్లు పల్లకిలో పార్వతీ పరమేశ్వరులను ప్రదక్షిణం చేయించడం అనాదిగా వస్తున్న ఆచారం. ఆ గడ్డి తాడు పూర్తిగా వెలగకుండా లాగి పశువులకు పెట్టడం పుణ్యం గా భావిస్తారు.. శివాలయం ఉన్న ప్రతి చోట తప్పని సరిగా ఈ జ్వాలాతోరణ కార్యక్రమాన్ని చేస్తారు. ఆ పల్లకి మోయడం చాలామంది అదృష్టంగా భావిస్తారు. చంటి పిల్లలను చంకలో ఎత్తుకున్నప్పుడు ఒక రకమైన వింత అనుభూతిని పొందుతాం .సాక్షాత్తు ఈ జగతికి తల్లిదండ్రులైన పార్వతీ పరమేశ్వరులని పల్లకిలో ఎత్తుకొని ప్రదక్షిణం చేయించడంలో ఉన్న ఆనందం మాటల్లో చెప్పలేం. ఇంకా కార్తీక మాసం నెల రోజులు శివాలయంలో ఇంచుమించుగా ప్రతిరోజు లక్ష పత్రి పూజలు జరుగు తాయి శివుడికి మారేడు దళాలు అంటే చాలా ఇష్టం. వేద పండితులు లక్ష మారేడు దళాలతో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు అమ్మవారికి కుంకుమ పూజలు తోటి ఈ లక్ష పత్రి పూజ జరుగుతుంది. ఈ 11 మంది రుత్వికులు పగలు ఉపవాసం ఉండి రాత్రి మాత్రమే భోజనం చేస్తారు. మధ్యాహ్నం పూట కొంచెం పలహారం తింటారు. మా పల్లిపాలెం గ్రామానికి పక్కనుండే నామవానిపాలెం గ్రామంలో ఉండే క్షత్రియ కుటుంబాలన్నీ కలిసి మా గ్రామంలో ఉండే వ్యాసేశ్వర స్వామి వారికి ప్రతి ఏట లక్ష పత్రి పూజ చేయించి మా ఇంట్లో అందరికీ కార్తీక సంతర్పణ చేసేవారు. ఆ రోజుల్లో గాడిపొ య్యిలు పెద్ద పెద్ద గుండిగలు తో వంటలు. ఆ గాడి పొయ్యి లు చాలామందికి ఈ రోజుల్లో తెలియవు. మా తరం వాళ్లకు తప్పితే. ఆ సందడి ఆప్యాయత ఆ వంటల రుచులు ఆ పదార్థా లు ఆ అభిమానాలు ఈరోజుల్లో కనపడవు. అందరూ కలిసికట్టుగా ఒకచోట ఏదైనా కార్యక్రమం జరిగితే సహాయం చేయడం నవ్వుతూ ఆప్యాయంగా వడ్డనలు చేయడం ఇప్పటి రోజుల్లో కనపడవు. ఎవరైనా మొహమాట పడతారేమో అని కొసరి కొసరి వడ్డించడం చాలా ఆనందంగా ఉండేది. ఇంకా వడ్డ న చేసే పాత్రల పేర్లు కూడా విచిత్రంగా ఉండే వి. నెయ్యి వడ్డించడానికి కొమ్ము చెంబు, పప్పు వడ్డించడానికి గోకర్ణం, అన్నం, బూర్లు వడ్డించడానికి తాటాకు బుట్టలు, పులిహోర కలపడానికి అన్నం ఆరబెట్టడానికి తాటాకు చాపలు ఇప్పుడు అవన్నీ లేవు. మరొక వింత అనుభవం బూరి మధ్యలో గుంటలా చేసుకుంటే అందులో కొమ్ము చెంబు తోటి నెయ్యి వడ్డించేవా రు.ఒక వరుసలో కూర్చున్న వాళ్లు అందరి భోజనం అయితే కానీ ఎవరూ లేచే వారు కాదు. ఆఖరున గోవింద నామస్మరణతో బంతి లేచేది. ఈ రోజుల్లో పిక్నిక్లు అంటున్నారు. ఏదో విహార యాత్ర స్థలాలకు నదీ తీరాలకి వెళ్లి భారీ ఎత్తున పండగ జరుపుకోవడం ఈ రోజుల్లో ఆచారం. అన్ని ఆధునికమైన వంటకాలతో భోజనం. ఆటలో పాటలు డాన్సులు ఇది ఈనాటి సరదా.ఆ రోజుల్లో కూడా తోటల్లో ఉసిరి చెట్టు కింద కుటుంబాలన్నీ కలిసి భోజనాలు స్వయంగా వండుకుని పిల్లలతోటి బంధువుల తోటి ఆటపాటతోటి కాలక్షే పం చేసి సాయంకాలం పూట ఇంటికి చేరే వాళ్ళం. సాధారణంగా ఇది పిల్లలకి సెలవు రోజుల్లోనే ఉండేది. ఎంతో సరదాగా ఉండేది. కుటుంబాల మధ్య ఆత్మీయత పెంచేది. ఇంకా కార్తీక శుద్ధ ద్వాదశి నాడు సాయంకాలం పూట తులసి మొక్కకు పూజ చేసి చుట్టూ దీపాలు వెలిగించి అటుకులు బెల్లం కొబ్బరి ముక్కలు కలిపిన ప్రసాదం దక్షిణతో కలిపి ఇచ్చేవారు. ఆ రాత్రి అందరి ఇళ్లకు వెళ్లి ప్రసాదాలు తెచ్చుకుని తిని ఎన్ని డబ్బులు వచ్చాయో లెక్కపెట్టుకునేవాళ్లం. అదొక సరదా. కార్తీకమాసం అంటేనే ఏ వీధి చూసినా ఏ దేవాలయం చూసిన ఏ ఇల్లు చూసినా దీపాల వెలుగులో కళకళలాడుతూ ఉండేది. ఆ రోజుల్లో ముసలి వాళ్లు నెల రోజులు ఒంటిపూట భోజనం చేసేవారు. ఇంకా ఆఖరి రోజున అరటి డొప్పలలో ఒత్తులు వేసి దీపాలు వెలిగించి కాలువలో కానీ నదిలో కానీ సముద్రంలో కానీ ఆఖ రికి పళ్లెంలో నీళ్లు పోసి ఆ నీళ్లలో ఈ దీపాలు పెట్టి పోలిని స్వర్గానికి పంపించడంతో కార్తీక మాసం సందడి ముగిసేది. ఆ రోజులు తలుచుకుంటే ఇప్పటికి ఆనందమే.

–సేనాధిపత్యం రమేష్

## క్యాన్సర్‌పై విజయం స్క్రీనింగ్‌తోనే సాధ్యం



ఎ.కొండూరు నవంబర్ 7 (ఆంధ్రపత్రిక) : ఎ. కొండూరు మండలప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో క్యాన్సర్ పై అవగాహన ర్యాలీ గురువారం నిర్వహించినట్లు వైద్యాధికారులు తెలియజేశారు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వద్ద జరిగిన ర్యాలీలో డాక్టర్ దివ్య,పిహెచ్ఎన్ దయామని హెచ్ వి పద్మావతి సూపర్ వైజర్ ఎం బాలమురళీకృష్ణ ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు గొల్లమందల గ్రామంలో జరిగిన ర్యాలీలో డాక్టర్ వి.స్వాతి ఏ ఎన్ ఎం ముని కుమారి ఎం ఎల్ హెచ్ పి మౌనిక ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ ముందస్తు పరీక్షలు ద్వారా క్యాన్సర్ వ్యాధి నుండి రక్షణ పొందవచ్చు అని అన్ని గ్రామాల్లో ఎన్ సి డి సి డి 3.0 సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు 18 సంవత్సరాల పై బడిన వారందరికీ ఉచితంగా క్యాన్సర్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఆరోగ్య సిబ్బంది మీ ఇంటికి వచ్చినప్పుడు వారికి సహకరించవలసినదిగా విజ్ఞప్తి చేశారు. అంతకుముందు గ్రామాల్లో క్యాన్సర్ వ్యాధి మహమ్మారిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.

## కూటమి ప్రభుత్వ హయాంలో గ్రామాలకు మహర్దశ



గుడూరు, నవంబర్ 07 (ఆంధ్రపత్రిక) : స్థానిక మండల పరిధిలోని లేళ్ళ గురువు గ్రామంలో పల్లెబాట కార్యక్రమం లో భాగంగా పెడన నియోజవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ , గ్రామంలోని సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తూ ముందుకు సాగుతుందన్నారు. రానున్న రోజుల్లో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ సహకారంతో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతున్నారు. కార్యక్రమం అనంతరం ఏర్పాటుచేసిన సభలో లేళ్ళ గురువు గ్రామ సర్పంచ్ నరహరిశెట్టి మానస, గణేష్ దంపతులు వైయస్సార్ పార్టీ నుంచి ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో జాయిన్ అవడంతో లేళ్ళ గురువు గ్రామంలో వైసీపీ ఖాళీ అయింది. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతన స్వామి, పుప్పాల భద్రయ్య, రాయపురెడ్డి శ్రీను, కుంబం నాగబాబు,నాగ, కుంబం శ్రీను పాల్గొన్నారు.

# దేవాదాయ శాఖలో త్వరలో 500 పోస్టుల భర్తీ

- దేశీయ రకం గోవులను పెంచేవారికి దేవాదాయ శాఖ తరపున 5 శాతం సబ్సిడీ
- త్వరలో దేవాలయ ట్రస్టు బోర్డుల నియామకాలు
- ముఖ్యమంత్రి చేతుల మీదుగా త్వరలో నిరుద్యోగ సంభావన
- ప్రసాదాలు, అన్న ప్రసాద తయారీలో ఏ గ్రేడ్ సామాగ్రే వాడాలి
- దేవాలయాల్లో కావాల్సింది ఆధ్యాత్మిక చింత.. వ్యాపార ధోరణి కాదు
- ఆలయాల్లో ఓంకారాలు, దేవతా మూర్తుల వేద మంత్రోచ్ఛారణ నిరంతరం వినిపించాలి
- ఎన్నికల హామీల అమలులో అగ్రభాగంలో దేవాదాయ శాఖ
- దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయ రెడ్డి



**విజయవాడ, నవంబరు 7 (ఆంధ్రపత్రిక) ;** దేవాదాయ శాఖలో ఖాళీగా ఉన్న వివిధ క్యాడెర్లలోని అధికారులు, అర్చకులకు సంబంధించి 500 పోస్టులను త్వరలోనే భర్తీ చేయనున్నామని దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. గొల్లపూడిలోని దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో గురువారం రాష్ట్రంలోని దేవాదాయ శాఖ అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేవాదాయ శాఖలో చాలా కాలంగా ఖాళీగా ఉన్న అర్చక విభాగం, పరిపాలనా పరమైన విభాగంలో సిబ్బందిని నియమించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. దేవాలయాలన్నీ పరిశుభ్రత, ఆధ్యాత్మికతలో కళకళలాడేట్లుగా అధికారులందరూ పనిచేయాలన్నారు. రాష్ట్రంలో ప్రతి ఆలయానికి ఒక చరిత్ర ఉందని దానిని కాపాడే విషయంలో నిర్లిప్తత ఉండకూడదన్నారు. కార్తీక మాసంలో నిర్దేశించిన ప్రాంతాల్లో చతుర్వేద సభలు నిర్వహించాలని, అందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గడచిన నాలుగు నెలల కాలంలో దేవాదాయ శాఖలో అనేక మార్పులు తీసుకుని వచ్చామని, ఇంతవరకు దేవాదాయ శాఖ అంటే చాలా చిన్నదిగా భావించే అందరి భ్రమలను తొలగిస్తూ ఈ శాఖ ఎంతో గొప్పది అనే విధంగా పేరు సాధించామని, ఈ పేరు చిరకాలం నిలిచిపోయేలా అధికారులందరూ సమిష్టిగా పనిచేయాలన్నారు. 50 వేలకు పైబడిన ఆదాయం ఉన్న దేవాలయాల్లోని అర్చకులకు కనీస వేతనం రూ.15 వేలు ఉండేలా నిర్ణయం తీసుకున్న విషయాన్ని గుర్తుకు తెస్తూ, దేవాలయాల ట్రస్టు బోర్డుల్లో అదనంగా ఇద్దరి సభ్యులను నియమించాలన్న నిర్ణయానికి సంబంధించిన ఆర్డినెన్స్ త్వరలో జారీ అవుతుందన్నారు. నిర్దేశిత కాలపరిమితితో, స్పష్టమైన మార్గదర్శకాలతో సభ్యుల నియామకానికి నోటిఫికేషన్ ను వెలువరిస్తామన్నారు. దసరా నవరాత్రుల సందర్భంగా కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో నిర్వహించిన వేద సభలో వేదపారాయణం పండితులనే కాకుండా పామరులను కూడా ఉత్తేజితం చేసిందని, దానిని ఒక ప్రాంతానికే పరమితం చేయకుండా, వేద పఠనం విశిష్టత, వేద స్ఫూర్తి నలుదిశలా కొనసాగుతూ, దాని అర్థాన్ని తెలుసుకోవాలనే ఉత్సుకత అందరిలో వచ్చేలా చూడాలన్న లక్ష్యంతో ఉమ్మడి జిల్లాలన్నిటా వేద సభలను నిర్వహించాలన్నారు. వేదాధ్యయనం చేసి, ఉపాధి కోసం ఎదురు చూస్తున్న వేద పండితులకు , యువగళం స్ఫూర్తితో సంభావన పేరుతో నెలకు 3 వేల ను అందించేందుకు ఉత్తర్వులు జారీ చేశామని, ఈ పథకం కింద గుర్తించిన సుమారు 600 మందికి త్వరలోనే ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా ఈ లబ్ధిని అందించనున్నామన్నారు.దేవాలయాల్లో ప్రసాదం, అన్న ప్రసాదం తయారీలో వినియోగించే సామగ్రిని అంతటినీ, ఏ గ్రేడ్ రకానివే వినియోగించేలా చూడటానికి, కేంద్రీకృత వ్యవస్థను తీసుకురానున్నామని,ఇందుకు సంబందించిన విధివిధానాలను రూపొందిస్తున్నామన్నారు. అంతే కాకుండా, ఆయా దేవాలయాల్లో పారిశుధ్య పనులు, భద్రతా ఏర్పాట్లు, ఇతరత్రా మానవ వనరుల వినియోగంలో కుడా కేంద్రీకృత విధానాలు తీసుకుని వస్తున్నామన్నారు. ఇటీవలి కాలంలో రాష్ట్రంలోని ప్రదానమైన దేవాలయాన్నిటిలోనూ ప్రసాదం రుచి గతంలో కంటే మెరుగ్గా ఉందన్న ఫీడ్ బ్యాక్ వస్తుందన్నారు. నాణ్యతా ప్రమాణాల విషయంలో ఎలాంటి రాజీ పడవద్దన్నారు. అవసరాలకు అనుగుణంగా ఆవు నెయ్యిని సరఫరా చేసేందుకు వీలుగా, దేశీయ గోవులను పెంచేందుకు ఆసక్తి చూపే వారికి దేవాదాయ శాఖ తరపున 5 శాతం సబ్సిడీని ఇవ్వాలనే ఆలోచన ఉందన్నారు. అంతే కాకుండా ఆయా దేవాలయాలకు దాతలు వివిధ రూపాల్లో విరాళాలు ఇస్తుంటారని, వాటిపై దాతల పేర్లు తప్పకుండా ఉండేలా చూడటంతో పాటు, వారికి ఆలయాల్లో సముచిత గౌరవమిస్తే, మరింత మంది దాతలు ముందుకు వస్తారన్న విషయాన్ని ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లందరూ గుర్తించుకోవాలన్నారు. అలాగే దాతలిచ్చిన విరాళాల వివరాలను ఎలక్ట్రానిక్ రూపంలో తప్పని సరిగా రికార్డు చేయాలన్నారు.ఆలయాల ఆస్తులు పరిరక్షణ చేయాల్సిన బాధ్యత మన అందరి పై ఉందని, ఇప్పటికే వివిధ రకాలుగా కబ్జా అయిన వాటిపై సమగ్రంగా నివేదిక రూపొందించాలన్నారు. అలాగే కొంత మంది అధికారులు ప్రైవేటు వ్యక్తుల భూములను 22(ఎ) కింద గుర్తించినందువల్ల, ఆయా వ్యక్తులు నష్టపోతున్నారని, దీనిని దేవాదాయ శాఖ అధికారులతో రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుని, జిల్లా కలెక్టర్ ద్వారా సమస్యను పరిష్కరించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి ఆలయంలోనూ ఆయా దేవతా మూర్తుల, నామ స్మరణ క్రమం తప్పకుండా జరిగేలా ఆలయం విశిష్టతను కాపాడాలని మంత్రి వివరించారు. పర్యాటక శాఖ తో సమన్వయం చేసుకుంటూ త్వరలోనే టెంపుల్ టూరిజం ను అభివృద్ధి చేస్తామని, ఇందుకోసం నియమించిన మంత్రివర్గ ఉప సంఘం సమావేశం కూడా త్వరలోనే నిర్వహించనున్నామన్నారు. దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్. సత్యనారాయణ, అదనపు కమిషనర్లు చంద్రకుమార్, రామచంద్రమోహన్ లతో పాటు పలువురు ఉన్నతాధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.

## ఎన్‌పిసిఐలో ఖాతాను నమోదు చేసుకోండి

**విజయవాడ, నవంబరు 7 (ఆంధ్రపత్రిక) ;** రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి ప్రతి సంక్షేమ పథకాన్ని నగదు బదలీ పద్ధతి ద్వారా లబ్దిదారులకు అందజేయడానికి సిద్ధమైంది. ప్రభుత్వ సంక్షేమ పథకాల తాలూకు నగదు లబ్దిదారుల ట్యాంక్ ఖాతాల లో జమ చేయడాన్నే నగదు బదలీ పద్ధత్ని అంటారు. నగదు బదిలీ ద్వారా పారదర్శకత మరియు జవాబుదారీతనం ఉంటుంది. వీటిని పొందడానికి ప్రతి లబ్దిదారుడు ఎన్‌పిసిఐ మ్యాపర్ లో తమ ఆధార్‌కి బ్యాంకు అకౌంట్ ను జత(సీడింగ్) చేయవలసి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం లెక్కల ప్రకారం సుమారు 68 లక్షల మందికి ఎన్‌పిసిఐ మ్యాపర్ లో ఆధార్ సీడింగ్ జరగలేదని తెలుస్తుంది. వెంటనే వీటిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జివిడబ్ల్యువి అండ్ విఎస్‌డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్ ను ఆదేశించింది. పోస్ట్ ఆఫీసు నెట్వర్క్ దృష్టిలో ఉంచుకొని జివిడబ్ల్యువి అండ్ విఎస్‌డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్ వారు పెండింగ్ లో ఉన్న అందరికీ ఎన్‌పిసిఐ లింకు చేయమని చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ ఆఫీసును కోరడం జరిగింది. మన రాష్ట్రం లో 10వేల పై చిలుకు పోస్ట్ ఆఫీసులు కలవు. ఈ అవసరాన్ని దృష్టి లో ఉంచుకొని ప్రతి లబ్దిదారుడుకి ఇబ్బంది కలగకుండా గ్రామ ప్రజల సౌకర్యార్థం తమ గ్రామం లోనే గ్రామ లేదా వార్డ్ సచివాలయాల వద్ద మా పోస్ట్ ఆఫీసు సిబ్బంది ద్వారా అకౌంట్ ఓపెనింగ్ సదస్సు (క్యాంప్) లను నిర్వహిస్తున్నాము.ఈ ఐపిపిబి అకౌంట్ ఓపెన్ చేయటానికి కేవలం ఆధార్ కార్డు మరియు మొబైల్ నెంబరు సరిపోతుంది. ఎటువంటి జిరాక్స్ కాపీలు లేదా ఫోటో లు అవసరం లేదు. ఈ క్యాంప్ లను ఈ నెల 15వ తేది వరకు గ్రామ లేదా వార్డ్ సచివాలయాల వద్దనే నిర్వహించడం జరుగుతుంది. ఈ ఖాతా వల్ల లబ్దిదారులు బ్రాంచ్ తో సంబంధం లేకుండా దేశం లో ఉన్న ఏదైనా పోస్ట్ ఆఫీసు లో ఖాతాపరమైన సేవలను పొందవచ్చు. నిరక్షరాస్యులు కూడా తమ బయోమెట్రిక్స్ ద్వారా ఈ ఖాతా లో నగదు జమ, ఉపసంహారణ వంటి సేవలను సులభతరంగా పొందవచ్చు. ఈ ఐపిపిబి ఖాతాను వేరే ఏ ఇతర యుపిఐ యాప్స్‌కి అయిన లింక్ చేసుకొని యుపిఐ సేవలను పొందవచ్చు.కావున ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరూ తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాము.

## కేన్సర్ 3.0 సర్వే అవగాహన కార్యక్రమం



**విజయవాడ, నవంబరు 7 (ఆంధ్రపత్రిక) ;** ది 07-11-2024 వ తేది విజయవాడ పాత ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ యం సుహాసిని ఆదేశానుసారం జిల్లా ఎన్‌సిడి-సిడి కార్యక్రమం అధికారి డాక్టర్ మాధవీ నాయుడు ఈ కార్యక్రమంను నిర్వహించడం జరిగినది. ఈ అవగాహన ర్యాలీ కార్యక్రమంను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ యం సుహాసిని, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఏ.వి.రావు గారు జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా కేన్సర్ పై అవగాహన ప్రజల్లో పెంచడం ద్వారా ప్రాధమిక దశలో ఈ వ్యాధిని గుర్తించడం ద్వారా ఈ వ్యాధి చికిత్స సులభతరం అవుతుందని దాని కోసం జిల్లా లో ఈ నెలలో 18 సంవత్సరాలు పైబడిన వారికి సి.హెచ్.ఓ .,ఏ.ఎన్.ఎమ్ .,ఆశా కార్యకర్త తో కూడిన బృందం ప్రతి ఒక్కరిని పరీక్షలు నిర్వహించి కేన్సర్ లక్షణాలు ఉన్నవారికి తగిన పరీక్షలు ద్వారా నిర్ధారించి చికిత్స అందించడానికి చర్యలు చేపడతారని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా యం.సుహసిని అన్నారు.అదే విధంగా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఏ.వి రావు మాట్లాడుతూ ఈ నెలలో ప్రారంభం కానున్న కేన్సర్ 3.0 సర్వే ద్వారా సమాజంలో ప్రాధమిక దశలో కేన్సర్ గుర్తింపు సాద్యం అవుతుందని తద్వారా సత్వర చికిత్స అందించడం ద్వారా అనేక మంది కేన్సర్ నుండి విముక్తి పొందవచ్చు అని దాని కోసం అంకాలజీ విభాగం ద్వారా మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవగాహన ర్యాలీ పాత ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఏలూరు లాకులు వరకూ కోనసాగినది.ఈ కార్యక్రమం లో ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ విద్యార్థిని కేన్సర్ అవగాహన గేయం పాడి అందరినీ అలరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో డి.సి.హెచ్.ఏస్ డా.బి.సి.కె నాయక్., ప్రభుత్వ ఆసుపత్రి సి.ఏస్ ఆర్.ఎం.ఓ లు డా.పద్మావతి,,డా.శోభరాణి,డా.శ్రీనివాసరాజు, ప్రభుత్వ ఆసుపత్రి అంకాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.ఆశా పర్వీన్, అదేవిధంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నుండి డి.ఎల్.ఏ.టి.ఓ డా జె.ఉషారాణి,డి.యం.ఓ డా.మెతీబాబు,ఎన్.హెచ్.ఎం డి.పి.యం.ఓ డా.నవీన్., ఏపిడిమియాలజిస్ట్ డా స్నేహ సమీర,డా బాలాజీ,డా.విద్యాసాగర,డా.కార్తీక్, అదేవిధంగా నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీమతి పద్మావతి , శ్రీమతి శ్రీదేవి, శ్రీమతి పద్మ, శ్రీమతి భారతి, ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ విద్యార్థులు,పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు,ఎన్.జి.ఓ సభ్యులు, ఏ.ఎన్.ఎంలు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్కర్ష ఎస్ఎఫ్బీ సస్టైనబిలిటీ రిపోర్ట్ విడుదల

**విజయవాడ నవంబరు 7 (ఆంధ్రపత్రిక) ;** ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ 2023-24 ఆర్థిక సంవత్సరానికి తన తొలి సస్టైనబిలిటీ రిపోర్ట్‌ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. పర్యావరణ, సామాజిక పాలన సూత్రాలను దాని ప్రధాన కార్యకలాపాలలో ఏకీకృతం చేసే దిశగా బ్యాంక్ యొక్క ప్రయాణంలో ఇది ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందనీ బ్యాంకు డైరెక్టర్ గోవింద్ సింగ్ చెప్పారు. యూ సస్టైన్ పేరుతో రూపొందించబడిన ఈ సమగ్ర నివేదిక, స్థిరమైన అభివృద్ధి మరియు బాధ్యతాయుతమైన బ్యాంకింగ్‌ను ప్రోత్సహించడంలో బ్యాంక్ యొక్క వ్యూహాత్మక కార్యక్రమాలు మరియు విజయాలను హైలైట్ చేస్తుందన్నారు. ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్‌లో, స్థిరమైన బ్యాంకింగ్ అనేది ఒక బాధ్యత మాత్రమే కాకుండా మా వాటాదారులకు దీర్ఘకాలిక విలువను సృష్టించే మార్గం అని మేము నమ్ముతున్నామన్నారు. ఈ నివేదిక మన కాలంలోని పర్యావరణ మరియు సామాజిక సవాళ్లను పరిష్కరిస్తూ ఒక స్థితిస్థాపకంగా మరియు సమ్మిళిత ఆర్థిక పర్యావరణ వ్యవస్థను పెంపొందించడానికి మా అంకితభావాన్ని ప్రతిబింబిస్తుందన్నారు.పూర్తి సుస్థిరత నివేదిక ఇప్పుడు బ్యాంక్ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉందనీ, వాటాదారులు ప్రజలు డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ డాట్ ఉత్కర్ష డాట్ బ్యాంక్ ను సందర్శించాల్సిందిగా కోరారు.

## ఐకానిక్ ఆహార శ్రేణిని అందుబాటులోకి తీసుకువచ్చిన కేఎఫ్‌సీ




**విజయవాడ నవంబరు 7 (ఆంధ్రపత్రిక) ;** తమ తాజా క్యాంపెయిన్‌లో కూడా కేఎఫ్‌సీ టేస్ట్ ది ఎపిక్ అని చెబు తోంది. దాదాపు మూడు దశాబ్దాలుగా, కేఎఫ్‌సీ ఫింగర్ లికిన్ చక్కని క్రిస్పీ చికెన్‌తో దేశవ్యాప్తంగా అభిమానులను ఆనందపరుస్తోంది. ఈ నవంబరులో కేఎఫ్‌సీ అత్యధికంగా విక్రయం అవుతున్న తన ఆహార ఉత్పత్తుల శ్రేణితో వేడుక చేసుకునేందుకు ఫ్యాన్ ఫ్యావెరెట్స్- ఐకానిక్ హాట్, క్రిస్పీ చికెన్, హాట్ వింగ్స్ నుంచి బోన్‌లెస్ చికెన్ పాప్‌కార్న్, పెరి-పెరి బోన్‌లెస్ చికెన్ స్ట్రిప్స్, వివిధ రకాల జింగర్ బర్గర్‌లు, రోల్స్, మరెన్నింటినో అందుబాటులోకి తీసుకువచ్చింది. భారతదేశ వ్యాప్తంగా ఉన్న వినియోగదారులు కేఎఫ్‌సీసిగ్నేచర్ మెను ఐటెమ్‌ల అత్యుత్తమ రుచి, సాటిలేని క్రంచ్‌తో టేస్ట్ ది ఎపిక్ రుచిని ఆస్వాదించవచ్చు.

## సామ్‌సంగ్ గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 6, జెడ్ ఫ్లిప్ 6లపై పండుగ ఆఫర్లు




**విజయవాడ నవంబరు 7 (ఆంధ్రపత్రిక) ;** భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, తమ అత్యంత ప్రజాదరణ పొందిన ఆరవ తరం ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లు గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 6, గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 6పై అద్భుతమైన రీతిలో పరిమిత కాల ఆఫర్‌లను ప్రకటించింది. గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 6ని కొనుగోలు చేసే వినియోగదారులు 24 నెలల నో-కాస్ట్ ఈఎంఐతో పాటుగా రూ. 1,44,999 కంటే తక్కువ ధరకే స్మార్ట్‌ఫోన్‌ను పొందుతారు. అదేవిధంగా, గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 6ని కొనుగోలు చేసే వినియోగదారులు పరిమిత కాలపు పండుగ ఆఫర్‌లో భాగంగా 24 నెలల నో-కాస్ట్ ఈఎంఐతో పరికరాన్ని కేవలం రూ. 89,999కి పొందుతారు. గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 6ను రూ. 2500 నుండి, గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 6ను రూ. 4028తో ప్రారంభమయ్యే సౌకర్యవంతమైన ఈఎంఐ అవకాశాల ద్వారా కొనుగోలు చేయవచ్చు.

## భారతదేశంలో అమెజాన్ క్రియేటర్ సెంట్రల్ ప్రారంభం

**విజయవాడ, నవంబరు 7 (ఆంధ్రపత్రిక) ;** భారతదేశంలో క్రియేటర్ సెంట్రల్‌ను ప్రారంభించినట్లు అమెజాన్.ఇన్ ప్రకటించింది. ఇది కంటెంట్ క్రియేటర్లను శక్తివంతం చేయడానికి రూపొందించబడిన ఒక సమగ్ర వేదిక. కంటెంట్ సృష్టి ప్రక్రియను క్రియేటర్ సెంట్రల్ క్రమబద్ధీకరిస్తుంది. సాంకేతిక సంక్లిష్టతలపై కాకుండా క్రియేటర్లు తమ సృజనాత్మకతపై దృష్టి పెట్టేందుకు వీలుగా సులభంగా తెలుసుకునే వర్క్‌ఫ్లోలు, అంకితమైన స్టోర్ ను అందజేస్తుంది. క్రియేటర్ సెంట్రల్‌తో, కంటెంట్ క్రియేటర్లు అమెజాన్.ఇన్‌లో తమ కంటెంట్‌ను సులభంగా ఉత్పత్తి చేయడంతో చేసి, ప్రచారం చేస్తూ లక్షలాది మంది షాపర్‌లను చేరుకోవచ్చు. క్రియేటర్ సెంట్రల్ తదుపరి కొన్ని వారాల్లో అమెజాన్ ఇన్‌ఫ్లుయెన్సర్ ప్రోగ్రామ్‌తో అనుబంధించబడిన 50 వేల మంది క్రియేటర్లకు అందించబడుతుంది.

## మిజోరామ్ ప్రజల ఆదర్శవంతమైన జీవన విధానాన్ని ప్రపంచానికి చాటండి

**ఆంధ్రప్రదేశ్ పర్యాటకులతో గవర్నర్ డాక్టర్ కంభంపాటి హరిబాబు**

**గవర్నర్ ఆహ్వానం మేరకు అచార్య యార్లగడ్డ నాయకత్వంలో పర్యటన**

**మిజోరామ్ విశ్వవిద్యాలయంలో ప్రత్యేక ప్రసంగం చేయనున్న అచార్య యార్లగడ్డ**



**మిజోరామ్ నవంబరు 7 (ఆంధ్రపత్రిక) ;** మిజోరామ్ ప్రకృతి సౌందర్య విశేషాలను, పర్యాటక అంశాలను ఇక్కడి ప్రజల ఆదర్శవంతమయిన జీవన విధానాన్ని లోకానికి తెలియ చెప్పాలని మిజోరామ్ గవర్నర్ కంభంపాటి హరిబాబు పిలుపు నిచ్చారు. ఎంతో ప్రశాంత రాష్ట్రంగా నీతి, నిజాయితీతో వ్యవహరించే ప్రజలు కలిగిన ప్రాంతంగా మిజోరామ్ ఉందన్నారు. గవర్నర్ హరిబాబు ఆహ్వానం మేరకు విశ్వహిందీ పరిషత్ జాతీయ అధ్యక్షుడు, పద్మభూషణ్, ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ నుండి 16 మంది సభ్యులతో కూడిన పర్యాటక బృందం 5 రోజుల పర్యటనకు మిజోరామ్ వచ్చారు. ఈ సందర్భంగా గవర్నర్ హరిబాబు మాట్లాడుతూ పర్యాటక పరంగా మిజోరామ్ ఎంతో ఆకర్షణీయ రాష్ట్రమని, ఇక్కడి ప్రజలు వినయ సంపన్నులని వివరించారు. ఇప్పటికీ కొన్ని ప్రాంతాల లో అమ్మకం దారుడు లేకుండా దుకాణాలు వుంటాయని ఎవరికి వారు కావలసిన వస్తువులు తీసుకుని నగదు అక్కడ పెట్టి వెళ్లిపోతుంటారని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణ లో పోలీసులు లేకుండా ప్రజలే స్వీయ నియంత్రణ పాటిస్తారని, ఎన్నికలలో బ్యానర్లు, లౌడ్ స్పీకర్లు, సభలు వుండవని, ఎవరంతట వారు తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకుంటారని గవర్నర్ అన్నారు.ఘర్షణ వాతావరణం కనిపించదని, ప్రజలు ప్రశాంత జీవితాన్ని కోరుకుంటారని నిజానికి ఈ విషయాలు దక్షిణాది రాష్ట్రాల ప్రజలకు తెలియవన్నారు. ఆంధ్రప్రదేశ్ నుండి మిజోరామ్ వెళ్లిన బృందానికి గవర్నర్ హరిబాబు రాజభవన్ అతిథి గృహం లో వసతి ఏర్పాటు చేయటమే కాక, వివిధ ప్రాంతాల పర్యటనకు అవసరమైన రవాణా సౌకర్యాలను సమకూర్చారు. ప్రత్యేకంగా వీరికి రాజభవన్ దర్బార్ హాలులో ఆత్మీయ విందును ఏర్పాటు చేశారు. బృందం సభ్యులు వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని బహూకరించి. గవర్నర్ దంపతులను సత్కరించగా అతిధులందరికి గవర్నర్ దంపతులు మిజోరామ్ సాంప్రదాయ ఉత్పత్తులను బహుకరించారు. వీరికి అవసరమైన వసతి, భోజన ఏర్పాటులను గవర్నర్ సతీమణి జయశ్రీ వ్యక్తిగతంగా పర్యవేక్షించి, మహిళల తో ప్రత్యేకంగా సమావేశమై విభిన్న విషయాలను తెలసుకున్నారు. మిజోరామ్ విశ్వవిద్యాలయంలో వున్న తెలుగు విధ్యార్థులు, అధ్యాపకులు, అక్కడి హిందీ విభాగంలోని ఆచార్యులతో అచార్య యార్లగడ్డ ప్రత్యేకంగా సమావేశమై ప్రసంగించేలా గవర్నర్ ప్రత్యేక ఏర్పాట్లు చేయ్యటం విశేషం.

### ఒడిషాకు చెందిన ఇద్దరు నవజాత శిశువులకు గుండె ఆర్టీరియల్ స్విచ్ ఆపరేషన్‌ను

## విజయవంతంగా నిర్వహించిన ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్



**విజయవాడ, నవంబరు 7 (ఆంధ్రపత్రిక) ;** ట్రాన్స్ పొజిషన్ ఆఫ్ గ్రేట్ ఆర్టరీస్ అనే హృదయ సంబంధిత వ్యాధి నవజాత శిశువులలో పుట్టుకతో వచ్చే అత్యంత క్లిష్టమైన వ్యాధి. ఈ వ్యాధిలో గుండె నుంచి శరీరానికి వెళ్లవలసిన బృహద్దమని మరియు ఊపిరితిత్తుల నుంచి వెళ్లవలసిన పుపుస ధమని యొక్క అమరిక అపసవ్య దిశలో మారిపోవడం. దీనివలన శరీరానికి చాలా వరకు చెడు రక్తం ప్రసారమవుతుంది. సాధారణంగా నవజాత శిశువుల్లో వచ్చే గుండె వ్యాధికి మొదటి మూడు నుంచి నాలుగు వారాల లోపు ఆపరేషన్ జరగనట్లయితే జఠరికలు కుచించుకొనిపోవడం జరుగుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఆపరేషన్ అనేది చాలా క్లిష్టతరం.ఒడిశా రాష్ట్రం, గంజాం జిల్లాకు చెందిన నాలుగు మరియు ఐదు నెలల వయసు కలిగిన ఇద్దరు శిశువులు బేబీ ఆఫ్ మమతా నాయక్, బేబీ ఆఫ్ పూజా రవుల ఒడిశాలోని రమేష్ హాస్పిటల్స్ అవుట్ రీచ్ సెంటర్ కు తీసుకుని రాగా పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్ డాక్టర్.వాసుదేవ్ ఆ శిశువులను పరీక్షించి గుండె స్కానింగ్ నిర్వహించగా గుండె ధమనుల అమరిక అపసవ్య దిశలో ఉండటం వలన ట్రాన్స్ పొజిషన్ ఆఫ్ గ్రేట్ ఆర్టరీస్ అనే వ్యాధి బయటపడిరది. సాధారణంగా మానవ శరీరంలో ఆక్సిజన్ 95 నుంచి 100 శాతం వరకు ఉంటుంది కానీ వీరిలో 55 నుంచి 65 శాతం మాత్రమే వుంది. ఇటువంటి పరిస్థితుల్లో చేసే ఆపరేషన్ ను "లేట్ ఆర్టీరియల్ స్విచ్ ఆపరేషన్" అంటారు. ఇటువంటి పరిస్థితుల్లో చేసే ఆపరేషన్లు విజయవంతం అయ్యే రేటు చాలా తక్కువ గా ఉంటుంది. రమేష్ హాస్పిటల్స్ పీడియాట్రిక్ కార్డియాలజీ వైద్య బృందం ఈ సమస్యకు శస్త్ర చికిత్స పరిష్కారంగా సూచించి ఇటువంటి శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహిస్తున్న రమేష్ హాస్పిటల్స్ ప్రముఖ పిల్లల మరియు పెద్దల గుండె శస్త్ర చికిత్సా నిపుణులు డాక్టర్.చిగురుపాటి భరత్ సిద్ధార్థ్ కు రిఫర్ చేసారు. క్లిష్టతరమైన ఈ ఆపరేషన్ ను డాక్టర్.భరత్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ప్రపంచవ్యాప్తంగా ఇటువంటి లేటుగా స్విచ్ ఆపరేషన్ చేసిన వారిలో ఆపరేషన్ విజయవంతమై ప్రస్తుతానికి జీవించి వున్నవారు 50 లోపు మంది మాత్రమే ఉన్నారని వైద్య బృందం తెలియ చేసింది.

ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్.పోతినేని రమేష్ బాబు మాట్లాడుతూ సంక్లిష్ట జన్యుపరమైన గుండె లోపాలతో పుట్టిన చిన్నారులకు చికిత్స అందించడం అనేది అత్యంత సమన్వయంతో కూడిన అనుభవజ్ఞులైన పీడియాట్రిక్ కార్డియాలజీ, కార్డియోథొరాసిక్ మరియు వాస్కులర్ సర్జరీ,అనస్థీషియాలజీ, నర్సింగ్ మరియు సహాయక సిబ్బంది యొక్క సమిష్టి కృషి ఫలితంతో మాత్రమే విజయవంతం అవుతాయని ఈ సందర్భంగా క్లిష్టమైన వైద్య చికిత్సను అందించిన చిన్న పిల్లల గుండె వ్యాధి నిపుణుల వైద్య బృందాన్ని అభినందించారు. నైజీరియా, కాంబోడియా, టర్కీ, బంగ్లాదేశ్ మరియు పాకిస్తాన్ నుంచి వచ్చిన పిల్లలకు విజయవంతంగా గుండె శస్త్ర చికిత్సలు నిర్వహించామని అదే తరహాలో ఒడిషా రాష్ట్రానికి చెందిన గంజాం జిల్లాకు చెందిన ఈ ఇద్దరు శిశువులు కోలుకోని మంచి ఆరోగ్యంతో తిరిగి వెళు తున్నందుకు వారికి శుభాకాంక్షలు తెలియచేశారు.

ఈ పత్రికా సమావేశంలో ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్.నాదెళ్ల గిరిబాబు,చిన్న పిల్లల గుండె వైద్య నిపుణులు డాక్టర్.వాసుదేవ్,డాక్టర్.జ్యోతి ప్రకాష్,డాక్టర్.కత్తుల అనూష మరియు గుండె శస్త్ర చికిత్సా వైద్య నిపుణులు డాక్టర్.చిగురుపాటి భరత్ సిద్ధార్థ్ మత్తు వైద్య నిపుణులు డాక్టర్.పవన్ పాల్గొన్నారు.

## ఈనెల 9 నుండి మోంట్ జెలిత్ క్రీడా పోటీలు

- హాజరుకానున్న 1500 మంది విద్యార్థులు
- పోటీలకు ఆతిత్యమివ్వనున్న యన్.యస్.యమ్ పాఠశాల




**విజయవాడ, నవంబరు 7 (ఆంధ్రపత్రిక) ;** పాఠశాల స్థాయి నుండే విద్యార్థులలో క్రీడల పట్ల ఆసక్తి కలిగించాలనే ఉద్దేశంతో ఈనెల 9వ తేదీ నుండి మూడు రోజుల పాటు పటమట ఎన్ఎస్ఎం పబ్లిక్‌స్కూల్ నందు ' మోంట్ జెనిత్-2024" పేరుతో 35వ జాతీయ మోంట్ ఫోర్ట్ గేమ్స్అ0డ్ స్పోర్ట్స్ మీట్‌ను నిర్వహించనున్నట్లు ఎన్.ఎస్.ఎం పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ రాయప్పరెడ్డి తెలిపారు. పటమటలోని ఎన్ఎస్ఎం పాఠశాల ప్రిన్సిపాల్ ఛాంబర్ నందు గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈస్పోర్ట్స్ మీట్ నందు దేశంలోని వివిధ రాష్ట్రాలలోని మోంట్ ఫోర్ట్ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. వివిధ రాష్ట్రాలకు సంబంధించి 3300 పాఠశాలల నుండి సుమారు 1500 మంది విద్యార్థులు వివిధ క్రీడా పోటీలలో పాల్గొంటారని తెలిపారు. బాస్కెట్‌బాల్, ఖో ఖో, టేబుల్ టెన్నిస్, వాలీబాల్, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్‌లో పోటీలు నిర్వహిం చనున్నట్లు తెలిపారు. పోటీల నిర్వహణకు క్రీడారంగంలో నిపుణులైన కోచ్‌ల పర్యవేక్షణలో జరుగుతాయని తెలిపారు. పోటీలను ఈనెల 9వ తేదీ శనివారం ఉదయం 9 గంటలకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ క్రీడా జ్యోతిని వెలిగించి ప్రారంభిస్తారన్నారు. 11వ తేదీన సోమవారం సాయంత్రం జరిగే ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర విద్య, ఇన్మర్మేషన్ టెక్నాలజీ బి మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిధిగా పాల్గొని విజేతలకు బహుమతులను అందచేస్తారని తెలిపారు. పోటీల ప్రారంభ సభకు హైదరాబాద్ ప్రావిన్సీ ప్రొవిన్షియల్ సుపీరియర్ రెవరెంట్ బ్రదర్ ఫైన్ అలెక్స్, హైదరాబాద్ ప్రొవెన్సీ ఎడ్యుకేషన్ కన్వీనర్ రెవరెంట్ బ్రదర్ సంతోష్ కుమార్,పూణే ప్రొవిన్సీ ఎడ్యుకేషన్ కమీషన్ కన్వీనర్ బ్రదర్‌షాజన్ ఆంటోని అతిధులుగా పాల్గొంటారని తెలిపారు. ముగింపు కార్యక్రమానికి విజయ వాడ బిషప్ మోస్ట్ రెవరెంట్ జోసఫ్ రాజారావు అధ్యక్షత వహిస్తారని తెలిపారు. విలేకరుల సమావేశంలో వైస్ ప్రిన్సిపాల్ బ్రదర్‌బాలారెడ్డి, కరస్పాండెంట్ బ్రదర్ మాంటి పాల్గొన్నారు.

ఆంధ్రపత్రిక

గుంటూరు జిల్లా

శుక్రవారం 8 నవంబరు 2024

## పాఠశాల దగ్గర వైన్ షాప్‌ను వ్యతిరేకిస్తూ రోడ్డెక్కిన విద్యార్థులు



**దాచేపల్లి, నవంబరు 7 (ఆంధ్రప్రత్రిక) :** పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం దాచేపల్లి మండలం కేసానుపల్లి స్కూల్ సమీపం లో నూతన వైన్ షాపు ఏర్పాటు ను వ్యతిరేకిస్తూ గ్రామస్తులు, విద్యార్థులు దాచేపల్లి – కారంపూడి రోడ్డు పై ధర్నా కు దిగిన ఘటన గురువారం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనావాసాలు మధ్య మద్యం షాపు ఏంటని ప్రశ్నించారు. వైన్ షాప్ సమీపంలో స్కూలు ఉందని నిత్యం స్కూల్ విద్యార్థులు రాకపోకలు జరుగుతూ ఉంటాయని ,ఈ ప్రాంతంలో మద్యం షాపు ఎలా ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు. కొందరు మహిళలు ఇళ్ళ లో ఒంటరిగా ఉంటారని షాపులో మద్యం సేవించిన వారి వలన అనేక సమస్యలు ఎదురవుతాయని అధికారులు స్పందించి స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన మద్యం షాపును తక్షణమే తీసివేయాలని డిమాండ్ చేశారు వైన్ షాప్ యాజమాన్యానికి ధర్నా నిర్వహిస్తున్న నిర్వాసితులకు మధ్య వాగ్వాదం జరగగా రంగ ప్రవేశం చేసిన పోలీసులు గొడవ ను సద్దుమణించారు. వైన్ షాప్ తీసేంతవరకు ఆందోళన కొనసాగిస్తామని గ్రామస్తులు స్పష్టం చేశారు.

# మండలంలో ఇసుక దోపిడి

- కొద్దిమంది అధికార పార్టీ నాయకుల చేతుల్లో ఇసుక దందా
- ఆంజనేయ రాజు, సిపియం మండల కార్యదర్శి
- టన్నుకు రూ .1500 నుండి 2000 వరకు వసూలు
- ధరలు తగ్గించకపోతే ఆందోళన కు దిగుతాం.
- సిపిఎం మండల కార్యదర్శి ఆంజనేయ రాజు

**దాచేపల్లి, నవంబరు 7(ఆంధ్రపత్రిక) :** ఉచిత ఇసుక ఇస్తామన్న ప్రభుత్వం హామీ పేపర్లకే పరిమితం అయ్యిందని సిపిఎం దాచేపల్లి మండల కార్యదర్శి ఆంజనేయ రాజు ధ్వజమెత్తారు. ఉచితం పేరుతో దాచేపల్లి మండలం లో టన్ను ఇసుక రూ. 1500 నుండి 2000 ల వరకు అమ్ముతూ ఇసుక దోపిడీ కి పాల్పడుతున్న వైనం పై రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం దాచేపల్లి లో మీడియాతో మాట్లాడారు. పోయిన ప్రభుత్వంలో ఇసుక ఉచితం కాకపోయినా 5 వేల రూపాయలకు దొరికే ఒక ట్రాక్టర్ ఇసుక ఇప్పుడు 7500 రూపాయలు పైగా పెట్టి కొనాల్సి వస్తుందన్నారు. ఒక టన్ను ఇసుక కు 1500 నుండి 2000 రూపా యల వరకు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. మండలంలో అధికార పార్టీ అండతో కొందరు సిండికేట్ గా మారి ఇసుక ధరలు కొండెక్కేలా చేశారన్నారు . మనకు దగ్గరలో ఉన్న ఇసుక రీచ్ నుండి ముప్పై టన్నులు లారీ ఇసుక తీసుకోని రావటానికి రవాణా చార్జీ 12000 రూపాయలు గా ఉంటుంది ,ఇంకో 3000 రూపాయలు అదనంగా ఖర్చులు వేసుకున్నా టన్ను ఇసుక 500 రూపాయలకు రావాలి, ఈ లెక్కన ఒక ట్రాక్టర్ ట్రక్కు ఇసుక ఖరీదు 3000 రూపాయలకు మించకూడదు కానీ మండలంలో 7500 రూపాయలకు పైగా



వసూలు చేస్తున్నారు. ఇసుక రేట్లు ఇలా మండుతుంటే సామాన్యులు ఎలా ఇళ్ళు కట్టుకుంటారని రాజు ప్రశ్నించారు. అధిక ఇసుక ధరల వలన భవన నిర్మాణ కార్మికులకు కూడా పనులు లేకుండా పోయాయన్నారు. ఒక పక్క ముఖ్యమంత్రి చంద్రబాబు ఉచిత ఇసుక ఇస్తున్నాం అని పత్రికలలో చెప్తున్నారని అక్రమాలకు పాల్పడితే తాట తీస్తాం అని అంటున్నారు కానీ మండలంలో మాత్రం ఇసుక దోపిడీ బహిరంగంగా జరుగుతూనే ఉందని ఎద్దేవా చేశారు. అధికారులు వెంటనే ఇసుక ధరలు ఇలా కృత్రిమంగా పెంచుకున్న వారిపై పై చర్యలు తీసుకోని ఇసుకను ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అధికారులు తగిన చర్యలు తీసుకోని ఇసుక ధరలు అందుబాటులోకి తీసుకరాకపోతే భవన నిర్మాణ కార్మికులు, ప్రజలను కలుపుకోని ప్రత్యక్ష కార్యాచరణకు దిగి తాసీల్దారు కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆంజనేయ రాజు హెచ్చరించారు.

# క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ




మంగళగిరి నవంబర్ 7 (ఆంధ్రపత్రిక) : మంగళగిరిలో జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం పురస్కరించుకొని స్థానిక గణపతి నగర్లోని ఇందిరా నగర్ యూపీహెచ్సీ ఆధ్వర్యంలో గురువారం క్యాన్సర్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ హెల్త్ సెంటర్ వద్ద నుంచి ప్రారంభమైంది. ర్యాలీలో క్యాన్సర్ పై విజయం స్క్రీనింగ్ తో సాధ్యం, ముందస్తు పరీక్ష క్యాన్సర్ నుండి రక్ష, అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ అనూష మాట్లాడారు. రాష్ట్రంలో ఏడాదిలో 70 వేల కొత్త క్యాన్సర్ కేసులు వస్తున్నాయని, వాటిలో 40 వేల మంది వరకు మరణిస్తున్నారన్నారు. క్యాన్సర్ గురించి స్క్రీనింగ్ చేసుకోవాలని ప్రజల్లో అవగాహన కల్పించడానికే ర్యాలీ ముఖ్య ఉద్దేశమన్నారు. పొగ, మద్యంకు దూరంగా ఉండాలన్నారు. ప్రతిరోజు వ్యాయామం చేస్తూ మంచి ఆహారం తీసుకుంటూ బరువు నియంత్రణలో ఉంచుకోవాలన్నారు. స్క్రీనింగ్ తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. 14వ తేదీ నుంచి ఏఎన్ఎంలు, ఆశాలు ఇంటింటికి తిరిగి నోటి, రొమ్ము, గర్భాశయ క్యాన్సర్లపై స్క్రీనింగ్ చేస్తారని వారికి ప్రజలు సహకరించాలన్నారు. క్యాన్సర్ అనుమానిత కేసులను గుంటూరు జీజీహెచ్ క్యాన్సర్ విభాగానికి పంపించి పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ వైద్యులు డాక్టర్ విష్ణు, ఏఎన్ఎంలు, ఆశాలు, హెల్త్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేశ భవిష్యత్ తరాలను తయారు చేసేది ఉపాధ్యాయులే!

### విద్యాదాత రామిరెడ్డి



**నాదెండ్ల నవంబర్ 7 (ఆంధ్రపత్రిక) :** మన దేశ భవిష్యత్తు తరాలను తయారు చేసేది ఉపాధ్యాయులే అని, చిరుమామిళ్ల విద్యా గ్రామా భివృద్ధి ప్రదాత గోల్కొండ గ్రూప్ సంస్థల చైర్మన్ నడికట్టు రామిరెడ్డి అన్నారు. మండలంలోని చిరుమామిళ్ల నడికట్టు రామిరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ సమాజం ఉపాధ్యాయుడికి ఉపాధ్యాయులకి సమాజంలో ఒక ప్రముఖమైన స్థానం ఉంటుంది అన్నారు అలాంటి ఉపాధ్యాయులు పిల్లలకు సంబంధించిన తల్లిదండ్రులకు విద్యాబోధన గూర్చి అనేక సలహాలు సూచనలు అందిస్తున్నారు. విద్య అంటే పాఠశాలలో చెప్పేది మాత్రమే కాదు అన్నారు స్కూలు అయిపోయిన తర్వాత చదివే పుస్తకాలు ఇతరులతో మాట్లాడటం ద్వారా వచ్చే పరిమితి వీటన్నిటిని కూడా పరిగణలోకి తీసుకోవాలి అన్నారు. చాలామంది విద్యార్థులు పాఠశాలలో చెప్పేది మాత్రమే చదువుకుంటున్నారన్నారు. అది నిజం కాదన్నారు. స్కూలు పూర్తయిన తర్వాత నేర్చుకునేది కూడావిద్య అని అన్నారు. వాస్తవానికి స్కూల్లో బోధించేది కేవలం విజ్ఞానం మాత్రమే అన్నారు. కానీ వాస్తవ ప్రపంచంలో మనకు ఉపయోగించే విషయాలను మన చుట్టూ ఉన్న సమాజం నేర్పుతుంది అన్నారు. పిల్లల అభిప్రాయాలనుచెప్పనివ్వాలి అన్నారు. ఒకవేళ పిల్లలు తమ అభిప్రాయాలను చెప్పటానికి ఇష్టపడకపోయినా వారి చేత చెప్పించడానికి ఉపాధ్యాయులు ప్రయత్నించాలి అన్నారు. దీనివల్ల వారి ఆలోచన విధానం మనకు తెలుస్తుంది అన్నారు. ప్రతి విద్యార్థికి 24 గంటలు ఉంటాయి అన్నారు. వాటిలో ఎనిమిది గంటలు స్కూల్ కి, సమయం పోయింది అనుకుంటే, మరొక ఎనిమిది గంటలు ఇతర కార్యక్రమాలకు వినియోగించుకోవాలి అన్నారు. మిగిలిన ఎనిమిది గంటలు వారిని నిద్రపొమ్మని సలహాలు ఇవ్వాలన్నారు. విద్యార్థులు నిద్రకు ఉపక్రమించే ముందు ఆరోజు స్కూల్లో జరిగిన సంఘటనలను గుర్తు చేసుకోవాలన్నారు విద్యార్థుల్లో మంచి నిద్ర, బుర్రలో ఉన్న ఆలోచనలు అన్నిటిని ఒక క్రమ పద్ధతిలో పెట్టుకుంటుంది అన్నారు. దీనివల్ల విద్యార్థులు లాజికల్గా ఆలోచించగలుగుతారా అన్నారు. ఆలోచనలలో చురుకుతనం పెరుగుతుంది అన్నారు. ఇటీవల కాలంలో చాలామంది పిల్లలు నిద్ర తగ్గించి సెల్ ఫోన్లు వాడటం, టీవీలు చూడటం మొదలైన పనులు చేస్తున్నారన్నారు దీనివలన వారిలో చురుకుదనం తగ్గిపోతుంది అన్నారు. చాలామంది టీవీలు చూడటం తప్పు అనుకుంటారు . టీవీలు పిల్లల మానసిక అభివృద్ధికి తోడ్పడతాయన్నారు. వారికి ప్రపంచంలో జరుగుతున్న అనేక విషయాల గురించి తెలియజేస్తాయి అన్నారు. ఈ విషయంలో విద్యార్థులు ఏ చానల్స్ చూడాలని స్పష్టత ఉండాలి అన్నారు. పిల్లలతో కానీ, పిల్లలు ఎదురుగా ఉపాధ్యాయులను తక్కువ చేసి మాట్లాడకూడదు అన్నారు. దీనివల్ల పిల్లలలో చులకన భావం ఏర్పడుతుంది అన్నారు. ఒకవేళ ఉపాధ్యాయులు ఏదైనా విషయంపై తగిన శ్రద్ధ చూపించడం లేదని భావిస్తే వారితో నేరుగా మాట్లాడాలి అన్నారు. అంతేకాకుండా పిల్లలతో ఉపాధ్యాయులకు సందేశాలు పంపకూడదన్నారు. పిల్లలను సరైన సమయానికి తయారుచేసి వారిని స్కూలుకు పంపవలసిన బాధ్యత తల్లిదండ్రులదే అన్నారు. తల్లిదండ్రులలో క్రమశిక్షణ లేకపోతే పిల్లలకు కూడా క్రమశిక్షణ ఉండదు అన్నారు. పిల్లలు తప్పుచేసిన ఎప్పుడు వారిని దండించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఉపాధ్యాయులు దండించడానికి చాలామంది తల్లిదండ్రులు అంగీకరించరు అన్నారు. ప్రతి విద్యార్థి ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. పిల్లలు ఆరోగ్యంగా ఉంటేనే చదువుల్లో బాగా రాణించి ఉన్నత స్థాయికి ఎదుగుతారు అన్నారు. పదవ తరగతి విద్యార్థులకు ఒక మైలురాయి వంటిది అన్నారు. అందులో రాణించిన విద్యార్థులు ఆ పై తరగతులలో సులభతరంగా రాణిస్తారు అన్నారు.

## రైతులకు పంట రకాలపై అవగాహన కార్యక్రమం



**నాదెండ్ల నవంబర్ 7 (ఆంధ్రపత్రిక) :** మండలంలోని సాతులూరు గ్రామంలో బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు గ్రామ రైతులకు గురువారం పంటల రకాలు మరియు నేల రకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలోనే ప్రధాన రహదారులు, వనరులు, పంట పొలాలను గ్రామ పటం ద్వారా చిత్రీకరించారు. గ్రామ మొబిలిటీ అంశాలను రంగు వల్లులతో తీర్చిదిద్దారు. ఏ ఏ పంటలు అధికంగా పండుతాయి. మరియు గ్రంథాలయం,అంగన్వాడీ, బ్యాంకు, సచివాలయం వంటి మొదలగు కట్టడాలను చపాతి మోడల్ లో పటం ద్వారా తెలియజేశారు. గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమం లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వి ఏ ఏ లు వేణుగోపాల్, రామారావు, ఉప సర్పంచ్ నారిన శరభయ్య, రైతులు, శిక్షణా తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలపై విద్యుత్ బారాలను మోపడం రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి – సిపిఐ నిరసన



**మంగళగిరి నవంబర్ 7 (ఆంధ్రపత్రిక) :** విద్యుత్ బారాలను ప్రజలపై మోపకుండా ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టు కోవాలని విద్యుత్ వినియోగదారులపై విధించిన భారా న్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం మంగళగిరి పట్టణంలోని గండాలయ పేటలో గల విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జంగాల మాట్లాడుతూ ప్రజల పై మోపుతున్న విద్యుత్ చార్జీల భారాన్ని ప్రభుత్వమే భరించాలని, ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 5 నెలలు గడవకముందే రూ. 6.72 వేల కోట్ల విద్యుత్ భారాన్ని ప్రజలపై మోపేందుకు రాష్ట్ర ప్రభుత్వం సమాయత్తమైందని ఆయన విమర్శించారు. ట్రాప్ చార్జీల పేరుతో 17 వేల కోట్ల భారాన్ని దశలవారీగా పెంచేందుకు సిద్ధమైందని ఆయన తెలిపారు. నిత్యవసర వస్తువుల ధరలు పెరిగిపోవడంతో పాటు అన్ని రకాల పన్నులు పెరిగాయని అన్నారు దీనితో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని జంగాల అన్నారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ. ఎన్నికల సందర్భంగా గత ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని,ఇప్పుడు రాష్ట్ర ప్రజలపై విద్యుత్ ప్రొద్దుబాటు చార్జీల పేరిట అదనపు బారాలు మోపడం దారుణమని ఆయన విమర్శించారు. తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని తిరుపతయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యుత్ చార్జీలను ఉపసంహరించుకోకపోతే ప్రజల నుండి ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని కూటమి ప్రభుత్వాన్ని తిరుపతయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వరరావు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, ఉడత శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు, ఎస్కే కరీముల్లా, జవ్వాది సాంబశివరావు పంతగాని మరియదాసు, ఎస్ కే మదీనా గోహర్ జానీ, వెంకటేశ్వరరావు, ఉయ్యాల సత్యనారాయణ, గంజి వెంకయ్య, ముక్కంటి, రమణమ్మ, సందుపట్ల భూపతి తదితరులు పాల్గొన్నారు.

## స్క్రీనింగ్ తో క్యాన్సర్ పై విజయం - డాక్టర్ కె.వి కోటేశ్వరరావు



**బెల్లంకొండ,నవంబర్ 07 (ఆంధ్రపత్రిక) :** స్క్రీనింగ్ తో క్యాన్సర్ పై విజయం సాధించవచ్చు అని చంద్రాజుపాలెం కె.వి కోటేశ్వరరావు అన్నారు. గురువారం చంద్రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, గ్రామ సచివాలయాల్లో క్యాన్సర్ పై అవగాహన సదస్సు నిర్వహించి గ్రామాలలోని పురవీధులలో ర్యాలీ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామము నందు ఇంటింటి సర్వే ద్వారా సబ్ సెంటర్ సిబ్బంది అయినా ఎం సి హెచ్ పి , ఏఎన్ఎం , ఆషాలు కలసి 18 సంవత్సరాలు దాటిన ప్రతి పౌరునికి ఉచితంగా ముందస్తు పరీక్షలు నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వాటి లక్షణాల ద్వారా అనుమానిత వ్యక్తులకు ఉచితంగా పరీక్షించి స్క్రీనింగ్ ద్వారా వైద్యాధికారి వద్దకు రిఫర్ చేస్తారని తెలియజేశారు. ఈ పరీక్షలు త్వరలోనే ప్రతి గ్రామంలో సర్వే జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ రాణి, సూపర్వైజర్ భాష, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో పర్యావరణానికి ముప్పు

**– ప్రజల్లో అవగాహన పెంచేందుకు యువత ముందుకు రావాలి గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి పిలుపు**




**మంగళగిరి నవంబర్ 7 (ఆంధ్రపత్రిక) :** ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో (ఈ–వేస్ట్) పర్యావరణానికి తీవ్ర ముప్పు వాటిల్లుతోందనీ, వీటివల్ల ఎదురయ్యే అనర్థాల గురించి ప్రజల్లో అవగాహన పెంచేందుకు యువత నడుం బిగించాలని గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి పిలుపునిచ్చారు. ప్రముఖ సెల్ఫోన్ల తయారీ కంపెనీ ఒప్పో ఇండియాతో కలిసి ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ గురువారం ఈ–వేస్ట్పై ప్రత్యేక అవగాహనా సదస్సు నిర్వహించింది. పలు పాఠశాలల విద్యార్థులతో పాటు ఎన్విరాన్మెంటల్ సైన్స్ ఇంజినీరింగ్ విద్యార్థులు సదస్సుకు హాజరయ్యారు. దృశ్యమాధ్యమ పద్ధతిలో వీడియో సందేశాన్ని పంపిన కలెక్టర్ నాగలక్ష్మి ఈ వేస్ట్ వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ, ఏపీ ఎస్ఆర్ఎం. ఒప్పో కంపెనీల చొరవను ప్రశంసించారు. గ్రామీణ ప్రాంతాల్లోని స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు సమస్యను పరిష్కరించడంలో భాగస్వాములు కావాలని సూచించారు. విశిష్ట అతిథిగా హాజరైన ఒప్పో ఇండియా కంపెనీ ప్రజా వ్యవహారాల విభాగం అధిపతి రాకేశ్ భరద్వాజ్ మాట్లాడుతూ. ప్రపంచ వ్యాప్తంగా సెల్ఫోన్ల తయారీలో రెండో స్థానంలో ఉన్న భారత్ ఈ–వేస్ట్ రీసైక్లింగ్లో వెనుకబడి ఉన్నామన్నారు. సదస్సు తదనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో రాకేశ్ భరద్వాజ్ పలు వివరాలను వెల్లడించారు. పర్యావరణ పరిరక్షణ కోసం ఒప్పో కంపెనీ రెడ్యూస్, రీయూజ్, రీ సైకిల్ అనే మూడు సూత్రాలను పాటిస్తుందన్నారు. ఈ వేస్ట్ మేనేజ్మెంట్ లో భాగంగా ఎక్కువ కాలం మన్నే సెల్ ఛార్జర్లు, ఇతరత్రా గాడ్జెట్లను తయారు చేస్తున్నామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా రోజుకు 50 మిలియన్ టన్నుల ఈ వేస్ట్ పేరుకుపోతుందనీ, దీన్ని ఎప్పటికప్పుడు తగ్గించకపోతే పర్యావరణానికి ప్రమాదం ఏర్పడే అవకాశాలు ఉన్నాయన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లోని ఐదారు విద్యా సంస్థలతో కలిసి ప్రజల్లో ఈ వేస్ట్ అవగాహనకు కృషి చేస్తున్నామని వివరించారు. యూనివర్సిటీ ఇన్చార్జి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ భరద్వాజ్ శివకుమారన్, డీన్ డాక్టర్ సీవీ టామి, ఎన్విరాన్మెంట్ సైన్స్ ఇంజినీరింగ్ విభాగం అధిపతి డాక్టర్ రంగభాష్యం, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ డెబ్లినా దుత్త ప్రసంగించారు. ఈ సందర్భంగా ఈ వేస్ట్ సేకరణ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఖజానా పెట్టెను ప్రారంభించారు. ఈ వేస్ట్ వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ విద్యార్థులు ప్రదర్శించిన దృశ్య రూపకం ఎంతగానో ఆకట్టుకుంది.

### విజయ హెల్త్ కేర్ ట్రస్ట్ ఫౌండర్ స్వాతి గౌడ్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకుల పంపిణీ



**మంగళగిరి నవంబర్ 7 (ఆంధ్రపత్రిక) :** మంగళగిరి 28వ వార్డు దళిత శిబిరానికి చెందిన రాజారత్నం మరియమ్మ అను నిరు పెద దంపతులు అనారోగ్యం కారణంగా రోజువారి పనులు కూడా చేసుకోలేక తినడానికి తిండి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వార్డు మాజీ కౌన్సిలర్ దిడ్ల సత్యానందం సమాచారం ఇచ్చారు. ఈ మేరకు వారి పరిస్థితి తెలుసుకొని వారికి నెలకు సరిపడా నిత్యవసర సరుకులను విజయ హెల్త్ కేర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కాగితాల స్వాతి గౌడ్ గురువారం అందజేశారు . ఈ కార్యక్రమంలో ట్రస్ట్ మెంబర్ స్వాతి,తాళ్ల చెంచిరెడ్డి, ట్రస్ట్ వాలంటీర్ నూతక్కి నాగబాబు డిడ్ల సత్యానందం కోపూరు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## అపార్ ఐడితో అల్లాడుతున్న విధ్యార్థుల తల్లిదండ్రులు

**10 రోజులుగా అధార్ కేంద్రాల వద్ద పడిగాపులు**



**దాచేపల్లి, నవంబరు 7 (ఆంధ్రపత్రిక) :** విద్యాశాఖ లో ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త నిబంధనతో మండలంలోని విధ్యార్థుల తల్లిదండ్రులు అల్లాడుతున్నారు. ప్రభుత్వం తీసుకువచ్చిన నిబంధన ప్రకారం విధ్యార్థికి సంబంధించిన సమాచారం పాఠశాల రికార్డు లో ఉన్న విధంగా అధార్,ఇతర ధృవీకరణ పత్రాలలో ఉండాలనే నిర్ణయం తో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సంబంధించి ఎక్కువ మంది కి పుట్టిన తేదీలు పాఠశాల రికార్డు,అధార్ కార్డు ల్లో వేర్వేరుగా ఉండటం తో పాఠశాల రికార్డు లో ఉన్న పుట్టిన తేదీ ప్రకారం అధార్ కార్డు ల్లో సవరణ చేయాల్సిందిగా అధికారులు సూచించడంతో గత పది రోజులుగా విధ్యార్థుల తల్లిదండ్రులు దాచేపల్లి పట్టణంలోని అధార్ కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. పదిరోజుల నుండి పిల్లలకు చదువు లేదని ఈ పనే సరిపోతుందని మరో పక్క ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలల ఉన్న ఉపాధ్యాయులు, సిబ్బంది అందరూ ఇదే పనిలో నిమగ్నమై ఉన్నప్పటికీ అధికారులు తీవ్ర ఒత్తిడి తీసుకువస్తున్నారని వాపోయారు. మరో పక్క విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన నిబంధన పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధిక సంఖ్యలో విద్యార్థులకు సంబంధించి అధార్ లో సవరణ కావడం లేదని తల్లి దండ్రులు వాపోతున్నారు. అధార్ లో సవరణ చేయాలంటే ఒరిజినల్ పుట్టిన తేదీ ధృవీకరణ అడుగుతున్నారని పాఠశాల రికార్డు లో ఉన్న పుట్టిన తేదీ ప్రకారం అధికారులు పుట్టిన తేదీ ధృవీకరణ ఇవ్వడం లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. అర్థం పర్థం లేని నిబంధనలతో ప్రభుత్వం మమ్మల్ని తీవ్ర ఇబ్బందులు పెడుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇదిలా ఉంటే ఆధార్ కేంద్రాల వారు ఇష్టారాజ్యంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక పక్క ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణ కార్యక్రమం,ఫార్మేటివ్ 2 పరీక్షలు,మరో పక్క అపార్ ఐడి కార్యక్రమం తో తీవ్ర ఒత్తిడి కి లోనవుతున్నామని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల ఒత్తిడి తో ఏదో రకంగా పూర్తి చేయాలని ఉపాధ్యాయులు తప్పుల తడకగా అపార్ ఐడి కార్యక్రమం పూర్తి చేయడం వలన భవిష్యత్తులో విద్యార్థులకు సమస్యలు తలెత్తే అవకాశాలు లేకపోలేదు.

## ఉచిత రక్తనాళాల వైద్య పరీక్షలు జరపబడును



**తెనాలి నవంబర్ 7(ఆంధ్రపత్రిక):** రోటరీ క్లబ్ తెనాలి,ఏషియన్ వాస్కులర్ హాస్పిటల్స్ హైదరాబాద్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు ఉచిత రక్తనాళాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు రోటరీ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాసరావు తెలిపారు. రోటరీ క్లబ్ కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ రక్తనాళాల వైకల్యం, లోతైన శిర రక్తం గడ్డ కట్టడం వంటి వారికి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సుమారు 5000 రూపాయలు విలువైన పరీక్షలు ఈ వైద్య శిబిరంలో ఉచితంగా నిర్వహిస్తారని ఈ వైద్య శిబిరం బస్టాండ్ అవుట్ గేట్ ఎదురుగా ఉన్న ఈగల్ రెస్టారెంట్ వద్ద నిర్వహించబడుతుందని వివరించారు. కార్యక్రమంలో రోటరీ సభ్యులు కన్నగంటి మురళీకృష్ణ,ఈదర వెంకట పూర్ణచంద్,నల్లూరి వెంకటేశ్వరరావు, ప్రవీణ్, ఉపేంద్ర, మహేష్ ఏషియన్ వాస్కులర్ హాస్పిటల్ స్టేట్ మార్కెటింగ్ హెడ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలలో బాలుర ప్రతిభ



**తెనాలి నవంబర్ 7 (ఆంధ్రపత్రిక) :** శ్రీరావి సాంబయ్య మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి స్విమ్మింగ్, 400 మీ రిలే, హై జంప్ పోటీల్లో ప్రతిభ కనబరిచారని పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు చిలకా సుందరరావు అన్నారు. గురువారం పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినందన సభలో వివరాలు వెల్లడించారు. నరసరావుపేట ఎస్ఎస్ఎన్ ఇంజనీరింగ్ కళాశాల ఈత కొలనులో నిర్వహించిన ఈత పోటీల్లో తమ పాఠశాల విద్యార్థి శశి కుమార్ స్విమ్మింగ్ బ్యాక్ స్ట్రోక్ 50 మీటర్ల లక్ష్యాన్ని కేవలం 1.10 నిమిషాల్లోనే పూర్తి చేశాడన్నారు. శ్రీకాకుళంలో జరిగిన హై జంప్ పోటీలో ఆకుల మణికంఠ రాష్ట్రంలోనే నాలుగో స్థానం సాధించాడని అన్నారు. 400 మీటర్ల రిలే పోటీలో జి కాటమరాజు మూడో స్థానంలో నిలిచాడని వివరాలు తెలిపారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు టి ప్రసాద కుమారి, కొడాలి గోవర్ధన, బి శ్రీనివాస్, చక్రవర్తి, రాజా రాజేశ్వరి, లక్ష్మీకాంతం, ఎన్సిసి అధికారి పరిశా సర్దార్ విజేతలను అభినందించారు.

## కాలువలో పేరుకుపోయిన నాచుతో రైతుల ఇక్కట్లు



**బెల్లంకొండ, నవంబర్07 (ఆంధ్రపత్రిక) :** మండలంలోని నాగిరెడ్డిపాలెం గ్రామంలో ఉన్న వెల్లే ఎర్రబాలెం మేజర్ నుండి దిగువ భాగంలో పలు గ్రామాలు నీరు అందటం అందుతుండటంతో కాలువ నీటిపై ఆధారపడి తులుపలు రకాల పంటలు సాగు చేస్తున్నారు. కాలువలో దిగివకు పోయేందుకు వీలు లేకుండా నాచు పేరుకుపోవడంతో మీరు అందక రైతులు అవస్థలు పడుతున్నారు దీనితోపాటుగా మీరు కాలవ నిండుగా రావటంతో నాగిరెడ్డిపాలెం కుంతెన సమీపంలో అక్కడక్కడ కాలువగట్లపై నీరు పారుతున్నట్టుగా రైతులు తెలుపుతున్నారు. కాలువలో ఉన్న నాశనం తొలగించడం వల్ల కాలవగట్లను కాపాడిన వారవుతా రని దిగువ ప్రాంతారైతులకు మీరు చేకూర్చి పంటలను కాపాడిన వారు అవుతాం ని అధికారులను రైతులు విన్నవించుకుంటు న్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొనికాలవమరమ్మతులుచేయాలని కోరుతున్నారు.

# రాష్ట్రంలో 3 క్రికెట్ అకాడమీల ఏర్పాటుకి కృషి

**ఏసీఏ అధ్యక్షుడు ఎంపి కేశినేని శివనాథ్**
**మంగళగిరి అంతర్జాతీయ క్రికెట్ మైదానంలో ఏసీఏ కౌన్సిల్ సమావేశం**
**గ్రామీణ స్థాయి నుంచి క్రికెట్ అభివృద్ధికి చర్చలు**
**ప్రపంచ మౌలిక స్థాయి వసతులు కల్పనపై చర్చ**
**విశాఖ, మంగళగిరి క్రికెట్ మైదానాల్లో మార్పులు**
**మంగళగిరి స్టేడియంకి మరో 35 ఎకరాలు కావాలని సీఆర్డీఏకు లేఖ**
**సీడ్ యాక్సెస్ రహదారి నుంచి క్రికెట్ మైదానానికి నేరుగా రోడ్డు నిర్మాణం**
**రాబోయే ఐపీఎల్ మ్యాచుల్లో ఏపీ నుంచి 20 మంది ఎంపికయ్యేలా శిక్షణ**




**మంగళగిరి : నవంబర్ 7 (ఆంధ్రపత్రిక) :** రాష్ట్రంలో మూడు క్రికెట్ అకాడమీలు పెట్టబోతున్నాము. అనంతపురంలో మహిళా అకాడమీ ,విజయనగరంలో మెన్స్ అకాడమీ, విజయవాడ మూలపాడు స్టేడియంలో సీనియర్ మెన్స్ అకాడమీలు పెట్టబోతున్నాం. బెంగుళూర్ లో బిసిసిఐ ఏర్పాటు చేసిన సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ సెంటర్ ఏ విధంగా వుందో అదే విధంగా ఈ మూడు క్రికెట్ అకాడమీ సెంటర్స్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోనున్నట్లు ఆంధ్రాక్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ తెలిపారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ మంగళగిరి ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం కార్యాలయంలో ఏసీఏ అధ్యక్షుడు ఎం.పి కేశినేని శివ నాథ్ అధ్యక్షతన ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ గురువారం జరిగింది. ఈ సమావేశంలో మంగళగిరి క్రికెట్ స్టేడియం అభివృద్ధి తో పాటు, రాష్ట్రంలో క్రికెట్ అభివృద్ధికి సంబంధించి దాదాపు 16 అంశాలపై చర్చించారు. అలాగే మంగళగిరి క్రికెట్ స్టేడియం నిర్మాణంలోని లోపాలను సరిచేసేందుకు అహ్మదాబాద్ నరేంద్రమోదీ ఇంటర్నేషనల్ స్టేడియంకు పనిచేసిన పాపుల్యస్ చెన్నైకి చెందిన ఎన్.వి అసోసియేట్స్ ఆర్కిటెక్చర్ కంపెనీలతో మాట్లాడి సలహాలు సూచనలు తీసుకున్నారు.ఏసీఏ అపెక్స్ కౌన్సిల్ సమావేశం అనంతరం ఏసీఏ అధ్యక్షుడు ఎంపి కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడారు. ఈ సమావేశంలో ఏసీఏ ను ముందుకు ఎ విధంగా తీసుకు వెళ్లాలి..గ్రామీణ ప్రాంతాల్లో కూడా క్రికెట్ అభివృద్ధి చెందే విధంగా ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశాలపై చర్చించటం జరిగిందన్నారు.. క్రీడాకారులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు అకాడమీ ఏర్పాటు చేయటం గురించి కూలంకుషంగా చర్చించటం జరిగిందని చెప్పారు. క్రీడాకారులకి మెరుగైన వసతి సౌకర్యాలు వుండే విధంగా ఏర్పాటు చేయటమే కాకుండా క్రీడాకారులు అక్కడే శిక్షణ పొందేందుకు అనుకూలంగా అకాడమీలు వుంటాయన్నారు.క్రీడా సదుపాయాలు లేని గ్రామీణా ప్రాంతాల్లో కూడా గ్రౌండ్స్ ఏర్పాటు చేయాలనుకుంటున్నట్లు తెలిపారు. ప్రతిభ గల క్రీడాకారులను గుర్తించి త్వరలో ఏర్పాటు చేయబోయ ఈ అకాడమీల్లో శిక్షణ ఇప్పిస్తామన్నారు. ఈ అకాడమీలో శిక్షణ పొందిన క్రికెట్ క్రీడాకారులు ఎక్కువ మంది ఆంధ్రప్రదేశ్ నుంచి ఐపిఎల్ లో, ఇండియన్ క్రికెట్ టీమ్ లో సెలెక్ట్ అయ్యే విధంగా శిక్షణ ఇప్పిస్తామని తెలిపారు. రాబోయే ఐపీఎల్ మ్యాచుల్లో ఏపీ నుంచి 20 మంది ఎంపికయ్యేలా ఇంటర్నేషనల్ క్రికెట్ ప్లేయర్స్ తో శిక్షణ ఇప్పించే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు.రాబోయే ఐపిఎల్ సీజన్ లో రాష్ట్రంలో ఐపిఎల్ మ్యాచ్ లు జరుగుతాయని...దానికి తగిన విధంగా వైజాగ్ స్టేడియన్ని సిద్ధంగా చేస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే మంగళగిరి క్రికెట్ స్టేడియంలో ఇంటర్నేషనల్ మ్యాచ్ లు జరిగేందుకు ఏ విధంగా మెరుగుపర్చాలనే అంశం పై ఆలోచన చేసినట్లు తెలిపారు. ఇందుకోసం .అహ్మదాబాద్ లోని నరేంద్ర మోడీ స్టేడియం ని ఎవరైతే ఆర్కిటెక్చర్ వర్క్ చేశారో వారిని కన్సల్ట్ గా అపాయింట్ చేసుకోవటం జరిగిందని ప్రకటించారు. అంతే కాదు వైజాగ్ స్టేడియం విజయవాడ స్టేడియం మంగళగిరి స్టేడియం మెరుగుపరిచే విధంగా కూడా వారితో మాట్లాడినట్లు చెప్పారు .రాష్ట్రంలో క్రికెట్ టోర్నమెంట్ లు పెంచేందుకు ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. అండర్ 19 క్రికెట్ టోర్నమెంట్ లు కూడా తీసుకు రాబోతున్నట్లు చెప్పారు. సౌతిండియాలో వున్న రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్స్ తో మాట్లాడి ఇంకా టోర్నమెంట్స్ పెంచే విధంగా చర్యలు తీసుకుంటున్న చర్యలు వివరించారు. విజయనగరం, వైజాగ్, విజయవాడ, మంగళగిరి, అనంతపు రం కడప స్టేడియాల్లో ఈ టోర్నమెంట్స్ జరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.మంగళగిరి క్రికెట్ స్టేడియం 12 సంవత్సరాల క్రితం డిజైన చేసిన స్టేడియం కాబట్టి నిర్మాణంలో చాలా లోపాలు వున్నాయన్నారు. ఎక్కడ కూడా పార్కింగ్ సదుపాయం లేదని.. ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం పార్కింగ్ కి బిసిసిఐ నిబంధనలు ప్రకారం 14 ఎకరాల స్థలం కావాల్సి వుందన్నారు. ఇక ఇంటర్నేషనల్ మ్యాచ్ లు జరగాలంటే ఇక్కడ మంచి స్పోర్ట్స్ సెంటర్ వుండాలని తెలిపారు. వీటిన్నింటీకి 35 ఎకరాల స్థలం కావాల్సి వుండగా, ఇప్పటికే ప్రభుత్వానికి , సిఆర్డిఎ కి ఇక్కడ వున్న స్థలాన్ని ఇప్పించాల్సిందిగా విజ్ఞప్తి చేయటం జరిగింది వారు ఇవ్వటానికి సిద్ధంగా వున్నారని తెలిపారు. స్టేడియంకు వచ్చేందుకు రహదారులు కూడా అభివృద్ధి పై దృష్టి పెట్టినట్లు చెప్పారు. మరో నాలుగు నెలల్లో వెస్టన్ బైపాస్ పూర్తి అవుతుంది. వెస్టన్ బైపాస్ నుంచి స్టేడియంకి రోడ్ వచ్చే విధంగా ప్రపోజల్స్ పెట్టడం జరిగిందని తెలిపారు. . రాబోయే రోజుల్లో స్టేడియంకు సీడ్ యాక్సెస్ రోడ్ లింక్ చేసే విధంగా కూడా కృషి చేస్తున్నట్లు తెలిపారు. మంగళగిరి-నిడమర్రు రైల్వే గేట్ దగ్గర నాలుగు వరుసల ఆర్.వో.బి ప్రపోజల్ పెట్టడం జరిగిందని..ఈ పనులన్నీ త్వరలో ఆచరణలోకి రానున్నాయన్నారు. ఈ స్టేడియం సిద్ధం అయ్యే లోపు ఇవన్నీ పూర్తి అవుతాయన్నారు. స్టేడియం నిర్మాణం జరిగి 12 సంవత్సరాలు అవ్వడం వల్ల స్టేడియం స్టేచర్ పాడైపోయింది నిపుణులతో మాట్లాడి వారి ఆధునికంగా తయారు చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పి. వెంకట రామ ప్రశాంత్, సెక్రెటరీ సానా సతీష్, కోశాధికారి దండమూడి శ్రీనివాస్, కౌన్సిలర్ దంతుగౌరు విష్ణు తేజ్ పాల్గొన్నారు.

# ఘనంగా శిశు సంరక్షణ దినోత్సవం



**నాదెండ్ల నవంబర్ 7 (ఆంధ్రపత్రిక) :** మండలంలోని సాతులూరు గ్రామంలో నాదెండ్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో గురువారం 4,5,6 అంగన్వాడి కేంద్రాల్లో శిశు సంరక్షణ దినోత్సవం ఎంతో ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో తల్లులకు శిశు సంరక్షణపై అవగాహన,బిడ్డ యొక్క 1000 రోజులు సంరక్షణ గురించి అవగాహన కల్పించారు.క్యాన్సర్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రీ స్కూల్ పిల్లలకు స్క్రీనింగ్ నిర్వహించి బరువు,ఎత్తు, హెచ్ బి టెస్టులు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సాతులూరు సెక్టార్ సూపర్వైజర్ కే. పద్మ, సాతులూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. శ్రీనివాసరావు, ఏఎన్ఎం ఆవుల మల్లేశ్వరి, ఎం ఎల్ హెచ్ పి సిహెచ్ నాగరాధికా, అంగన్వాడి కార్యకర్తలు జలసూత్రపు విజయలక్ష్మి, శ్రీ వల్లి, అంజమ్మ, ఆశా వర్కర్లు అశ్విని, ప్రేమావతి, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### వివాహిత మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన

# ఆటో డ్రైవర్‌పై పోలీసులకు ఫిర్యాదు

**నాదెండ్ల నవంబర్ 7 (ఆంధ్రపత్రిక) :** ఇంట్లో వంట చేసుకుంటున్నా మహిళపై ఆటో డ్రైవర్ అసభ్యంగా ప్రవర్తించగా ఆటో డ్రైవర్ పై పోలీసులకు ఫిర్యాదు చేసిన సంఘటన మండ లంలోని గణపవరం గ్రామంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్ఐ జి. పుల్లారావు తెలిపిన వివరాలు ప్రకారం గణపవరం ఏలూరు రోడ్డుకు చెందిన ఒక వివాహిత మహిళ ఇంట్లో వంట చేస్తుండగా ఏడాదిన్నర కుమారుడు సెల్ ఫోన్ పట్టుకొని బయట ఉన్నాడు. గణపవరం చోటి పాలానికి చెందిన ఆటో డ్రైవర్ బత్తుల భరత్ వారి ఇంటి వద్దకు వచ్చి పిలగాడు చేతిలో ఉన్న సెల్ ఫోన్ తీసుకొని వివాహిత మహిళ ఫోన్ నెంబర్ భరత్ ఫోన్‌లో ఫీడ్ చేసుకుని ఇంట్లో ఉన్న మహిళపై అసభ్యంగా ప్రవర్తించపోయాడు. ఆ మహిళ కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చేసరికి ఆటో డ్రైవర్ భరత్ పరారయ్యాడు. మహిళా భర్త నూరి ఇంటికి రాగానే జరిగిన సంఘటన గురించి భర్తకు తెలియజేసింది. వెంటనే భార్యాభర్తలు ఇరువురు గణపవరంలోని ఆటో స్టాండ్ కి వెళ్లి భరత్ పై ఆగ్రహం వ్యక్తం చేసి, కొట్టి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బాధితురాలు ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టినట్లు ఎస్సై జి. పుల్లారావు తెలిపారు. భరత్ పై గతంలో రెండు మూడు ఇలాంటి సంఘటనలే జరిగినట్లు ఫిర్యాదులు తెలిపారు.

### వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్‌ను కలిసిన

# రాష్ట్ర అధ్యక్షులు మాచర్ల బుజ్జి



**వినుకొండ నవంబర్ 7 (ఆంధ్రపత్రిక) ;** సచివాలయంలోని వైద్య విద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ ఛాంబర్ లో ఆంధ్రప్రదేశ్ దళిత గిరిజన వైద్య మిత్ర దళిత గిరిజన కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు మాచర్ల బుజ్జి ఆధ్వర్యంలో కలవడం జరిగింది.రాష్ట్రంలో వివిధ సంక్షేమ పథకాలు జనవరి నుండి ప్రారంభం కాబోతున్న సందర్భంగా ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు 25 వేల వరకు ఉన్న ప్రతి ఉద్యోగికి సంక్షేమ పథకాలు వర్తింప చేస్తామని ఎన్నికల్లో భాగంగా ఎన్డీఏ కూటమి హామీ ఇచ్చినదని ఆ హామీని నెరవేర్చుకునే దిశగా రాష్ట్రంలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు రేషన్ కార్డులు వారి తల్లిదండ్రులకు పింఛన్ అమలయ్యే విధంగా జీఓ ఇవ్వాలని మంత్రి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి మరియు రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత ను కలసి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వటం జరిగినది వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం ఇచ్చిన హామీని చేస్తామని చెప్పడం జరిగింది.వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ ను కలిసి గత నెల 28వ తేదీన రాష్ట్రంలోని వైద్యమిత్రాలను డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవా విభాగము నందు ముఖ్య కార్యనిర్వహణ అధికారి సమక్షంలో వైద్య మిత్రల కేడర్ ఫైల్ మరియు జీతాల పెంపు పదవి విరమణ తరువాత పది లక్షలు ఇవ్వాలని ఉద్యోగి మరణిస్తే ఎక్స్గ్రేషియా కల్పించాలని యూనియన్ నాయకులతో చర్చించటం జరిగినది అని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు వారు చెప్పారు. వారు మాట్లాడుతూ తొందర్లోనే ఫైలు వేగవంతంగా నా వంతు ప్రయత్నం చేస్తానని మీరు ఇచ్చిన డిమాండ్స్ ను ట్రస్ట్ ఆఫీస్ నుంచి ఫైలు రాగానే వేగవంతం చేసి మీకు న్యాయం చేస్తానని అదేవిధంగా ఆరోగ్య భీమా లోకి వెళ్తున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని వైద్య మిత్రాలు ఆందోళనలో ఉన్నారని వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా మీ నుండి మాకు భరోసా కల్పించాలని కోరడం జరిగినది. రాష్ట్రంలో ఎన్టీఆర్ వైద్య సేవ మిత్రలు అందరికీ న్యాయం జరుగుతుందని ఎటువంటి అపోహలు పడవలసిన అవసరం లేదని మీకు అండగా ప్రభుత్వం ఉంటుందని మీ అందరికీ జీతాల పెంపు క్యాడరు ఇవన్నీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా న్యాయం చేస్తామని వారు చెప్పటం జరిగినది. వైద్య ఆరోగ్య శాఖ మంత్రిని కలిసిన వారిలో రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఎం ప్రత్యూష తదితరులు ఉన్నారు.

# న్యూజిలాండ్ ప్రధాన మంత్రి క్రిస్టోఫర్ లక్సన్‌తో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు ఏలూరి, నరేంద్రవర్మలు భేటీ

**సిఎం చంద్రబాబు మంచి విజనరీ లీడర్ - క్రిస్టోఫర్.**
**చంద్రబాబు నేతృత్వంలో ఏపీ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని వ్యాఖ్య**
**న్యూజిలాండ్ ప్రధానినీ రాష్ట్ర పర్యటనకు రావాలని ఆహ్వానించిన ఎమ్మెల్యేలు ...**
**ఏపీలో తయారైన కియా న్యూజిలాండ్‌కు ఎగుమతి**



**బాపట్ల నవంబర్ 7 (ఆంధ్రపత్రిక) ;** న్యూజిలాండ్ ప్రధాన మంత్రి క్రిస్టోఫర్ లక్సన్ తో తెలుగుదేశం పార్టీ పర్చూరు,బాపట్ల ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, వేగేశన నరేంద్ర వర్మ భేటీ అయ్యారు. ఆంధ్ర తెలుగు అసోసియేషన్, న్యూజిలాండ్ ఎన్నారై టిడిపి ఆహ్వానం మేరకు న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లిన ఎమ్మెల్యేలు గురువారం న్యూజిలాండ్ ప్రధానమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ప్రధానితో ఎమ్మెల్యేలు ముచ్చటించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధికి చేస్తున్న కీలక అంశాలను ప్రధానమంత్రికి వివరించారు. దీంతో ఆయన సీఎం చంద్రబాబు తనకు చాలా బాగా తెలుసునని, మంచి విజనరీ లీడర్ అని కితాబిచ్చారు. చంద్రబాబు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందని వ్యాఖ్యానించారు. చంద్రబాబు సారధ్యంలో నెలకొల్పిన కియా మోటార్స్ కార్లు ఆంధ్రప్రదేశ్ నుంచి న్యూజిలాండ్ కు వస్తున్నాయని ఎమ్మెల్యేలు ఏలూరి,నరేంద్ర వర్మ వివరించారు. ఆంధ్రప్రదేశ్ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నూతన సంస్కరణలు, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు చేపడుతున్నారని తెలిపారు. దీనికి తోడు పారిశ్రామిక అభివృద్ధికి పెద్దపేట వేస్తున్నట్లు పేర్కొన్నారు. చంద్రబాబు అపార అనుభవం, ముందుచూపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఓ వరం అని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటనకు రావాలని ప్రధానమంత్రినిఎమ్మెల్యేలు ఏలూరి ,నరేంద్ర వర్మ ఆహ్వానించారు. ఈ మేరకు ఆయన మార్చిలో అమరావతి పర్యటనకు వస్తానని న్యూజిలాండ్ ప్రధాన మంత్రి క్రిస్టోఫర్ లక్సన్ జవాబిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి మీ వంతుగా కృషి తోడ్పాటు అవసరమని, పెట్టుబడులతో వచ్చేవారికి చంద్రబాబు ప్రత్యేక రాయితీలు ఇస్తున్నట్లు వివరించారు. న్యూజిలాండ్ నుంచి ఏపీకి భారీ పరిశ్రమలను నెలకొల్పేందుకు ప్రధానమంత్రిని ఎమ్మెల్యేలు ఆహ్వానించారు. ఎమ్మెల్యేల పర్యటన మన ఆంధ్ర తెలుగు అసోసియేషన్, న్యూజిలాండ్ ఎన్నారై టిడిపి ఆహ్వానం మేరకు ఇక్కడ పర్యటనకు వచ్చామని ఎమ్మెల్యేలు వివరించారు. తొలుత ఎమ్మెల్యేలు ప్రధానమంత్రికి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేలతో పాటు న్యూజిలాండ్ నేషనల్ పార్టీ ప్రతినిధులు శివ కిలారి, బాల వేణుగోపాల్ వీరం, టిడిపి న్యూజిలాండ్ కోఆర్డినేటర్ జితేందర్ నిమ్మగడ్డ, మన ఆంధ్ర తెలుగు అసోసియేషన్ నేతలు మద్దుకూరి దిలీప్, అశోక్ గోరంట్ల, న్యూజిలాండ్ ఎన్నారై టిడిపి అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ పై విజయం - స్క్రీనింగ్తో సాధ్యం

### జాతీయ క్యాన్సర్ దినోత్సవంలో కలక్టర్ - మురళి



**బాపట్ల నవంబర్ 7 (ఆంధ్రపత్రిక) ;** క్యాన్సర్ వ్యాధి భారిన పడకుండా ప్రజలు తమ ఆహార అలవాట్లు మార్చుకుని ఆరోగ్యంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. గురువారం జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్స వంలో భాగంగా బాపట్ల పట్టణంలోని మున్సిపల్ హై స్కూల్ వద్ద నుండి పాత బస్టాండ్ సెంటర్ వరకు చేపట్టిన విద్యార్థుల ర్యాలీని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పాత బస్టాండ్ కూడలిలో మానవహారం నిర్వహించారు.ఆరోగ్యకరమైన జీవితం, మెరుగైన జీవనంతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి ప్రభుత్వం సంకల్పించిందని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఇందుకోసం రాష్ట్రం, జిల్లాలలోని అన్ని గ్రామాలలో సర్వే ప్రక్రియ చేపట్టనున్నట్లు ఆయన వివరించారు. ప్రజల జీవనం ద్వారా బీపీ, మధుమేహం, గుండె జబ్బులు, క్యాన్సర్ తదితరమైన జబ్బులు అధికంగా నమోదు అవుతున్నాయన్నారు. ప్రజల ఆరోగ్య పరిస్థితిపై సర్వే చేసిన తదుపరి వారి ప్రొఫైల్ ని రాష్ట్ర ప్రభుత్వం ట్రాక్ చేయనుందన్నారు. వంశపారంపర్యంగా సంక్రమించే వ్యాధులు నివారించడం, తమ అలవాట్ల ద్వారా ప్రజలకువచ్చే వ్యాధులను అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తుందన్నారు. క్యాన్సర్ వంటి జబ్బుల నుంచి ప్రజలను కాపాడటానికి చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రతి ఒక్కరికి ప్రతిరోజు శారీరక శ్రమ క్రమం తప్పకుండా చూసుకోవాలన్నారు. ఇంటింటా సర్వే ద్వారా ప్రజలకు వైద్య సమస్యలను పరిష్కరించడం సాధ్యమవుతుందన్నారు. వ్యాధులతో బాధపడుతున్న వారందరినీ గుర్తించే సర్వే ప్రక్రియపై సర్వే బృందానికి, మండల స్థాయి అధికారులకు శిక్షణ ఇవ్వాలన్నారు. ప్రజలలో మార్పు వస్తే ఇలాంటి రోగాలు గుర్తించి అరికట్టవచ్చున్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, డి సి హెచ్ ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ శేషుబాబు, ఆర్డిఓ పి గ్లోరియా, తదితరులు పాల్గొన్నారు.

# అంబడిపూడి గ్రామంలో అంగన్వాడి కేంద్రాల తనిఖీ



**బల్లికురవ నవంబర్ 7 (ఆంధ్రపత్రిక) :** బల్లికురవ మండలంలోని అంబడిపూడి గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను సంతమాగులూరు ఐసిడిసి, సిడిపిఓ సుధా ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు అందిస్తున్న పోషకాహారం పాలు, గుడ్లను పరిశీలించారు. మెనూ ప్రకారం అంగన్వాడీ కేంద్రాల్లో భోజనం ఏర్పాటు చేయాలని సిడిపిఓ సుధా అన్నారు. ప్రభుత్వం నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని అంగన్వాడీ టీచర్లకు సూచించారు.

# వీధులలో పాటు ఆరోగ్యం ముఖ్యం

### డి ఆర్ ఓ సత్తిబాబు బదిలీ



**బాపట్ల నవంబర్ 7 (ఆంధ్రపత్రిక) ;** నిబద్ధతకు మారుపేరుగా డిఆర్ఓ సిహెచ్ సత్తిబాబు నిలిచారని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. బదిలీపై వెళ్తున్న డి ఆర్ ఓ సిహెచ్ సత్తిబాబుకు వీడ్కోల సభ స్థానిక కలెక్టరేట్ లో గురువారం జరిగింది. పుష్ప కిరీటం, దుశాలువలు కప్పి పుష్పమాలలతో సత్తిబాబును ఘనంగా సన్మానించారు. అనంతరం పలువురు అధికారులు, ఉద్యోగులు ఆయనకు బహుమతులు, జ్ఞాపికలు అందించారు. బాపట్ల జిల్లాలో వనరులు తక్కువగా ఉన్నప్పటికీ సమర్థంగా పనిచేశారని జిల్లా కలెక్టర్ చెప్పారు. విధి నిర్వహణలో అత్యంత బాధ్యతతో వ్యవహరించారని తెలిపారు. అన్ని శాఖల జిల్లా అధికారులను సమన్వయం చేసుకుంటూ నిబద్ధతతో పని చేసి మంచి పేరు సంపాదించుకున్నారన్నారు. విధి నిర్వహణలో ఒత్తిడి అధిగమించేలా ప్రణాళికతో విధులు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలలో బాధ్యతతో పనిచేయడం ఎంత ముఖ్యమో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అంతే ముఖ్యమన్నారు. మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. మంచి మనిషిగా చిరునవ్వుతో విధులు నిర్వహించే అధికారిగా సత్తిబాబు ప్రజల మన్ననలను పొందారని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. నిబద్ధతతో పనిచేశారని ఆయన అన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని కోరారు.బాపట్ల జిల్లాలో పనిచేసిన కాలం నా జీవితంలో గొప్ప తీపి గుర్తుగా నిలిచిపోతుందని బదిలీపై వెళ్తున్న డిఆర్ఓ సిహెచ్ సత్తిబాబు అన్నారు. అన్ని స్థాయిలోని అధికారులు, సిబ్బంది నాకు అందించిన సహాయ సహకారాలతోనే బాపట్లలో సమర్థంగా తొమ్మిది నెలల పాటు విధులు నిర్వహించానన్నారు. అందరి ఆధారాభిమానాలు ఎన్నటికీ మరువలేనన్నారు. ఉప తాసిల్దార్ గా ప్రభుత్వ ఉద్యోగంలోకి చేరిన నాటి నుంచి జవాబుదారితనం, క్రమశిక్షణతో పనిచేయడం అలవడిందన్నారు. బాపట్ల జిల్లాలో ఎన్నికల నిర్వహణ, కృష్ణా నది వరద విపత్తులో సమర్థంగా విధుల నిర్వహణకు కలెక్టర్లు, జేసీలు, ఇతర శాఖల జిల్లా అధికారుల సహకారం ఎనలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, బాపట్ల, చీరాల ఆర్డీవోలు గ్లోరియా, చంద్రశేఖర్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ సిబ్బందికి ఒక్క రోజు శిక్షణ



**పిడుగురాళ్ల (ఆంధ్రపత్రిక) నవంబర్ 7 :** మాచవరం మండలంలోని కొత్తగణేషనిపాడు గ్రామంలో గురువారం పొందూరి నరసింహారావు సమగ్ర వ్యవసాయ క్షేత్రంలో సబ్ డివిజనల్ స్థాయి ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని పిడుగురాళ్ల సబ్ డివిజన్లో ఉన్న పిడుగురాళ్ల, మాచవరం ,నకరికల్లు, కారంపూడి, దాచేపల్లి మండలాల వ్యవసాయ శాఖ సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. జిల్లా వనరుల కేంద్రం నరసరావుపేట వ్యవసాయ అధికారి ప్రవీణ్ రసాయన ఎరువులకు బదులు జీవ ఎరువుల యొక్క యాజమాన్యం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల సహాయ వ్యవసాయ సంచాలకులు ఈ శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ ప్రస్తుతం రబీ కాలంలో రాబోవు మొక్కజొన్న పంట యాజమాన్యం ,వివిధ పథకాలను గురించి వ్యవసాయ శాఖ సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చేపల, గొర్రెల,కోళ్ల, పెంపకంతో పాటు కూరగాయలు, వరి, పండ్లు తోటలు,వివిధ రకాలైన పాడి పంటలను నిర్వహించే విధంగా అలవాటు చేసుకున్నట్లయితే రైతుకు మేలు జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు యన్ శ్రీనివాసరెడ్డి డి పాపకుమారి, కె రామమ్మ, పొందూరి నరసింహారావు, వివిధ గ్రామాల వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సహకారం



**బాపట్ల నవంబర్ 7 (ఆంధ్రపత్రిక) ;** పేదలను ఆదుకోవడం కోసం ఏర్పాటుచేసిన ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో నిరుపేదలకు సహాయ సహకారాలు అందించడం ఆనందాన్ని కలిగిస్తుందని ఆర్గనైజేషన్ ట్రెజరర్ జోగి సువర్ణరాజు అన్నారు. బాపట్ల మండలం గుంటూరు రోడ్డు లోని కొండబోట్ల వారి పాలెం వెళ్ళు రహదారి ఆనుకొని ఉన్న యానాది కాలనీకి చెందిన వెంకటరత్నం అనే వ్యక్తి రోడ్డు ప్రమాదానికి గురై మెరుగైన వైద్యం చేయించుకోవడం కోసం ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోవడంతో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు బాధితుడికి గురువారం ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ట్రెజరర్ సువర్ణ రాజు మాట్లాడుతూ బాధితుడు రోడ్డు ప్రమాదానికి గురై స్థానిక ఏరియా వైద్యశాలలో చికిత్స పొందినప్పటికీ నడుము పై తగిలిన గాయం తగ్గకపోవడంతో స్థానికంగా ఉన్న వైద్యశాలలో చికిత్స కోసం వెళ్లగా వారు గుంటూరు వెళ్లాలని తెలిపారు అన్నారు. గిరిజన కుటుంబానికి చెందిన బాధితులు ఆర్థిక పరిస్థితులు సరిగా లేకపోవడంతో మెరుగైన వైద్యం నిమిత్తం గుంటూరు వెళ్ళేందుకు కూడా నగదు లేకపోవడంతో విషయం తెలుసుకున్న తమ సభ్యులు ఆర్గనైజేషన్ కమిటీ దృష్టికి విషయాన్ని తీసుకువచ్చారన్నారు. బాధితుడు గుంటూరు వెళ్లి మెరుగైన వైద్యం చేయించుకోవడం కోసం తమ ఆర్గనైజేషన్ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, అధ్యక్షులు బండ్రెడ్డి గోపి, కార్యదర్శి బత్తుల సురేష్,బండి శ్రీనివాసరావు,యాశం రాజా రమేష్, చెల్లి అశోక్ కుమార్, మద్దిబోయిన గోపి,పవన్,విన్నకోట శ్రీనివాసరావు,పవన్,బండ్రెడ్డి అంకమ్మరావు, యలవల శ్రీనివాసరావు, దండమూడి దాసు తదితరులు పాల్గొన్నారు.

# 8వ తేదీ నుండి 15వ తేదీ వరకు ప్రజా పోరు



**పిడుగురాళ్ల నవంబర్ 7 (ఆంధ్రపత్రిక) :** నవంబర్ 8వ తేదీ నుండి 15వ తేదీ వరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరిగే ప్రజా పోరు, ప్రచార యాత్రను జయప్రదం చేయాలని, కోరుతూ పిడుగురాళ్ల పట్టణంలో కరపత్రాలు ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పిడుగురాళ్ల మండల కన్వీనర్ తెలకపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే ధరలు తగ్గిస్తామని, కరెంటు చార్జీలు పెంచబోమని హామీ ఇచ్చి నేడు కూటమి ప్రభుత్వం హామీలను విస్మరిస్తున్నారని ఆయన విమర్శించారు. నిత్యావసర వస్తువులు ధరల రోజు, రోజుకు ఆకాశాన్ని అంటుతున్నాయని సామాన్యుడి కొనే పరిస్థితిలో లేవని, అంతర్జాతీయంగా కూడా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ ,పెట్రోల్, డీజిల్ ధరలు మాత్రం బగ్గుమంటున్నాయని, అదేవిధంగా విద్యుత్తు ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో ప్రజలపై భారాలేయాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందని, ఈ విధానాన్ని వెంటనే విరమించుకోవాలని, కేంద్ర ప్రభుత్వం జెమినీ ఎన్నికలు తీసుకొచ్చి, రాష్ట్రాలకు అధికారాలు లేకుండా , నియంతృత్వ పాలన చేయడానికి చూస్తుందని, కనుక బీజేపీ ప్రభుత్వం జెమినీ ఎన్నికలు ప్రతిపాదనను విరమించుకోవాలన్నారు.అదేవిధంగా స్థానికంగా టిట్కో గ్రహాలు నిర్మించి వెంటనే లబ్ధిదారులకు పంచాలని, అసంపూర్తిగా ఉన్న జగనన్ కాలనీ లననునిర్మించి , పేదలకు ఇవ్వాలని, అదేవిధంగా సౌక డిపోల ద్వారా ప్రజలకు 19 రకాల నిత్యవసర వస్తువులను సరఫరా చేయాలని, విద్యుత్ ఛార్జిలను వెనక్కి తీసుకోవాలని, జరిగే సిపిఎం ప్రజా పోరు, ప్రచార యాత్రలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని,14వ తేదీ జరిగే మండల కేంద్రాల్లో ధర్నా ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు . కరపత్రాలు ఆవిష్కరించిన వారిలో సంపత్ వెంకటకృష్ణ, తుమ్మల వెంకయ్య, అంకారావు, వెంకటేశ్వర్లు, సైదులు, లక్ష్మయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 5వ రోజు రిలే దీక్షలో భారీగా ప్రజల మద్దతు

### అధికారుల మొండి వైఖరి విడనాడాలని కోరిన ప్రజలు



**వేటపాలెం, నవంబర్ 6 (ఆంధ్రపత్రిక):** మండలంలోని పందిళ్ళపల్లి గ్రామంలో ప్రభుత్వ వైద్యశాల పున: నిర్మాణము కోసం రిలే నిరాహార దీక్షలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ దీక్ష నేటికి 5వ రోజు కు చేరుకోవడంతో ప్రజలు పెద్ద ఎత్తున నినాదాలతో హోరెత్తించారు. అధికారులు పట్టి పట్టినట్టుగా ఉండటం వారి మొండివైఖరికి నిదర్శనమని విమర్శించారు. త్వరితగతిన ప్రభుత్వ యంత్రాంగంతో పాటు రాజకీయ నాయకులు ఆసుపత్రి నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ప్రజలు ధ్వజమెత్తారు. లేని పక్షంలో దీక్షను ప్రజా సమూహంతో ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నియోజకవర్గంలో గత నెల రోజులలో ప్రైవేటు ఆసుపత్రులుఆ కొత్తగా వెలిసినవి ఉన్నాయని, ప్రజలకు అందించాల్సిన విద్యా, వైద్యం, ఉపాధి లాంటి మౌలిక వసతులను రాజకీయ నాయకులు ఇటు అధికారులు విస్మరించారని ఎద్దేవా చేశారు. గ్రామంలోని ఆర్ఎంపీలు దోపిడీ ఎక్కువైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజల అవసరాల ఆవశ్యకతను అర్థం చేసుకొని అధికారులు ముందుకు వచ్చి ఆసుపత్రి నిర్మాణం త్వరగా చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ పారిశుధ్య కార్మికులు పాల్గొని వారి మద్దతును తెలియజేశారు.

# విద్యుత్తు ఛార్జీలు పెరగవు

(మొదటిపేజీ తరువాయి)

తప్పన్నారు. కేంద్రం ఇచ్చిన నిధులను గత వైసీపీ ప్రభుత్వం దారి మళ్లించిందని, దీంతో కేంద్రం నిధులు ఇవ్వని పరిస్థితిని తీసుకొచ్చారన్నారు. పోలవరం డయాఫ్రమ్ వాల్‌ను నాశనం చేశారని చంద్రబాబు విమర్శించారు. జగన్ అరాచక పాలనతో పోలవరం వెనక్కి వెళ్లిందన్నారు. రాష్ట్రంలో రహదారులను గోతుల మయం చేశారన్నారు. అభివృద్ధిని పక్కనపెట్టి గత వైసీపీ ప్రభుత్వం ప్రజల సొమ్మును దోచుకుందని ఆరోపించారు. తాను సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నుంచి విద్యుత్తు ఛార్జీలు పెరగవని తాను హామీ ఇస్తున్నట్లు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పుల కారణంగానే ఇటీవల విద్యుత్తు ఛార్జీలు పెరిగాయన్నారు. **అభివృద్ధి పనులకు శ్రీకారం:** రాజధాని ప్రాంతం అభివృద్ధి కోసం 400 కేవీ విద్యుత్ సరఫరా లైన్ల శాశ్వత మళ్లింపు పనులను ముఖ్యమంత్రి ప్రారంభించారు. రాష్ట్రంలో అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా అందించేదుకు రూ.505 కోట్లతో నిర్మించిన జీఐఎస్ విద్యుత్ సబ్ స్టేషన్‌ను చంద్రబాబు ప్రారంభించడంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా రూ.5407 కోట్లతో నిర్మించిన సబ్ స్టేషన్లకు వర్చువల్‌గా శంకుస్థాప న చేశారు. ఎన్టీఆర్ జిల్లా, గుంటూరు, చిత్తూరు, నంద్యాల, శ్రీ సత్య సాయి, శ్రీకాకుళం, అనకాపల్లి, కృష్ణా, ప్రకాశం, తిరుపతి, కడప జిల్లాల్లో విద్యుత్ సబ్ స్టేషన్లను సీఎం చంద్రబాబు చేతుల మీదుగా వర్చువల్‌గా ప్రారంభించారు. సీఆర్డీయే పరిధిలో భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తాళ్ళాయాపాలెంలో 400 కేవీ విద్యుత్తు సబ్‌స్టేషన్‌ను నిర్మించారు. ఆర్థిక అభివృద్ధి సాధించడంలో 24.7 గంటలు విద్యుత్ సరఫరా కీలక పాత్ర పోషించనుంది. రాజధాని ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం క్రమక్రమంగా అడుగులు ముందుకు వేస్తోంది. ఇందులో భాగంగా రాజధాని ప్రాంతంలో తాళ్లాయపాలెంలో 400/220 కెవి గ్యాస్ ఇన్సులేటెడ్ విద్యుత్ ఉపకేంద్రాన్ని సర్కార్ నిర్మించింది. ఈ కేంద్రాన్ని ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ తాళ్లాయపాలెంలో ఏర్పాటు చేసింది. ఇప్పటి వరకు రాజధాని ప్రాంతానికి 220/132/33కేవీ తాడికొండ కేంద్రం నుంచి కరెంట్ సరఫరా అవుతోంది. ప్రస్తుతం నిర్మించిన 400/220 విద్యుత్ కేంద్రంతో పాటు నేలపాడులో 220/33 కేవీ విద్యుత్ కేంద్రాన్ని కూడా నిర్మించాలని సర్కార్ నిర్ణయించింది.

## అగ్రిగోల్డ్ కేసులో ఈడీ అనుబంధ ఛార్జిషీట్ దాఖలు




**న్యూఢిల్లీ, నవంబరు 7:** అగ్రిగోల్డ్ కేసులో ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అనుబంధ ఛార్జిషీట్ దాఖలు చేసింది. అగ్రిగోల్డ్ ఫామ్ ఎస్టేట్స్ సహా 11 అనుబంధ కంపెనీలపై అనుబంధ ఛార్జిషీట్ దాఖలు చేసింది. దీనికి సంబంధించి ఏపీ, తెలంగాణ, కర్ణాటక, ఒడిశా, అండమాన్లో కేసులు నమోదయ్యాయి. మనీలాండరింగ్ చట్టం కింద గతంలో కేసు నమోదు చేసిన ఈడీ.. దర్యాప్తు కొనసాగిస్తోంది.

## చంద్రబాబు అనుభవంతో అభివృద్ధి

**అమరావతి, నవంబర్ 7 (ఆంధ్రపత్రిక):** గ్రామ వాలంటీర్లను జగన్ ప్రభుత్వం మోసం చేసి ఉద్యోగంలో పెట్టుకుందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో సర్పంచుల సంఘాల ప్రతినిధులతో పవన్‌కల్యాణ్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారితో పవన్ మాట్లాడుతూ ప్రభుత్వ రికార్డుల్లో ఎక్కడా గ్రామ వాలంటీర్ల అంశమే లేదని, అసలు ఉద్యోగాల్లోనే లేరంటే రద్దు అనే అంశం ఎక్కడుందని ప్రశ్నించారు. వైసీపీ జగన్ పాలనలో గ్రామ పంచాయతీ నిధులను దారి మళ్లించారని, రాష్ట్రంలోని 12,900 పంచాయతీల్లో నిధులను గత ప్రభుత్వం వాడేసుకుందని పేర్కొన్నారు. ఇతర అవసరాలకు రూ.8,629 కోట్లు మళ్లించారని విమర్శించారు. మరో నెలలో రూ. 750 కోట్లు పంచాయతీల ఖాతాలకే రాబోతున్నాయని వెల్లడించారు. ఇప్పటికే సర్పంచుల డిమాండ్లలో కీలకమైనవి గుర్తించి పూర్తి చేశామని అన్నారు. కేరళ అధికారి కృష్ణతేజను డిప్యుటేషన్‌పై తీసుకొచ్చి ఆయన సహకారంతోనే గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేశామని వివరించారు. ఎంపీ నిధుల ద్వారా కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలు పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పెండింగ్ నిధులు కూడా విడుదలకు కేబినెట్‌లో నిర్ణయించామన్నారు. గత ప్రభుత్వం బాధ్యత లేకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించిందని, వాటిని సరిచేయడానికి చంద్రబాబు అనుభవం కీలకంగా మారిందన్నారు.

## నియమాలను మధ్యలో మార్చలేం

**న్యూఢిల్లీ, నవంబర్ 7:** సుప్రీంకోర్టు గురువారం కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగ నియామకాల కు సంబంధించి ఎంపిక పక్రియ ప్రారంభమైన తర్వాత ప్రభుత్వ ఉద్యోగాల్లో నియామకాలకు సంబంధించిన నిబంధనలను మార్చలేమని కోర్టు పేర్కొంది. పోస్టుల ఎంపిక పక్రియ ప్రారంభమైన తర్వాత నియమాలను మధ్యలో మార్చలేమని సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం తీర్పు చెప్పింది. ఈ కేసు రాజస్థాన్ హైకోర్టులో ఓ ప్రభుత్వ పోస్టు రిక్రూట్‌మెంట్‌కు సంబంధిం చినది. ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ మేరకు తీర్పుల చెప్పింది. సీజేఐ చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఈ నిర్ణయం తీసుకుంది. జస్టిస్ హ్రిషికేశ్ రాయ్, జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ పంకజ్ మిత్తల్, జస్టిస్ మనోజ్ మిశ్రా బెంచ్ ఈ తీర్పును వెలువరించింది. 2008లో కె.మంజుశ్రీ వర్సెస్ ఆంధప్రదేశ్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును బెంచి సమర్థించింది. ఆ కేసు తీర్పు సరైనదని.. దానిని తప్పు అని చెప్పడానికి అవకాశం లేదని పేర్కొంది. 'ప్రభుత్వాలు నియామక పక్రియకు ముందే నిబంధనలు సిద్ధం చేసి ఆ తర్వాతే అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించాలి. చివరికి ఖాళీలను పూరించిన తర్వాత ఆ పక్రియ ముగుస్తుంది. నిబంధనలు మార్చొచ్చని ముందుగానే చెబితే పర్వాలేదు. నియామక పక్రియ నిబంధనలు ఎవరికి నచ్చినట్లు వారు మార్చడానికి వీల్లేదు. కచ్చితంగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 14కు అనుగుణంగా ఉండాల్సిందే. ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఉండాలి. మధ్యలో నిబంధనలు మార్చి అభ్యర్థులను ఇబ్బందిపెట్టరాదు.' అని ధర్మాసనం పేర్కొంది.

## గుత్తాధిపత్యానికి వ్యతిరేకం

**న్యూఢిల్లీ, నవంబర్ 7:** తాను వ్యాపార వ్యతిరేకిని కాదని, కేవలం గుత్తాధిపత్యాన్ని మాత్రమే వ్యతిరేకిస్తానని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. తనను వ్యాపార వ్యతిరేకిగా చిత్రీకరించేందుకు భాజపా ప్రయత్నాలు చేస్తోందన్నారు. అందుకే 'ఓ విషయంపై స్పష్టతనివ్వాలని అనుకుంటున్నట్లు వెల్లడించారు. వ్యాపారంలో గుత్తాధిపత్యం కారణంగా మిగతా వారు అవకాశాలు కోల్పోతారని అన్నారు. భాజపాలోని కొందరు వ్యక్తులు నన్ను వ్యాపార వ్యతిరేకిగా చిత్రీకరిస్తున్నారు. ఉద్యోగాల కల్పన, వ్యాపారానికి, ఆవిష్కరణలకు, పోటీతత్వానికి మద్దతు ఇస్తానని అన్నారు. నేను వ్యాపార వ్యతిరేకిని అస్సలే కాదు. గుత్తాధిపత్యానికి, మార్కెట్ నియంత్రణ శక్తులకు వ్యతిరేకం అన్నారు. కేవలం వేళ్ల సంఖ్యలో వ్యక్తులు ఆధిపత్యం చెలాయించడానికి తాను పూర్తిగా విరుద్ధం అన్నారు. మేనేజిమెంట్ కన్‌స్టలెంట్‌గా నా కెరీర్‌ను ప్రారంభించా. వ్యాపార విజయానికి అవసరమైన అంశాలను అర్థం చేసుకోగలను' అని పేర్కొంటూ సోషల్ మీడియాలో రాహుల్ గాంధీ ఓ వీడియో పోస్టు చేశారు. దేశంలో కొందరు వ్యాపారవేత్తలు గుత్తాధిపత్యం చెలాయిస్తున్నారని ఇటీవల ఓ ఆంగ్ల వార్తా పత్రికకు రాసిన వ్యాసంలో రాహుల్ పేర్కొన్నారు. మార్కెట్‌ను నియంత్రిస్తున్న అటువంటి శక్తుల వల్ల అనేక వ్యాపారాలు క్షీణించాయని, ఉద్యోగాల సృష్టి కూడా కష్టమయ్యిందని అభిప్రాయపడ్డారు. అనేకమంది యువ వ్యాపారవేత్తలు ఇటువంటి గుత్తాధిపత్యాన్ని చూసి భయపడుతున్నారంటూ వ్యాఖ్యానించారు. దీనిపై భాజపా నుంచి విమర్శలు వ్యక్తం కావడంతో రాహుల్ దీనిపై వివరణ ఇచ్చారు.

## రైతుల ఇళ్లకు మంత్రి

**విజయవాడ, నవంబర్ 7 (ఆంధ్రపత్రిక):** విజయవాడలో ఏపీ మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ గురువారం పర్యటించారు. అమరావతి ల్యాండ్ పూలింగ్ అనుమానాలను నివృత్తి చేసేందుకు ఆయన రైతుల ఇళ్లకు స్వయంగా వెళ్లారు. విజయవాడలోని రాజధాని రైతు అనుమోల్ గాంధీ నివాసానికి మంత్రి వెళ్లారు. ఇప్పటికే రాజధాని గ్రామాల్లో పలువురు రైతుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పూలింగ్ అంగీకార పత్రాలను స్వీకరించారు. అయితే.. ఇప్పటి వరకు భూములు ఇవ్వని రైతుల ఇళ్లకు వెళ్లిన మంత్రి.. ల్యాండ్ పూలింగ్‌కు సంబంధించి వివరాలను వెల్లడిస్తున్నారు. గతంలో పలు అనుమానాలు, భయాలతో పలువురు రైతులు రాజధాని అమరావతికి భూములు ఇవ్వలేదు. వారి వల్ల రాజధాని డిజైనింగ్, నిర్మాణాలకు కొంత మేర ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడిన నేపథ్యంలో స్వయంగా మంత్రి నారాయణ రంగంలోకి దిగారు. భూములు ఇవ్వకుండా భయంతో, అనుమానాలతో ఉన్న రైతుల ఇళ్లకు మంత్రి నారాయణ వెళ్లి అన్నదాతలను కలుస్తున్నారు. ల్యాండ్ పూలింగ్, రాజధాని నిర్మాణం ఆవశ్యకతను వివరిస్తున్నారు. ప్రస్తుతం విజయవాడలో ఉన్న రాజధాని రైతు అనుమోల్ గాంధీ నివాసానికి మంత్రి వెళ్లి కలిశారు. రాజధాని అమరావతి ప్రాముఖ్యత, రాజధాని నిర్మాణం ఆవశ్యకతపై వివరించి.. రాజధానికి ఇవ్వాల్సిన భూములు ఇవ్వాలని వినతి చేశారు. ఇక ఇప్పటికే రాజధాని గ్రామాల్లో ఇప్పటి వరకు భూములు ఇవ్వని రైతుల ఇళ్లకు వెళ్లి పలువురిని స్వయంగా కలిసి... రాజధానికి భూములు ఇచ్చి రాజధాని నిర్మాణానికి సహకరించాలని నారాయణ చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తున్నట్లుగా తెలుస్తోంది. గత పదేళ్ల పాటు భూములిచ్చేందుకు నిరాకరించిన రైతులు ఇప్పుడు కాస్త మెత్తబడుతున్నట్లు సమాచారం. మంత్రి నారాయణ స్వయంగా ఇంటికెళ్లి.. భూముల విషయంలో ఆయన అడిగిన తీరుకు కొంతమంది రైతులు మెత్తబడి భూములు ఇచ్చేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. మంత్రి నారాయణ చేస్తున్న ఈ ప్రయత్నం పూర్తి స్థాయిలో సక్సెస్ అయితేనే రాజధాని నిర్మాణం వేగవంతం అవుతుంది.

## పోరాటాన్ని మాత్రం ఆపేది లేదు

(మొదటిపేజీ తరువాయి)

ఉంచిన నమ్మకంతో నా హృదయం నిండిపోయింది. ప్రజలందరి స్వేచ్ఛ, న్యాయం, అవకాశాలు, గౌరవం కోసం నా పోరాటం కొనసాగుతుంది. ప్రజాస్వామ్యం, చట్టబద్ధ పాలన, సమాన న్యాయం కోసం పోరుబాటను ఎప్పటికీ వీడను. కొన్నిసార్లు సానుకూల ఫలితాలకు సమయం పడుతుంది. దానర్థం గెలవలేమని కాదు" అని వేలాదిమంది మద్దతుదారులను ఉద్దేశించి కమల ప్రసంగించారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్‌తో ఫోన్లో మాట్లాడి శుభాకాంక్షలు తెలిపినట్లు కమలా హారిస్ వెల్లడించారు. అధికార మార్పిడి శాంతియుతంగా సాగేలా ఆయనకు, ఆయన బృందానికి సాయం చేస్తామని చెప్పినట్లు తెలిపారు. అమెరికాలో అధ్యక్షుడికి లేదా పార్టీకి కాకుండా రాజ్యాంగానికి, మనస్సాక్షికి, దేవుడికి విధేయత చూపుతారని గుర్తుచేశారు. స్వేచ్ఛ, న్యాయం, భవిష్యత్తు కోసం మళ్లీ నిలబడాల్సిన, నిమగ్నం కావాల్సిన సమయం ఇదేనని తన మద్దతుదారులకు పిలుపునిచ్చారు.

## మద్యం షాపును ముట్టడించిన మహిళలు

**గుంటూరు, నవంబర్ 7 (ఆంధ్రపత్రిక):** గుంటూరులో మహిళలు మద్యం షాపును ముట్టడించారు. మణీ హొటల్ సెంటర్‌లో ఇళ్ల, ప్రార్థన మందిరాల మధ్య మద్యం షాపు ఉండటంతో స్థానిక మహిళలు త్రీవ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయంపై మద్యం షాపు నిర్వాహకులకు పలు మార్లు చెప్పిన పట్టించుకోలేదు. సమస్యను ఎక్సైజ్ సిబ్బందికి తీసుకెళ్లిన ప్రజల అభ్యర్థనను వారు లెక్కచేయనట్లు తెలుస్తుంది. ఇక విసుగు చెందిన స్థానిక మహిళలు మద్యం షాపును ముట్టడించారు. ఈ నేపథ్యంలో మహిళలు, మద్యం షాపు నిర్వాహకులకు మధ్య వాగ్వాదం జరిగింది. మద్యం షాపు అక్కడి నుండి తీసివేయాలని మహిళలు పెద్ద ఎత్తన ఆందోళన చేశారు. వారిపై మద్యం షాపు నిర్వాహకులు దురుసుగా ప్రవర్తించారు. కాగా, ఏపీలోని కొన్ని ప్రాంతాల్లో కొత్త లిక్కర్ షాపులు ప్రారంభమైన సంగతి తెలిసిందే. ప్రభుత్వం ప్రకటించిన లిక్కర్ పాలసీకి అనుగుణంగా అమ్మకాలు జరగడమే కాకుండా తిరిగి బ్రాండెడ్ అమ్మకాలు అందుబాటులోకి వచ్చాయి. అయితే, కొన్ని షాపులు ఇళ్లు, గుడులు, ప్రార్థన మందిరాల మధ్య ఉండటంతో స్థానిక మహిళలు నిరసనలు తెలుపుతున్నారు. తమ ప్రాంతంలో మద్యం షాపులు వద్దంటూ ఆందోళనకు దిగుతున్నారు.

## ఉగ్రవాదంపై ఉక్కుపాదం

**న్యూఢిల్లీ, నవంబరు 7:** ఉగ్రవాదాన్ని ఏరివేయడానికి మోదీ సర్కార్ ఎంతో కృషి చేస్తోందని కేంద్రమంత్రి అమిత్ షా అన్నారు. అందుకు గొప్ప వ్యూహంతో ముందుకెళ్తున్నామని తెలిపారు. 'యాంటీ టెర్రర్ కాన్ఫరెన్స్‌-2024' ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడుస్తోంది. అంతర్గత భద్రత కోసం సరిహద్దుల వద్ద ఇప్పటివరకు 36 వేల మందికి పైగా పోలీసు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. దేశం కోసం ప్రాణాలర్పించిన వారందరికీ నివాళులర్పిస్తున్నా. దేశం తరపున వారి కుటుంబాలకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఉగ్రవాద కార్యకలాపాల కట్టడి విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం 'జీరో టాలరెన్స్' నినాదంతో ముందుకెళ్తుంది. ప్రస్తుతం ప్రపంచం అంతా ఈ విధానాన్నే అనుసరిస్తోంది" అని అమిత్ షా పేర్కొన్నారు. "ఉగ్రవాదంపై పోరాడేందుకు బలమైన వ్యవస్థను ఏర్పాటుచేశాం. అయితే.. ఉగ్రవాదులు ఎలా దాడి చేసినా దాన్ని మనం ఎదుర్కోవాల్సి ఉంటుంది. అందుకు యువ అధికారులకు అత్యున్నత సాంకేతిక నైపుణ్యం అవసరం. భవిష్యత్తుల్లో వారి శిక్షణలోను దీన్ని భాగం చేస్తాం. ఉగ్రవాదంపై పోరాడేందుకు కేంద్ర మంత్రిత్వశాఖ మరో అడుగు ముందుకువేస్తోంది. జాతీయ ఉగ్రవాద నిరోధక విధానాన్ని, మరింత బలమైన వ్యూహాన్ని తీసుకువస్తాం" అని తెలిపారు.

## అసభ్యకర పోస్టులతో రాక్షస ఆనందం

(మొదటిపేజీ తరువాయి)

రక్త సంబంధాలు మరిచి మృగాలుగా మారారని విమర్శించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు. "తల్లి, చెల్లి అనే ఇంగితజ్ఞానం కూడా లేకుండా పోస్టులు పెట్టారు. ప్రశ్నించే మహిళలపై అసభ్యకర పోస్టులతో రాక్షస ఆనందం పొందారు. సోషల్ మీడియా సైకో బాధితుల్లో నేనూ ఉన్నా. అసభ్యకర పోస్టులతో పరువు, ప్రతిష్ట దెబ్బతీసే పోస్టులు పెట్టారు. పైశాచిక ఆనందం పొందే సైకోలపై కఠిన చర్యలు తీసుకోవాలి. నాతో సహా నా తల్లి విజయమ్మ. సునీతలపై విచ్చలవిడిగా పోస్టులు పెట్టారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డికే పుట్టలేదని నన్ను అవమానించారు. నా ఇంటి పేరు కూడా మార్చి రాక్షస ఆనందం పొందారు. నాపై అసభ్యకర పోస్టులు పెట్టిన వర్రా రవీంద్రరెడ్డిపై కేసు పెట్టా. సైకోలా పోస్టులు పెట్టిన రవీంద్రరెడ్డి అరెస్టును స్వాగతిస్తున్నాం. దారుణమైన పోస్టులు పెట్టేవారు ఏ పార్టీలో ఉన్నా అంతు చూడాలి" అని షర్మిల మండిపడ్డారు.

## టీడీపీ కార్యకర్తలు చెప్పిన వాళ్లకే పథకాలు

(మొదటిపేజీ తరువాయి)

అంటూ ఆయన పేర్కొన్నారు. చంద్రబాబును ప్రశ్నించే ధైర్యం పవన్‌కు లేదన్నారు. దళిత మహిళ కాబట్టి పడుతుంది అని పవన్ ఆమెపై విమర్శలు చేశారన్నారు. సొంత నియోజకవర్గంలో అత్యాచారం చేస్తే పవన్ ఏం చేశారని జగన్ ప్రశ్నించారు. సినిమా డైలాగ్‌లు కొట్టమంటే మాత్రం పవన్ తోలు తీస్తా అని డైలాగ్‌లు కొడతారంటూ ఎద్దేవా చేశారు. డీజీపీ చట్టం వైపు, న్యాయం వైపు నిలబడాలన్నారు. డీజీపీకి మా ప్రభుత్వ హయంలో మంచి పదవి ఇచ్చామన్నారు. పదవీ వ్యామోహంతో డీజీపీ ఇలా తయారయ్యాడని విమర్శించారు. డీజీపీ అధికార పార్టీ కార్యకర్తల మాదిరి మాట్లాడుతున్నారని ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వంలో పోలీసులు సరిగా పనిచేస్తే అత్యాచారాలు, హత్యలు ఎందుకు జరుగుతాయని ప్రశ్నించారు. సుప్రీం కోర్టు ఆదేశాలను కూడా వెటకారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇదే రీతిలో వ్యవహరిస్తున్న పోలీసులు ప్రభుత్వం ఎప్పుడు ఇదే ఉండదు అని తెలుసుకోవాలన్నారు. పోలీసులపై ప్రైవేట్ కేసులు వేస్తామన హెచ్చరించారు. జమిలి గిమిలి అంటున్నారని.. అధికారం కూడా త్వరగా కోల్పోవచ్చని జగన్ జోస్యం చెప్పారు. లేకపోయినా నాలుగేళ్ల సమయం మాత్రమే ఉంటుందన్నారు. తర్వాత వైసీపీ ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రిటైర్ అయ్యాక కూడా పోలీసుల సంగతి కూడా చూస్తామన్నారు. సప్త సముద్రాల అవతల ఉన్నా పోలీసులను ఇక్కడకు పిలిపిస్తామన్నారు. చేసిన తప్పులను బయటకు తీసి చట్టం ముందు దోషులుగా నిలబెడతామని హెచ్చరించారు. రెడ్ బుక్ పెట్టడం వాళ్లకు మాత్రమే తెలుసా.. రెడ్ బుక్ పెట్టడం పెద్ద విషయం కాదన్నారు. బాధితులు అందరూ రెడ్ బుక్ పెట్టుకుంటారన్నారు. వాళ్లు అందరూ వచ్చి నాకు వినతులు ఇస్తే చూస్తూ ఊరుకోనన్నారు. వెయ్యి ఎకరాల్లో 4 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందని.. ఆ ప్రభుత్వ భూమి కూడా తీసుకోలేదని ఎమ్మార్వో చెప్పిందని జగన్ వెల్లడించారు. అలాంటి చోటుకి పవన్ వెళ్లారన్నారు. పక్కనే భవ్య సిమెంట్స్ వాళ్లు ఎకరం 50 నుంచి 90 వేలకు కొన్నారని.. మేం ఎకరం 3 లక్షలకు తక్కువకు కొనలేదని జగన్ చెప్పారు. గ్రామ సభల్లో ఎకరం 2.70 లక్షలు అడిగితే తాను 3 లక్షలు ఇవ్వాలని చెప్పానన్నారు. తాడిపత్రి దివాకర్ రెడ్డిపై అనేక ఆరోపణలు గతంలో వచ్చాయన్నారు. తాను తీసుకున్నది అంతా ప్రైవేట్ భూములు మాత్రమేనని జగన్ వెల్లడించారు. సిమెంట్ ఫ్యాక్టరీలకు నీరు ఇవ్వటం ప్రభుత్వ బాధ్యత కాదా అంటూ ప్రశ్నించారు. పవన్ అసలు ఎలా మంత్రి అయ్యారో అర్థం కాదని ఎద్దేవా చేశారు. పవన్‌కు ఏం బుద్ధి ఉందో ఏం జ్ఞానం ఉందో ఏంటో అంటూ విమర్శించారు. గతంలో చంద్రబాబు నన్ను ఇబ్బంది పెడితే కోర్టుకు వెళ్ళగా అనుకూలంగా తీర్పు ఇచ్చిందన్నారు. పరిశ్రమలు పెట్టే జిందాల్ కడపలో పరిశ్రమ పెట్టడం కోసం పనులు మొదలు పెట్టారన్నారు. జిందాల్‌ను ఇబ్బంది పెట్టడం కోసం జిత్వానీతో తప్పుడు ఫిర్యాదులు చేయించి ఇబ్బంది పెట్టారని అన్నారు. ఒరిస్సాలో ఆర్సెల్లర్ మిట్టల్ పరిశ్రమ పెడితే ఇక్కడ కూడా పెడుతున్నారు అంటూ ప్రచారం చేస్తున్నారన్నారు. సరస్వతి పవర్ కట్టక పోవటానికి కారణం టీడీపీ కాంగ్రెస్ వాళ్ళే కదా అంటూ విమర్శించారు. వీళ్ళ కేసులు వల్లే సరస్వతి భూములు ఈడీ అటాచ్ చేసిందని జగన్ అన్నారు.

## అమెరికా-భారత్ బంధం బలపడేనా?

**విజయవాడ, నవంబర్ 7 (ఆంధ్రపత్రిక):** అమెరికా అధ్యక్షుడుగా ట్రంప్ మరోమారు ఎన్నిక కావడంతో..ఇప్పుడు మనదేశం కోణంలో చూస్తే సంబంధాలు బలంగానే ఉండే అకాశం ఉంది. ట్రంప్‌తో ప్రధాని మోడీకి మధ్య మంచి మిత్రుత్వం ఉన్న కారణంగా ఆశాజనకంగా ఉంటుందన్న అంచనాలు మొదలయ్యాయి. అయితే ప్రధానంగా హెచ్‌-1 వీసాలు, గ్రీన్ కార్డులు, ఉద్యోగావకాశాలు వంటి వాటిపైనే యువత దృష్టి సారిస్తోంది. నిజానికి ఇప్పుడు ఉద్యోగ భద్రత అన్నది అమెరికాలో లేకుండా పోయింది. ఏ రోజు ఎవరిని ఊడబెరుకుతారో అన్నది సమస్యగా మారింది. ఈ అంశాల్లో మోడీ కూడా ట్రంప్‌తో అమరమరికలు లేకుండా మాట్లాడాలి. అమెరికాకు మళ్లీ స్వర్ణయుగాన్ని తీసుకువస్తానని అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే చెప్పారు. నిజానికి రాజకీయంగా మార్పు జరిగినప్పుడు ప్రపంచంలో ఏ దేశంలో అయినా కొత్త ఆశలు పుట్టుకుని వస్తాయి. అగ్రరాజ్యం అమెరికాలో కూడా ఇప్పుడు అదే పరిస్థితి ఉంది. ఈ రాజకీయ మార్పు అమెరికాను మళ్లీ గొప్పదిగా చేసేందుకు దోహదం చేయగలిగితే.. అది ప్రపంచ దేశాలపైనా ప్రభావంచూపుతుంది. ఈ ఎన్నికల్లో రిపబ్లికన్లు నిర్వహించిన ప్రచారం అతిపెద్ద రాజకీయ ఉద్యమంగానే చూడాలి. బైడెన్ వయసు మీద పడడంతో సరిగ్గా నిర్ణయాలు తీసుకోలేక పోయారు. అలాగే కమలా హారిస్ కూడా అధ్యక్షుడిని ప్రభావితం చేసి ధృఢమైన నిర్ణయాలకు అడుగువేయలేక పోయారు. ఇది ఓ రకంగా సగటు అమెరికన్లను కలచి వేసిందనే చెప్పాలి. అందుకే గతంలో ఎప్పుడూ లేనంతగా అమెరికా గతంలో ఎన్నడూ చూడని విజయాన్ని ట్రంప్ చేజిక్కించుకున్నారు. అందువల్ల ఈ విజయానికి మరింత ప్రాముఖ్యత ఉంది. అమెరికాను బలంగా, సురక్షితంగా, సుసంపన్నంగా చేసేవరకు విశ్రమించబోనని కూడా ట్రంప్ ప్రకటించారు. దేశాన్ని తీర్చిదిద్దే ప్రయత్నంలో, తన కర్తవ్య నిర్వహణలో ప్రజలంతా చేతులు కలపాలని కోరుతున్నట్లుగా కూడా ట్రంప్ ప్రకటించారు. భిన్నమైన సంస్కృతులు నేపథ్యాలున్నవారు ఉమ్మడి లక్ష్యాల కోసం ఏకతాటిపైకి రావడం చరిత్రాత్మకం. ప్రజలకిచ్చిన వాగ్దానాలు పూర్తిచేయడంలో ఏ శక్తీ తనను ఆపజాలదని ట్రంప్ కూడా ధృడంగానే ఉన్నారు. అసలైన అమెరికన్లకు దేశంలో ఉద్యోగ అవకాశాలు దక్కకుండా పోతున్నాయనీ, అమెరికా ఉత్పత్తుల అమ్మకాలకు అన్నిచోట్ల అడ్డంకులు ఎదురవుతున్నాయన్నదే ట్రంప్ నినాదం. తొలిసారి అధ్యక్షుడిగా ఎన్నికైనప్పుడు కూడా ఆయన ఇదే అభిప్రాయంతో ఉన్నారు. ట్రంప్ పదేపదే చెబుతు న్నట్లుగా.. అమెరికా ఎదుర్కొంటున్న ఈ సమస్యకు కారణం నాలుగు దశాబ్దాలుగా ఆ దేశ పాలకులు అనుసరించిన విధానాలేనని చెప్పవచ్చు. అలాగని అమెరికా మీద ఆధారపడ్డ ఇతర దేశాల వారిని చులకన చేయడం కూడా మంచిది కాదు. కోవిడ్ అనంతరం ఐటీ రంగంలో హేమాహేమీలు అనదగిన కంపెనీలు కూడా పోటీలు పడి ఉద్యోగులను తగ్గించుకునే పనిలో పడ్డాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ట్రంప్ ప్రధానంగా మధ్యతరగతి శ్వేత జాతీయులను ఆకర్షించడమే లక్ష్యంగా చేసుకుని రాజకీయాలను మొదలుపెట్టారు. మొదటిదఫా అధ్యక్ష ఎన్నికల్లో పోటీపడేనాటికే ఆ దిశలో అడుగులు వేసి విజయం సాధించారు. శ్వేతజాతి మధ్యతరగతికి ఉద్యోగ అవకాశాలు దక్కకపోవటానికి విదేశాలే కారణమని దుమ్మెత్తిపోశారు. తన ఉత్పత్తులతో అమెరికా మార్కెట్‌ను ముంచెత్తిన చైనాతో మొదలుపెట్టిన రాజకీయయుద్ధంలో అవసరమను కున్న చోట భారత్‌నీ లాగారు. అమెరికా ఉత్పత్తులపై భారత్ విపరీతంగా దిగుమతి సుంకాలు విధిస్తోందని విరుచుకుపడ్డారు. తాజా ఎన్నికల్లో అయితే మంచి జీతాలుండే ఉద్యోగాలన్నిటినీ భారతీయులు కొట్టేస్తున్నారనీ ఆక్షేపించారు. వివిధ రంగాల్లో అమెరికా ఆధిపత్యం తగ్గటానికి, ఉద్యోగాల క్షీణతకు ఇతర దేశాల చర్యలే కారణమన్నట్లుగా ఆయన చేసిన ప్రచారానికి లక్ష్యం శ్వేత జాతీయులను ఆకర్షించడమే. అమెరికా జనాభాలో 60 శాతానికి కాస్త అటుఇటుగా ఉన్న శ్వేతజాతీయులను తనవైపు తిప్పుకోవటంలో మొదటిసారిలాగే రెండోసారి ట్రంప్ విజయం సాధించారు. శ్వేతజాతీయుల ఆధిపత్యానికి ముప్పు ముంచు కొస్తుందనే ఒకరకమైన భయాన్ని, ఆందోళనను కలిగించటంలో ట్రంప్ సఫలీకృతమయ్యారు. ఉద్యోగ భద్రతను, ఉద్యోగ కల్పనను తగినంత ఇవ్వలేని ఆర్థిక వ్యవస్థ అభద్రతా సమాజాన్ని సృష్టిస్తుంది.

కాలం గడుస్తున్న కొద్దీ రాజకీయ నాయకుల్లో మార్పుని చూడటం సహజం. కానీ ట్రంప్‌ని నిశితంగా చూసిన వారెవరూ ఆయన ఆలోచనల్లో మార్పు వచ్చిందని భావించటం లేదు. నియంతలే కాకుండా, ప్రజాస్వామ్య ఎన్నికల ద్వారా అధికారం చేపట్టి నియంతృత్వ పోకడలను ప్రదర్శిస్తున్న నేతలు ట్రంప్ రెండోసారి అధికారం చేపట్టటాన్ని తమకు సానుకూలంగా భావిస్తున్నారు. రష్యా అధినేత పుతిన్ కొంత ఊపిరి పీల్చుకునే అవకాశం ఉంది. రష్యా పెట్టే షరతులకు ఉక్రెయిన్ అంగీకరించేలా చేసి యుద్ధాన్ని విరమింపచేస్తానని ట్రంప్ బహిరంగంగానే ప్రకటించారు. ఇజ్రాయెల్ నేత నెతన్యాహుకు కూడా ట్రంప్ పట్ల వ్యతిరేకత ఉందని చెప్పలేం.

హమాస్ నిర్మూలన పేరుతో గాజాలో సాగుతున్న నరమేధాన్ని ఆపేలా ట్రంప్ తనపై ఒత్తిడి తెస్తారని ఇజ్రాయెల్ పాలకవర్గాలూ భావించటం లేదు. వీటన్నిటికంటే ముఖ్యమైంది వాతావరణ మార్పులపై కార్యాచరణ. అసలు వాతావరణ మార్పులే ప్రమాదకరంగా లేవనీ ప్రమాదకరమని ప్రచారం చేసే వాళ్లవి డొల్ల వాదనేనని ట్రంప్ అనేకసార్లు ఈసడించారు. ప్యారిస్ వాతావరణ ఒప్పందం నుంచి అమెరికా వైదొలుగుతున్నట్లు తాను గతంలో అధ్యక్షుడిగా ఉన్నప్పుడే ప్రకటించారు. పాత వైఖరికే కట్టుబడి ట్రంప్ వ్యవహరిస్తే ప్రపంచానికి వాతావరణపరంగా గడ్డుకాలం తప్పదనే అనుకోవాలి. మొత్తంగా భారత్‌తో ఉన్న సంబంధాల విషయంలో పెద్దగా కఠిన వైఖరిని ప్రదర్శించే అవకాశం ఉండకపోవచ్చు.

## పవన్ కళ్యాణ్‌తో హోంమంత్రి భేటీ

**అమరావతి, నవంబర్ 7 (ఆంధ్రపత్రిక):** హోంమంత్రిపై పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యల అనంతరం ఏపీ రాజకీయాలు వేడెక్కిన క్రమంలో హోంమంత్రి అనిత డిప్యూటి సిఎం పవన్ కళ్యాణత్‌తో భేటీ అయ్యారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హోంమంత్రి అనిత మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఫేక్ పోస్టులపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు, హోం శాఖ తీసుకుంటున్న చర్యలను పవన్ కల్యాణ్‌కు అనిత వివరించారు. చిన్నారులు, మహిళలపై జరుగుతున్న నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఆడబిడ్డలకు అన్యాయం చేసిన వారిని చట్టప్రకారం కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు అనిత తెలిపారు. జన సంక్షేమం, శ్రేయస్సు కోసం ప్రతిక్షణం శ్రమించే ప్రజా ప్రభుత్వం మన కూటమి ప్రభుత్వమని నేతలు చర్చించుకున్నారు. తానూ ఫేక్ పోస్టు బాధితురాలినంటూ అంటూ అనిత పవన్ కల్యాణ్‌తో అన్నారు. తన కూతురు కన్నీరు చూసే తాను ఇటీవల కొన్ని వ్యాఖ్యలు చేశానని పవన్ వెల్లడించారు. ఈ క్రమంలో హోం మంత్రి అనిత ఆసక్తికర పోస్ట్ చేశారు. రాష్ట్ర సచివాలయంలో గురువారం డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కల్యాణ్‌తో మార్యదపూర్వకంగా సమావేశమైనట్లు పేర్కొన్నారు. గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు, హోంశాఖ తీసుకుంటున్న చర్యలను ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. చిన్నారులు, మహిళలపై జరుగుతున్న నేరాల విషయంలో ప్రత్యేకంగా దృష్టి సారించాలని, ఆడబిడ్డలకు అన్యాయం చేసిన వారిని చట్టప్రకారం కఠినంగా శిక్షించేలా గట్టి చర్యలు తీసుకోవాలని పవన్ కల్యాణ్ సూచించారన్నారు. జన సంక్షేమం, శ్రేయస్సు కోసం ప్రతిక్షణం పరిశ్రమించే ప్రజా ప్రభుత్వం తమ కూటమి ప్రభుత్వం అంటూ అనిత పేర్కొన్నారు. ఇటీవల పిఠాపురం పర్యటనలో రాష్ట్రంలో జరుగుతున్న హత్యలు, అత్యాచారాలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో హోం మంత్రి బాధ్యత వహించాలని.. మరింత కఠినంగా వ్యవహరించాలంటూ పవన్ కల్యాణ్ సూచించారు. అయితే.. ఈ వ్యాఖ్యలపై స్పందిచిన హోంమంత్రి అనిత.. దీనిని తాను పాజిటివ్‌గా తీసుకుంటున్నానని చెప్పారు. హోంమంత్రిగా తాను ఫెయిల్ అని పవన్ ఎక్కడా అనలేదని.. పవన్ వ్యాఖ్యలను వక్రీకరిస్తున్నారంటూ ఫైర్ అయ్యారు. ఈ క్రమంలోనే.. పవన్ కల్యాణ్ ఢిల్లీ పర్యటనకు వెళ్లడం.. ఆ తర్వాత కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ అవ్వడం.. వెనువెంటనే.. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, హోంమంత్రి అనిత సమావేశం అవ్వడం ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

## చర్యలు చేపట్టినా కానరాని ఫలితం

(మొదటిపేజీ తరువాయి)

పైనే నమోదవుతోంది. పొరుగు రాష్ట్రాలైన పంజాబ్, హర్యానాల్లో రైతులు తమ పంట వ్యర్థాలను తగలబెడుతుండటంతో రాజధాని ప్రాంతంలో ఈ పరిస్థితి తలెత్తుతోంది. కాలుష్య నియంత్రణకు పాలకులు ఎన్ని చర్యలు చేపట్టినా ఫలితం ఉండటం లేదు. రోజురోజుకూ గాలి నాణ్యత క్షీణిస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. పంట వ్యర్థాలను దహనం చేసే రైతులకు రెట్టింపు జరిమానా విధించేలా నిబంధనలను సవరించింది. రూ.30 వేల వరకూ జరిమానాను పెంచింది. ఈ నిబంధనలు తక్షణమే అమల్లోకి వస్తాయని తెలిపింది. కేంద్ర నిబంధనల ప్రకారం.. రెండు ఎకరాల్లోపు భూమి ఉన్న రైతులకు రూ.5 వేల జరిమానా విధించనున్నారు. రెండు నుంచి ఐదు ఎకరాల మధ్య ఉన్న వారికి రూ.10 వేలు, ఐదెకరాల కంటే ఎక్కువ భూమి ఉన్న రైతులకు రూ.30 వేలు జరిమానా విధించనున్నారు. కాగా, కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం.. ఉదయం 9 గంటలకు ఢిల్లీలో గాలి నాణ్యత 367గా నమోదైంది. ఆనంద్ విహార్, జహంగీర్‌పురి, అశోక్ విహార్, బావన, ముంద్కల్, రోహిని, సోనియా విహార్, వివేక్ విహార్, వాజీపూర్.. ఈ తొమ్మిది ప్రాంతాల్లో గాలి నాణ్యత తీవ్రమైన కేటగిరీలో ఉందని కాలుష్య నియంత్రణ మండలి తెలిపింది. మరోవైపు కాలుష్యం కారణంగా ఢిల్లీ వాసులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. ఓ వైపు వాయు కాలుష్యంతో ఊపిరితీసుకోవడం ఇబ్బందికరంగా మారగా.. మరో వైపు నీటి కాలుష్యంతోనూ సతమతమవుతున్నారు. యమునా నదిలో కాలుష్య స్థాయి విపరీతంగా ఉన్నది.

## క్షీణిస్తోన్న సునీతా విలియమ్స్ ఆరోగ్యం?

(మొదటిపేజీ తరువాయి)

స్పష్టమవుతోంది. ప్రస్తుతం ఈ ఫొటో నెట్టింట వైరల్ అవుతోంది. ఈ విషయమై అమెరికాకు చెందిన శ్వాసకోశ సంబంధిత వ్యాధుల నిపుణులు డాక్టర్ వినయ్ గుప్తా మాట్లాడారు. ఆమె పోషకాహార లోపాన్ని ఎదుర్కొంటున్నారని, అందువల్లే బలహీనంగా కనిపిస్తున్నారని తెలిపారు. వ్యోమగాములు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి రోజుకు కనీసం 2.5 గంటల వ్యాయామం చేయాలని ఆయన సూచించారు. కాగా అంతరిక్షంలో ఎక్కువ సమయం ఉన్నవారికి స్పేస్ ఎనీమియా వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఈ కారణంగా ఎర్రరక్తకణాలు క్షీణిస్తాయి. సాధారణంగా అంతరిక్షంలోకి వెళ్లిన వెంటనే.. శరీరం స్పేస్ ఎనిమీయాకు గురవడం ప్రారంభమవుతుంది. ఎర్ర రక్త కణాల క్షీణత మొదలుకాగానే శరీరంలోని భాగాలకు ఆక్సిజన్ అందడం తగ్గిపోతుంది. దీంతో అలసట, నిస్సత్తువ, శారీరక, మానసిక పనితీరు దెబ్బతినడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. దీర్ఘకాలంలో ఇది హృదయ సమస్యలకు దారి తీసే అవకాశం ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## పెడన నియోజకవర్గంలో విద్యుత్ వెతలు తీరినట్లే : ఎమ్మెల్యే కాగిత



**పెడన, నవంబర్7 (ఆంధ్రపత్రిక):** తోటమూల విద్యుత్ ఉపకేంద్రం నందు 132 కె.వి విద్యుత్ స్విచ్చింగ్ కేంద్రమునకు వర్చువల్ ద్వారా శంకు స్థాపన చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్ర బాబు నాయుడు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ సోషల్ మీడియా లో సైకోలు పెట్టే పోస్టులకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. విచ్చల విడితనంతో మదమెక్కిన ఆంబోతుల్లా తయారయ్యారు. ఆడబిడ్డల కన్నీటి కారకులపై చర్యలు ఎందుకు తీసుకోకూడదు ? ఎవరిని ఎక్కడ పెట్టాలో అక్కడ పెడితే కానీ, ఈ సైకోలు మాట వినరు అని సీఎం హెచ్చరించారు. దుర్మార్గపు ఆలోచనలతో గత ప్రభుత్వం విద్యుత్ ఒప్పందాలు జగన్ రద్దు చేశారు. పీపీఏల రద్దుపై కోర్టులు మొట్టికాయలు వేసినా మారలేదు. వాడని విద్యుత్ కు రూ.9 వేల కోట్లు చెల్లించాల్సి వచ్చింది. 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై రూ.32,166 కోట్ల భారం మోపారు. ఐదేళ్ల విధ్వంసంతో విద్యుత్ రంగానికి రూ.1,29,503 కోట్ల నష్టం వచ్చిం ది. పవన, సౌర విద్యుదుత్పత్తి వినియోగించుకోకపోవడం వల్ల రూ.500 కోట్ల భారం పడింది. సర్ ఛార్జీల రూపేణా ఇష్టానుసారంగా ప్రజలపై భారం మోపారు. విద్యుత్ రంగం ఎన్నడూ లేని అగాధానికి కూరుకు పోయింది. పెడన నియోజకవర్గంలో 132 కె.వి. విద్యుత్ స్విచ్చింగ్ కేంద్రం రావడం పెడన బంటుమిల్లి కృత్తివెన్ను మండలాలలో విద్యుత్ ఓల్టేజ్ సమస్యలకు పరిష్కారం దొరికినట్టేనని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఈకార్యక్రమంలో కాగిత కృష్ణ ప్రసాద్ తో పాటు ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యుడు కొనకళ్ళ నారాయణరావు, కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, మహాకూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు ప్రజలు తదితరులు పాల్గున్నారు.

## ప్రకృతి వ్యవసాయం తోనే మానవాళికి మంచి ఆరోగ్యం

### బాపట్ల జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వాణిశ్రీ



**కొరిశపాడు/ అద్దంకి అక్టోబర్ 7( ఆంధ్రపత్రిక ):** ప్రకృతి వ్యవసాయం తోనే మానవాళికి మంచి ఆరోగ్యం ఉంటుందని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వాణిశ్రీ అన్నారు.గోవాడ లో ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటిస్తూ రసాయనిక ఎరువులు మరియు పురుగు మందులు వాడకుండా దేశవాళీ వరి రకాలను పండిస్తున్న నరిశెట్టి రమేష్ బాబు పొలాలను మండల వ్యవసాయాది, కారి కొత్రపాటి వెంకటకృష్ణ తో కలిసి పరిశీలించారు.రత్న చోడి, జమ్ముతావి,ఇన్నపు సాంబ,చంద్రగండు, కాలా బట్టి,కాలా భట్,కొల్లం,మధు మాలతి వంటి పది రకాల పురాతన దేశీ రకాలను రమేష్ బాబు తన పది ఎకరాల భూమి లో పండిస్తూ పలువురు రైతులకు విత్తనాలను సరఫరా చేయడం వారి ద్వారా కూడా రసాయన ఎరువులు మరియు పురుగు మందులు వాడకుండా పలు రకాల కషాయాలు వాడి పంటలు పండిస్తూ పలువురు కి ఆదర్శం గా నిలుస్తున్నారు.ఘన జీవామృతం,వేప కషాయం, అగ్నాస్త్రం, బ్రహ్మాస్త్రం వంటి కషాయలు తయారీ నీ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ విచ్చలవిడిగా ఎరువులు మరియు పురుగు మందులు వాడకం వలన భూమి ఆరోగ్యం తో పాటు మనుషుల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతోంది అని,ప్రతి ఒక్క రూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించాలని కోరారు. కార్యక్రమం లో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కోకిల వనజా రాణి,పద్మలత, నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## బల్లికురవలో 25% రాయతీపై శనగ విత్తనాలు



**బల్లికురవ, నవంబర్ 7 (ఆంధ్రపత్రిక):** బల్లి కురవ మండలంలోని రైతులకు రబీ సీజనకు సంబంధించి 25% సబ్సిడీపై శనగలు విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి కుమారి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా కుమారి మాట్లాడుతూ.. జేజి 11 రకం ధర రూ.9, 400 కాగా రాయితీపై రూ. 7,050 కి, కాగ్-2 రకం రూ 12,100 కాగా రాయి తీపై రూ.9,075 లకు అందిస్తున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కుమారి అన్నారు

## అక్షరాస్యతతో మహిళలలో చైతన్యం

### ఎంపీడీవో సింగయ్య




**అద్దంకినవంబరు 7(ఆంధ్రపత్రిక):** అక్షరాస్యతతో మహిళలలో చైతన్యం నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉల్లాస్ కార్యక్రమం చేపట్టిందని ఎంపీడీవో బి సింగయ్య అన్నారు గురువారం పట్టణములోని వెలుగు కార్యాలయం నందు వయోజన విద్య డివిజనల్ సూపర్వైజర్ పోతురాజు అధ్యక్షతన ఉల్లాస్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బి సింగయ్య మాట్లాడుతూ చదువు లేని మహిళల లో అక్షరాస్యతపై చైతన్యం నింపేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉల్లాస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయి అని అన్నారు అందుచేత ఎటువంటి లాభా పేక్ష లేకుండా చదువు చెప్పేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చే మహిళలు యువకుల ను వాలంటీర్లుగా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు వారి ద్వారా నిరక్షరాస్యలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ఆర్థిక డిజిటల్ సాంకేతికత క్రియాత్మకత అక్షరాస్యత సాధించేలా ఉండాలని అన్నారు ఫుడ్ ప్రాసీసింగ్ బాపట్ల జిల్లా మేనేజర్ చాట్ల రవీంద్ర బాబు మాట్లాడుతూ స్వయం సహాయ సంఘాలలో అక్షరాస్యత ఉన్నప్పుడే సమాజం వికాసం చెందుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో వయోజన విద్య డివిజనల్ సూపర్ వైజర్ టీ.పోతురాజు సూపర్ వైజర్ బి. ఇందిర సీసీలు బ్రహ్మ య్య శ్రీనివాస్ విజయరాణి యేసయ్య, అకౌంటెంట్ శ్యామల పాల్గొన్నారు.

## మైలవరంలో విద్యుత్ ఉపకేంద్రాన్ని వర్చువల్ గా ప్రారంభించిన సీఎం చంద్రబాబు



### విద్యుత్ ఉపకేంద్రాల నిర్మాణంతో నాణ్యమైన విద్యుత్తు సరఫరా -మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు

**మైలవరం, నవంబర్ 7:(ఆంధ్రపత్రిక):** మైలవరం పట్టణ ప్రాంత విద్యుత్తు వినియోగదారులకు నిరంతరం అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్తు అందించాలనే ప్రధాన లక్ష్యంతో విద్యుత్ ఉపకేంద్రాన్ని నిర్మించినట్లు మైల వరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. మైల వరంలో నిర్మించిన 132/33 కె.వి. విద్యుత్ ఉప కేంద్రాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గురువారం తాళ్లాయపాలెం నుంచి వర్చువల్ గా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఇంచార్జి కలెక్టర్ నిధి మీనా, మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు, ట్రాన్స్ కో అధికారులు పాల్గొన్నారు. మైల వరంలో నిర్మించిన 132-33 కె.వి విద్యుత్తు ఉప కేంద్రాన్ని 2018లో తెలు గుదేశం ప్రభుత్వ హయాంలోనే రూ.25 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణ పనులు ప్రారంభిం చారు. 2019 ఎన్నికలకు ముందే దాదాపు 80 శాతం పనులు పూర్తి కాగా, గత ప్రభుత్వం మిగిలిన పనులు పూర్తి చేయలేదు. తిరిగి ఎన్డీఏ మహాకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సబ్ స్టేషన్ పనులను పూర్తి చేశారు. దీనివల్ల మైలవరం, జి.కొండూరు మండలాల్లో 2 లక్షల మంది లబ్ధిదారుల కు ప్రయోజనం చేకూరుతుంది. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ మైలవరం పరిసర ప్రాంతాల ప్రజల అవసరాలకు అనుగుణంగా ముందుచూపుతో ఇక్కడ సబ్ స్టేషన్ నిర్మాణాన్ని చేపట్టినట్లు వెల్లడించారు. విద్యుత్ ఉపకేంద్రం ఏర్పాటుతో లో-ఓల్టేజీ, బ్రేక్ డౌన్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహనరావు (గాంధీ), బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి నూతులపాటి బాల కోటేశ్వరరావు , ట్రాన్స్ కో అధికారులు, ఎన్డీఏ మహాకూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమ కార్పొరేటర్లతో ఎమ్మెల్యే సుజనా చౌదరి సమావేశం



**విజయవాడ పశ్చిమ, నవంబర్ 7, (ఆంధ్రపత్రిక) :** ప్రజాప్రతినిధులు చిత్తశుద్ధితో పనిచేసి పశ్చిమ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజవర్గంగా తీర్చిదిద్దాలని ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరి అన్నారు. గురువారం తాడిగడప లోని తమ కార్యాలయంలో ఎన్డీఏ కూటమి కార్పొరేటర్లతో ఎమ్మెల్యే సుజనా చౌదరి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు డివిజన్లలో పర్యటించి సమస్యలను పరిష్కరించాలన్నారు.

ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు నిరంతరం కృషి చేయాలని తెలిపారు. పశ్చిమ లోని సమస్య లను తన దృష్టికి తీసుకు రావాలని పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే సుజనా చౌదరి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఉమ్మడి చంటి, బుల్లా విజయ్, గుడివాడ నరేంద్ర రాఘవ, హర్షద్, అప్పాజీ రావు, మైలవరపు రత్నకుమారి, అత్తులూరి ఆదిలక్ష్మి, మైలవరపు మాధురి లావణ్య, కూటమినేతలు మైలవరపు దుర్గారావు, పైలా సురేష్, మైలవరపు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జోగి రమేష్ గొంగళిపురుగు లాంటి వ్యక్తి, జోగి రమేష్ గురించి మాట్లాడి మన స్థాయి తగ్గించుకున్నట్లే

### మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు




**మైలవరం, నవంబర్ 7:(ఆంధ్రపత్రిక):** సీఎం చంద్రబాబునాయుడు మైల వరం విద్యుత్ సబ్ స్టేషన్ వర్చువల్‌గా ప్రారంభించిన కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాజీ మంత్రి వైఎస్ ఆర్సిపి మైలవరం నియోజకవర్గ ఇన్చార్జి జోగి రమేష్ పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. జోగి రమేష్ 2019లో సీటు త్యాగం చేశారో, సీటు అమ్ముకుని పెడన వెళ్ళారో మైలవరం నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసునన్నారు. ఈ త్యాగయ్య కోసం పెడన సీటు త్యాగం చేసిన వ్యక్తికి ఏం చేశారనీ ప్రశ్నించారు. జోగి రమేష్ అనే వ్యక్తి గొంగళిపురుగు లాంటి వ్యక్తి, జోగి రమేష్ గురించి మాట్లాడితే మన స్థాయి తగ్గించుకున్నట్లేనన్నారు.చెడ్డీలు వేసుకున్న దగ్గర నుండి మైలవరంలో తిరిగిన జోగి రమేష్ మంత్రి పదవి వెలగబెట్టి నియోజకవర్గ ప్రజలకు ఏం చేశారనీ ప్రశ్నించారు. సభ్యత గురించి ఈ రాష్ట్రంలో ప్రజలు జోగి నుండి నేర్చుకోవాల్సింది ఏదీ లేదన్నారు.వయస్సులో నాకంటే చిన్న వ్యక్తి అయినా జగన్మోహన్ రెడ్డి గారిని నేను ఎప్పుడూ గారు అనే సంభోదించాను, వయసులో పెద్ద అయిన చంద్రబాబు నాయుడు ని ఏనాడు జోగి గౌరవించి మాట్లాడలేదనీ గుర్తు చేశారు.ఇదే జోగి రమేష్ వైసీపీలో చేరక ముందు 'జగన్మోహన్ రెడ్డి లాంటి కొడుకుని ఎలా కన్నావమ్మా విజయమ్మ' అని విజయమ్మని అడిగిన వ్యక్తి అనే సంగతి ప్రజలందరికీ తెలుసన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జోగి రమేష్ కి గతంలో మంత్రి పదవి ఇవ్వక ముందు, 2024 ఎన్నికల్లో నిధులు తక్కువ ఇచ్చారని జగన్మోహన్ రెడ్డి గురించి ఏం దూషించారో తెలుసన్నారు. గత నాలుగు నెలలుగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చుట్టూ తిరిగి జనసేనలో చేరేందుకు ప్రయత్నించి విఫలమైన వ్యక్తి జోగి రమేష్ అని అన్నారు. గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి విధానాలను వ్యతిరేకించి జోగి రమేష్ వల్ల పార్టీ మారిన వ్యక్తిని నేను, మైలవరం నియోజకవర్గ చరిత్రలో అత్యంత భారీ మెజారిటీతో నేను గెలిస్తే, భారీ మెజారిటీతో పెనమలూరులో ఓటమి చెందిన వ్యక్తి జోగి రమేష్ అని ఎద్దేవా చేశారు. జగన్మోహన్ రెడ్డి అతి మంచి వాడ ని కితాబు ఇస్తున్న జోగి రమేష్ లాంటి నయవంచకుల మాట వినే 151 నుండి 11 సీట్ల దుస్థితికి పడిపోయారన్నారు. మైలవరం నియోజకవర్గంలో బూడిద రవాణాకు, ఇతరత్రా పనులకు కౌంటర్లు పెట్టి అమ్ముకున్న వ్యక్తి జోగి రమేష్ అని అన్నారు. 2018,19 కి ముందు జోగి వాహనాలు ఎన్నో, నివసించిన ఇల్లు ఏదో, ఇప్పుడు నివసిస్తున్న ఇల్లు ఎక్కడినుంచి వచ్చిన సొమ్ముతో కట్టాడో ఇప్పుడు జిల్లాలోనే అత్యంత ధనికుడిగా జోగి ఎలా మారారో ప్రజలు చూస్తున్నారన్నారు. సొంత బాబాయి దగ్గర, సామాన్య కుటుంబానికి చెందిన సాటి కులస్థుడి దగ్గర కూడా కమీషన్లకు కక్కుర్తి పడిన ఘనుడు జోగి రమేష్, దీనిగురించి ఆధారాలతో సహా నిరూపణకు నేను సిద్దంగా ఉన్నానన్నారు. అమరావతి నిర్ణయం తప్పని జగన్మోహన్ రెడ్డి స్వగృహంలో నిలబడి చెప్పిన వ్యక్తిని నేనేనన్నారు. ఇటీవల వరదల్లో ప్రజలు విలవిలలాడుతుంటే వీసమెత్తు మానవీయ సాయానికి కూడా ముందుకు రాని వ్యక్తి జోగి రమేష్ అని ఆరోపించారు. జోగి రమేష్ అనే వ్యక్తి భవిష్యత్ లో శాసనసభలో అడుగుపెట్టడం అనేది శాశ్వతంగా జరగదన్నారు. జోగి కుమారుడు కేసుల్లో ఇరుక్కోవడానికి కారణం జోగి చేసిన పనులేనని, చట్ట విరుద్ధంగా, అక్రమంగా భూములను కుమారుడికి అంటగట్టారన్నారు. అరిచే కుక్క కరవదు, కరిచే కుక్క అరవదు అనేది ప్రజలకు తెలుసు అన్నారు. జగన్మోహన్ రెడ్డి జోగి రమేష్ లాంటి వ్యక్తిని నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించారు. రాబోయే 10రోజుల్లోనే మైలవరం నియోజకవర్గంలో వైసీపీ శ్రేణుల నుండి ఎటువంటి నిరసనలు వ్యక్తమవుతాయో అందరూ చూస్తారన్నారు. తన మర్యాద, గౌరవం కాపాడుకోవాలంటే అది జోగి రమేష్ చేతిలోనే ఉందన్నారు. తాము ప్రజాస్వామ్య బద్దంగా మిన్నకున్నాము, గీత దాటి దిగజారి ప్రవర్తిస్తే సహించేది లేదని వసంత కృష్ణ ప్రసాద్ హెచ్చరించారు.

## విజయసాయిరెడ్డిపై బుద్దా వెంకన్న ఫైర్



**విజయవాడ పశ్చిమ, నవంబర్ 7, (ఆంధ్రపత్రిక) :** వైసీపీ నేత విజయసాయిరెడ్డి పై టీడీపీ నేత బుద్దా వెంకన్న ఫైర్ అయ్యారు. గురువారం విజయవాడ వన్‌టౌన్‌లోని తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతు విజయసాయిరెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పిస్తూ జగన్ కు పాఠాలు నేర్పే ఆర్థిక నేరస్తుడు విజయసాయి వల్ల వైసీపీ రెండు సీట్లకే పరిమితం అయ్యిందని ధ్వజమెత్తారు. శాంతి వ్యవహారంలో ప్రెస్టేషన్ లో ఉన్నాడని మేమూ వదిలేశామని, ఇటీవల మళ్లీ తెగ వాగుతున్నాడని అన్నారు. మీడియాను ఆడిపోసుకుంటున్న ఆర్థిక నేరస్తుడుగా ఉన్న ఎ2 కి ఇంతకంటే మంచి పద్దతులు ఏమి తెలుస్తాయని విమర్శించారు.

మంద కృష్ణమాదిగ చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి ఎక్స్ లో పోస్టు పెట్టాడని, కూటమిలో చిచ్చు పెట్టాలని వైసీపీ నేతలు తెగ తాపత్రయ పడుతున్నారని వెంకన్న అన్నారు. బాలయ్య షో లో కూడా చంద్రబాబు తనకు పవన్‌పై ఉన్న అభిమానం ఎంతో చెప్పారన్న విషయాన్ని వైసీపీ నాయకులు గుర్తుంచుకోవాలన్నారు. గతంలో షర్మిల తన కొడుకు పెళ్లికి చంద్రబాబుకు ఆహ్వానపత్రిక ఇవ్వడానికి వెళితే పసుపు చీర కట్టుకుని వెళ్లిందని విజయసాయిరెడ్డి వాగాడని ఆగ్రహం వ్యక్తంచేసారు. మేము అధికారం ఉన్నా లేకున్నా ప్రజల పక్షానే ఉంటామని చంద్రబాబుతోనే నడుస్తామని వెంకన్న స్పష్టంచేసారు. చంద్రబాబు పై ఇష్టం వచ్చినట్లు పోస్టులు పెడుతున్న విజయసాయిరెడ్డికి సిగ్గు, శరం ఉందా అంటూ ప్రశ్నించారు. తాను చంద్రబాబుకు విధేయుడినని, పార్టీ కోసం పని చేస్తానని, నాకు వ్యక్తిగత ఎజెండాలు లేవు చంద్రబాబు ఎజెండానే నా ఎజెండా అంటూ వెంకన్న వివరించారు.

సమావేశంలో తెలుగుదేశం నాయకులు కామా దేవరాజు, కొట్టేటి హనుమంతరావు, ఉమ్మడి చంటి, చిన సుబ్బయ్య, గణపా రాము, సురభి బాలు, పత్తి నాగేశ్వరరావు, పేరాబత్తుల రమణ, కొనికి కొండయ్య, ఈగల సాంబశివరావు, కుప్పుల గంగాధరరెడ్డి, పేరం సత్యనారాయణ, రాయన రాజా, తెలుగుదేశం మహిళా నాయకురాళ్లు తుపాకుల రమణమ్మ, పితాని పద్మ, వల్లభనేని ప్రసన్నలక్ష్మి, యర్రంశెట్టి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఈ రోడ్డుపై ప్రయాణం జరబద్రం

### ఎ. కొండూరు అడ్డ రోడ్డు నుండి విస్సన్నపేట వెళ్లే రోడ్డు పనులను వెంటనే చేపట్టాలని కోరుతూ గిరిజనుల నిరసన కార్యక్రమం



**ఎ. కొండూరు, నవంబర్ 7 (ఆంధ్రపత్రిక):** ఎ. కొండూరు అడ్డరోడ్డు నుండి విస్సన్నపేట వెళ్లే రోడ్డును బాగు చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం గిరిజనులు విస్సన్నపేట వెళ్లే గుంటల రోడ్డు వద్ద నిరసన. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరావు పాల్గొని మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలనుండి ఈరోడ్డు పై పెద్ద పెద్ద గుంటలు ఏర్పడి ప్రయాణం చేయాలంటే నరక యాతనగా మారిందని, కుమ్మరి కుంట వంతెన కూలి పోయిఈ రోడ్డు నరకానికి దారి అన్నట్లుగా ఉందని అన్నారు. గత ప్రభుత్వంలో ఈ రోడ్డు మరమ్మత్తు పనులు చేయించడంలోనిర్లక్ష్యం చేసిందని. ఈ ప్రభుత్వం వచ్చి 4 నెలలు గడిచినాఈ రోడ్డు బాగు చేయాలనే ప్రస్తావనే రావడం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేసారు. ఎస్ఎఫ్ఐ నాయకులు కుమార్ నాయక్ మాట్లాడుతూ ఈ రోడ్డుపై అనునిత్యం ప్రయాణం చేసేది ఎక్కువ శాతం గిరిజనులు, ప్రతి రోజు కంభంపాడు ఇతర గ్రామాలకు వెళ్లాలంటే గోతుల వలన ఆటోలు కాని ఇతర వాహనాలు తిరిగే పరిస్థితిలేదని ఈ రోడ్డు పై ప్రయాణం చేయాలంటే ప్రజలు పలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. భూక్యా.నాగరాజు మాట్లాడుతూ గుంటల రోడ్డుపై ప్రయాణిం చే ద్విచక్ర వాహన చోదకులు తరచూ ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్నారని పేర్కొన్నారు. గత 3 రోజుల క్రితం భూక్యా పటేల్ అనే యువకుడు ద్విచక్ర వాహనం నడుపుతూ గుంటలో పడి మృతి చెందాడన్నారు.పటేల్ కుటుంబాన్ని ఎక్స్ గ్రేషియా ఇచ్చి ఆదు కోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మత్రియా తండా సర్పంచ్.భూక్యా ఝాన్సీ, ఎం.నాగేశ్వరావు, కోటి, భరోతు కేవలా, వెంకటేశ్వరావు, మరియు కొండూరు తండా, చైతన్య నగర్ తండా గిరిజనులు, మహిళలు పాల్గొన్నారు.

## రెండవ పంటకు అనుమతినివ్వాలి

### రైతు సంఘం నాయకుల డిమాండ్



**కృత్తివెన్ను, నవంబర్ 7 (ఆంధ్రపత్రిక) :** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో కృత్తివెన్ను మండలంలో గురువారం నాడు పర్యటించారు. ఈ సందర్భంగా మండలానికి సంబంధించిన రైతులు అందరూ ముక్తకంఠంతో ఈ సంవత్సరం దాళ్వా వరిసాగుకు ప్రభుత్వం వెంటనే అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు, గత నాలుగు సంవత్సరాల నుండి బంటుమిల్లి మెయిన్ కాలువ పరిధిలో దాళ్వాపంటకు అనుమతులు లేకపోవడం వలన రైతులు ,కౌలు రైతులు అపరాల పంట సాగు చేయటం జరిగింది , 90 శాతం పైగా పంటకు అయిన ఖర్చులు, విత్తనాలు ఖర్చులు కూడా రాలేదని వాపోయారు. ఈ బంటుమిల్లి మెయిన్ కాల్వ పరిధి పూర్తిగ సముద్ర తీర ప్రాంతం అగుట వలన ఉప్పు శాతం ఎక్కువగా పెరిగి పంటల దిగుబడులు తగ్గిపోవడమే కాకుండా కొన్ని ప్రాంతాల్లో కొబ్బరి చెట్లు కూడా దెబ్బతిని చనిపోయాయని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతం వరి పంట తప్ప, ఇతర ఏ పంటలు పండవని , ప్రభుత్వం , కృష్ణా జిల్లా కలెక్టర్ , పెడన నియోజకవర్గం శాసనసభ్యుడు కాగిత కృష్ణప్రసాద్ ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రివర్యులు స్పందించి , ఇప్పటికే చాలా ఆలస్యం అయ్యింది,వెంటనే బంటుమిల్లి మెయిన్ కాలువ పరిధిలో దాల్వా వరిసాగు పంటకు అనుమతి ఇవ్వాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కృష్ణా జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, కృత్తివెన్ను మండల రైతు సంఘం నాయకులు పుప్పాల నరసింహారావు, రైతులు బొండాడ సీతారామయ్య, పుప్పాల రాధాకృష్ణ,తోటకృష్ణ,అర్జంపూడి పాండురంగారావు, నాగరాజు, కేతినేని సత్యనారాయణ, విన్నకోట సుబ్రహ్మణ్యం, అర్జంపూడి సూరిబాబు, గంధం సుబ్బారావు,పోకల రాంబాబు, ఏడు కొండలు పాల్గొన్నారు.

## ఘనంగా సర్ సివి రామన్ జయంతి వేడుకలు



**కృత్తివెన్ను, నవంబర్ 7 (ఆంధ్రపత్రిక):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లె పాలెం నందు సర్ సీవి రామన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా ఆయన చిత్ర పటానికి హెచ్ఎం యేసుపాదం, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొప్పినీడి సూర్య ప్రకాష్ పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైన్సే నా మతం,జీవితాంతం దాన్నే ఆరాధిస్తానని చెప్పిన విజ్ఞాన ఖని అని,1928 ఫిబ్రవరి 28 న 'రామన్ ఎఫెక్ట్ 'ను ఆవిష్కరించడం జరిగిందని,ఈ పరిశోధనను అభినందిస్తూ బ్రిటిష్ ప్రభుత్వం ఈయనను 'నైట్ హుడ్ ' బిరుదుతో సత్కరించింది అని అన్నారు.రామన్ ఎఫెక్టు అసా మాన్య మైనదని,1930 లో క్ "నోబుల్ బహుమతి "ఆయనను వరించిందని,అందువల్ల ఫిబ్రవరి 28 న జాతీయ సైన్సుదినోత్సవం గా జరుపుకుంటున్నామని ,ఈయనకు లభించిన పురస్కారాల్లో 1954 లో "భారత రత్న " ఒకటని అన్నారు.ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్, యేసు బాబు, జె రాజ్య లక్ష్మి, మురళీ కృష్ణ, జి రాజ్య లక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

## 10న తుమ్మలపల్లి కళాక్షేత్రంలో భగవాన్ ధన్వంతరి జయంతి ఉత్సవం

**విజయవాడ పశ్చిమ, నవంబర్ 7, (ఆంధ్రపత్రిక) :**కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల నాయి బ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో నవంబర్ 10వ తేదీన తుమ్మల పల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో భగవాన్ ధన్వంతరి జయంతి ఉత్సవం నిర్వహిస్తున్నట్లు ఉత్సవకమిటీ నాయకులు వణుకూరు సురేష్ , అవనిగడ్డ ఆంజనేయులు గురు వారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీనియర్ ఐఏఎస్ అధికారి బి రామారావు అధ్యక్షతన జరిగే ఈ ఉత్సవంలో రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారథి , కొల్లు రవీంద్ర , ఎస్ .సవిత లతోపాటుగా ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొంటారని వారు తెలిపారు . అంతేకాకుండా పూర్వపు కృష్ణాజిల్లా శాసన సభ్యులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొంటారని వారు వివరించారు . భారతీయ వైద్యానికి మూలపురుషుడైన భగవన్ ధన్వంతరి జయంతిని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని, ఇదే తరహాలో రాష్ట్ర ప్రభుత్వం కూడా నిర్వహించాలని తాము ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలందరూ హాజరుకావాలని వారు విజ్ఞప్తి చేశారు .

# అభివృద్ధిపనులపై ఎమ్మెల్యే సుజనా సమీక్ష



**విజయవాడ పశ్చిమ, నవంబర్ 7, (ఆంధ్రపత్రిక) :** పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని పలు అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) తాడిగడప లోని తమ కార్యాలయంలో గురువారం సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ, ఇంజనీరింగ్ పట్టణ ప్రణాళిక, తాగునీటి సరఫరా, ఆరోగ్యశాఖ తదితర విభాగాల సంబంధిత అధికారులతో చర్చించారు. పశ్చిమ నియోజకవర్గంలోని ప్రధాన రహదారులు, అంతర్గత రహదారులు, డ్రైనేజీలు, పార్కులు, రహదారుల విస్తరణ, కొండ ప్రాంతాలలో చేయవలసిన అభివృద్ధి, సంక్షేమం పై సమీక్షించి తగు ఆదేశాలు జారీ చేశారు. రెవెన్యూ అధికారులతో పన్నుల వసూలు మరియు ఇంటింటి సర్వే ద్వారా పూర్తి చేయవలసిన పనులు గురించి చర్చించారు.

తాగునీటి సరఫరా, డ్రైనేజీల నిర్వహణ, పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రతిరోజు రహదారులు, మురుగు కాలువలను శుభ్రంగా ఉంచాలని ఆయా విభాగాల అధికారులతో ఎమ్మెల్యే సుజనా చౌదరి సమీక్షించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సురేష్, సిటీ ప్లానర్ ప్రసాద్, జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, అసిస్టెంట్ కమిషనర్ హెలెన్ , ఈయి వెంకటేశ్వర రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# 44వ డివిజన్‌లో టిడిపి సభ్యత్వ నమోదు

## కార్యక్రమంలో పాల్గొన్న బుద్ధాకు సత్కారం



**విజయవాడ పశ్చిమ, నవంబర్ 7, (ఆంధ్రపత్రిక) :** స్థానిక 44వ డివిజన్ తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం చెరువు సెంటర్ లో 44వ డివిజన్ అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగింది. గురువారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్ధా వెంకన్న,తెలుగుదేశం పార్టీ స్థానిక 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి పాల్గొని సభ్యత నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మైలవరపు దుర్గారావు , క్లస్టర్ ఇంచార్జ్ బడుగు గణేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ సింగ్, వెణతురుమిల్లి శ్రీనివాస్, చౌద శ్రీనివాస్ , శంకర్ శాస్త్రి ,గుంజ ఏడుకొండలు, అడపాక రామారావు, టిడిపి 40 వ డివిజన్ అధ్యక్షులు చిన్న సుబ్బయ్య , 52 వ డివిజన్ అధ్యక్షులు ఈగల సాంబశివరావు,50వ డివిజన్ అధ్యక్షులు కుప్పల గంగాధర్ రెడ్డి, 39వ డివిజన్ అధ్యక్షులు రేగళ్ల లక్ష్మణరావు, సురభి బాలు, 44వ డివిజన్ తెలుగుదేశం పార్టీ కమిటీ సభ్యులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుద్దా వెంకన్నను సత్కరించారు.

# పేదలకు అండదండగా టిడిపి జెండా

## 48వ డివిజన్ టిడిపి అధ్యక్షులు పేరాబత్తుల రమణ



**విజయవాడ పశ్చిమ, నవంబర్ 7, (ఆంధ్రపత్రిక) :** పేదలకు అండదండగా తెలుగుదేశం జెండా ఉందని, తెలుగుదేశం సభ్యత్వాన్ని బడుగు బలహీన వర్గాల ప్రజలు ఇష్టంగా తీసుకుంటున్నారని 48వ డివిజన్ తెలుగుదేశం అధ్యక్షులు పేరాబత్తుల రమణ చెప్పారు. గురువారం చిట్టినగర్ సెంటర్‌లో తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రమణ ప్రారంభించారు. ఈ సందర్భంగా పేరాబత్తుల రమణ మాట్లాడుతూ తమ 48వ డివిజన్లో ఇప్పటి వరకు 1180 టిడిపి సభ్యత్వాలను నమోదు చేయించడం జరిగిందన్నారు. అలాగే పెద్ద సంఖ్యలో ఎమ్మెల్సీ ఎన్నికల పట్టభద్ర ఓటర్ల నమోదు కూడా నిర్వహించామని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశానుసారం విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ చిన్ని మార్గదర్శకత్వంలో, తెలుగుదేశం నాయకులు బుద్ధ వెంకన్న, ఎంఎస్. బేగ్ నాయకత్వాన తాము భారీగా తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. 48వ డివిజన్ ముఖ్యంగా కొండ ప్రాంతమని, బడుగు బలహీన, అల్పాదాయ వర్గాలకు చెందిన ప్రజలు ఎక్కువగా ఉండే ప్రాంతమని రమణ చెప్పారు. టిడిపి సభ్యత్వం విషయమై తాము డివిజన్లో ఆటోల ద్వారా మైక్ ప్రచారం ద్వారా నిర్వహించడంతో పాటు డివిజన్లోని పలు ప్రాంతాల్లో తాము సభ్యత్వ నమోదు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు . ఇంటింటి ప్రచారం చేయడంతో పెద్ద ఎత్తున ప్రజలు త్వరలో వచ్చి టిడిపి సభ్యత్వాన్ని తీసుకుంటున్నారని ఆయన వివరించారు. 48వ డివిజన్‌లోని చిట్టి నగర్ సెంటర్, ఈద్గా మహల్ వెనుక ప్రాంతం, సొరంగం వద్ద, తమ్మిన కనకమ్మ వీధి, ఆంజనేయ వాగు సెంటర్, బ్రహ్మంగారి మఠం ట్యాంకు వద్ద ,రాయప్పరాజు వీధి, తదితర ప్రాంతాల్లో టెంట్లు వేసి తెలుగుదేశం సభ్యత్వాన్ని నమోదు చేయడం జరిగిందన్నారు. కాగా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ఉప్పాడి రాము, పిల్లా వెంకన్న, భోగవల్లి నాగబాబు, ముచ్చుపల్లి శ్రీను, ఎస్.కె నాగూర్, ఎస్కే .ఖాజా ,రాయన రాజా , పేరాబత్తుల వీరకుమార్, బర్ల రామారావు, చిన్న తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల పట్ల అప్రమత్తత చాలా అవసరం



**నూజివీడు,నవంబర్ 7(ఆంధ్రపత్రిక ):** శిశు రక్షణ దినోత్సవం సందర్భంగా అజరయ్య పేట లో ఉన్న అంగన్వాడీ స్కూల్ లో గురువారం న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కే. హరిబాబు పాల్గొన్నారు. బార్ సెక్రటరీ ఎం. మధు రవి శంకర్ మరియు సీడీపీఓ అంగన్వాడీ టీచర్స్, చిన్న పిల్లల తల్లులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన ఆహారం మరియు జాగ్రత్తలు, పిల్లలు పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు.

# మౌలానా గొప్ప సంఘసంస్కర్త, విద్యావేత్త

## మంత్రి రవీంద్ర



**మచిలీపట్నం, నవంబర్ 7 (ఆంధ్రపత్రిక):** కృష్ణాజిల్లా నూతన డిఈఓ గా ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టిన పీవీజే రామారావు రాష్ట్ర గనులు మైనింగ్ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా డిఈఓ రామారావు ఈనెల 11వ తేదీ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినోత్సవాన్ని, జాతీయ విద్యా దినోత్సవం గా నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో నిర్వహిస్తున్నట్లుగా తెలియజేశారు. కార్యక్రమానికి విచ్చేయాలని, విలువైన సందేశాన్ని అందించాలని మంత్రి రవీంద్రను, డిఇఓ ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి రవీంద్ర మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని వీరు నవంబర్ 11, 1888లో మక్కాలో జన్మించారని, ఫిబ్రవరి 22 1958 లో ఢిల్లీలో స్వర్గస్తు లయ్యారని తెలిపారు. భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన ఘనత మౌలానా అబుల్ కలాం ఆజాద్ కి దక్కిందన్నారు. వీరి అసలు పేరు మొహియుద్దీన్ అహ్మద్ అని, అబుల్ కలాం వీరి బిరుదు అని, ఆజాద్ కలం పేరని తెలిపారు. విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చిన ప్రముఖ వ్యక్తిగా అబుల్ కలాం పేరు స్మరిస్తామని, అందువల్లే ప్రతి సంవత్సరం నవంబర్ 11న జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపుకుంటామని అన్నారు. జాతీయ ఉద్యమంలో పాల్గొని, ప్రముఖ జాతీయ నాయకుడిగా ఎదిగిన భారతీయ పండితుడు ఆజాద్ అన్నారు. వీరు పాత్రికేయులు గా కూడా పనిచేసారని తెలిపారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ వంటి స్వాతంత్ర సమరయోధుడిని స్మరించుకోవడం తన పూర్వజన్మ సుకృతమని రవీంద్ర అన్నారు.నవంబర్ 11 జాతీయ విద్యా దినోత్సవాన్ని కృష్ణా జిల్లాలో ఘనంగా నిర్వహించాలని, డీఈవో రామా రావును ఆదేశించారు. మంత్రి నారా లోకేష్ విద్యారంగంపై ప్రత్యేక దృష్టి పెట్టి వినూత్న సంస్కరణలు తీసుకువస్తున్నారని, కృష్ణాజిల్లాను విద్యా రంగం లో ప్రథమ స్థానంలో నిలిపేలా , పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించేలాగా కృషి చేయాలని డీఈఓ రామారావుకు మంత్రి రవీంద్ర సూచించారు. డివైఈవో శేఖర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతతోనే మంచి ఆరోగ్యం



**మచిలీపట్నం నవంబర్ 7 (ఆంధ్రపత్రిక):** నగర కార్పొరేషన్ 45వ డివిజన్ సబ్ జైలు ప్రాంగణంలో మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశాల మేరకు బంగరు బందరు కార్యక్రమంలో భాగంగా 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, సబ్ జైలు సూపర్‌డెంట్ లు సబ్ జైలు వద్దగల పిచ్చి మొక్కలను తొలగించి, డివిజన్ మున్సిపల్ సిబ్బంది సహకారంతో జెసిబి తో మట్టిదిబ్బలను ఎత్తించి, జైలు చుట్టూ క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి సబ్ జైలు సూపరిండెంట్ పి. రమేష్ మాట్లాడుతూమన పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపగలమన్నారు.బంగరు బందరు కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై మన పరిసరాలను మనమే శుభ్రంగా ఉంచుకుని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన జీవన విధానం కోసం కృషి చేయాలని పి. వి. ఫణి కుమార్ అన్నారు.

మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశాల మేరకు 45వ డివిజన్ లో ప్రతినిత్యం శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ నిర్వహించడం జరుగుతోందన్నారు.బంగరు బందరు కార్యక్రమంలో భాగంగా సబ్ జైలు సూపరింటిండెంట్ రమేష్ సూచనల మేరకు, మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశానుసారం సబ్ జైలు ప్రాంగణంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. 45వ డివిజన్ ను పరిశుభ్రమైన సుందర డివిజన్‌గా తీర్చిదిద్దుతామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది, సబ్ జైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాగులూరు ఆటో ప్రమాద బాధితులకు మెరుగైన వైద్య సహాయం అందించండి

## వైద్యాధికారులకు మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశం





**నూజివీడు, నవంబర్, 7 (ఆంధ్రపత్రిక ):** నాగులూరు ఆటో ప్రమాద బాధితులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశించారు. ప్రమాద విషయాలలోకి వెళితే నూజివీడు మండలం అన్నవరం నుండి రెడ్డిగూడెం సమీపంలోని నాగులూరు లో వ్యవసాయ పనులకు 9 మంది కూలీలతో గురువారం ఆటో బయలుదేరింది. సిద్ధార్థ నగర్ గ్రామం రాగానే టైరు పంచరై ఆటో బోల్తా పడింది. ప్రమాదంలో నాగ మల్లేశ్వరి (50) రమణమ్మ (50), రజిని (43), రాజ్యలక్ష్మి (38), శ్రీదేవి (35), వెంకట రత్నమ్మ (60) లు గాయాల పాలయ్యారు. నూజివీడు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు చికిత్స అందించారు. వీరిలో నాగమల్లేశ్వరి, వెంకటరత్నం లను మెరుగైన చికిత్స కోసం విజయవాడకు రిఫర్ చేశారు. ఈ సంఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఈ సంఘటన గురించి తెలుసుకున్న వెంటనే మంత్రి కొలుసు.పార్ధ సారధి స్పందించి, భాదితు లకు ఆరోగ్య పరిస్థితిపై ఫోన్ ద్వారా నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. నూజివీడులో బాధితులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించి, తనకు తెలియజేయాలని నూజివీడులో తన క్యాంపు కార్యాలయంలోని సిబ్బందిని మంత్రి ఆదేశించారు.

విజయవాడ ఆసుపత్రికి పంపించిన భాదితుల ఆరోగ్య పరిస్థితి పై విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ కి ఫోన్ చేసి వాకబు చేశారు. బాధితులకు మెరుగైన వైద్య సదుపాయం అందించాలని, బాధితుల ఆరోగ్య పరిస్థితిని తనకు ఎప్పటికప్పుడు తెలియజేస్తూ ఉండాలని మంత్రి పార్ధ సారధి ఆసుపత్రి సూపరింటెండెంట్ ను ఆదేశించారు.

# మహిళా ఉద్యోగులపై లైంగిక వేధింపులపై చర్యలు



**నూజివీడు, నవంబర్, 7 (ఆంధ్రపత్రిక ):** ఆసుపత్రిలలోని మహిళా ఉద్యోగినులపై లైంగిక వేధింపులు జరగకుండా వారి రక్షణకు ఆసుపత్రి వర్గాలు పటిష్టమైన రక్షణ చర్యలు తీసుకోవాలని ఏలూరు జిల్లా పోలీసు ఏఆర్ డిఎస్పీ వి.జి. శ్రీహరి చెప్పారు. ఆసుపత్రులలో మహిళా డాక్టర్లు, ఆరోగ్య సంరక్షణ సహాయకులు, కార్మికుల రక్షణ పరిశీలనకై నియమించిన కమిటీ సభ్యులు గురువారం స్థానిక గిఫర్డ్ మెమోరియల్ ఆసుపత్రిలో మహిళా డాక్టర్లు, వైద్య సిబ్బందికి ఏర్పాటుచేసిన భద్రతా చర్యలపై భద్రతా ఆడిట్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని సిసి కెమెరాలు, సిసి కెమెరాలు పర్యవేక్షణ కేంద్రం, మహిళా వైద్యులు, మహిళా సిబ్బంది విశ్రాంతి ప్రదేశాలు, ఆ ప్రాంతంలో రక్షణ చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్పీ శ్రీహరి మాట్లాడుతూ కోల్‌కతాలోని ఒక ఆసుపత్రిలో మహిళా వైద్యురాలిపై ఇటీవల జరిగిన లైంగిక వేధింపుల సంఘటన నేపథ్యంలో 100 పడకలు పైబడిన ఆసుపత్రులలో మహిళా వైద్యులు, మహిళా సిబ్బందికి భద్రతను మెరుగుపరచడానికి మరియు సురక్షితమైన పని వాతావరణాన్ని అందించడానికి అవసరమైన సూచనలు అందించేందుకు జిల్లా స్థాయిలో కమిటీ ని ఏర్పాటు చేసిందని, సదరు కమిటీ జిల్లా లోని 100 పడకలు పైబడిన ఆసుపత్రులను పరిశీలించి వాటిలో మహిళా వైద్యులు, మహిళా సిబ్బందికి భద్రతను మెరుగుపరచడానికి మరియు సురక్షితమైన పని వాతావరణాన్ని అందించడానికి అవసరమైన సూచనలపై నివేదిక అందించడం జరుగుతుందన్నారు. ఆసుపత్రులలో రోగుల ఆరోగ్య పరిరక్షణ విధులు నిర్వర్తించే మహిళా డాక్టర్లు, వైద్య సిబ్బందికి గట్టి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ఆసుపత్రివర్గాలపై ఉందన్నారు. మహిళల వార్డులు, మహిళా డాక్టర్లు, వైద్య సిబ్బంది విశ్రాంతి ప్రాంతాలలోని కారిడార్లలో నిఘా కెమెరాలు తప్పనిసరిగా ఉండాలని, వాటితోపాటు, భద్రతా సిబ్బందిని కూడా ఏర్పాటుచేయాలన్నారు. ఆసుపత్రిలోకి ముఖ్యంగా రాత్రి సమయాలలో వచ్చే వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ఆకతాయిలు, మద్యం సేవించి అల్లరి చేసే మూకలను ఆసుపత్రిలోకి అనుమతించకుండా భద్రతా సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడే వారిపై చట్టరీత్యా తీసుకునే చర్యలు, శిక్షలకు సంబందించిన వివరాలను ఆసుపత్రులలో ప్రదర్శించాలన్నారు. గిఫర్డ్ ఆసుపత్రి ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ పి. శ్యాం మోజెస్, అడ్మినిస్ట్రేటర్ పి. ప్రసంగి, దా. ప్రవీణ్ కుమార్ డా. దీప్తి చిన్నం, కమిటీ సభ్యులు చప్పిటి దుర్గాప్రసాద్, డా. పద్మజా రాణి, డా. వి. శారద, డా. షేక్ హఫీజా, రాధాకృష్ణ, శేషుకుమార్, జిల్లా ఫైర్ ఆఫీసర్ రాధాకృష్ణ, పోలీసు సిబ్బంది, ప్రభృతులు పాల్గొన్నారు.

# చౌక ధరల దుకాణాలపై ఆకస్మిక తనిఖీ

## ఆర్డీవో కె. మాధురి



**గంపలగూడెం నవంబర్ 7( ఆంధ్రపత్రిక):** ప్రభుత్వ చౌక ధరల దుకాణాలు పై వచ్చుచున్న పలు అభియోగాలుపై యన్.టి.ఆర్ జిల్లా తిరువూరు డివిజన్ పరిధి లోని చౌక ధరల దుకాణములను రెవిన్యూ డివిజనల్ అధికారి కె. మాధురి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గంపల గూడెం మండలం పెనుగొలను గ్రామ పరిధిలోని రెండు చౌక ధరల దుకాణములు ఎండియులను తనిఖీ చేసి పలు వ్యత్యాసములు గుర్తించి వెంటనే 6-ఏ కేసు నమోదు చేశారు.

రేషన్ బియ్యం పక్కదారి పడితే సహించేది లేదని హెచ్చరించారు.చౌక ధరల దుకాణములు నిర్వహించే వారు ఎటు వంటి అక్రమములకు పాల్పడకుండా నిత్యావసర సరుకులను లబ్ధిదారులకు సక్రమముగా పంపిణీ చేయాలని కె. మాధురి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, వద్దేశ్వరపు రాజకుమారి గంపలగూడెం, పిడిఎస్ డిటి నాగరాజు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# నేడే వైఎస్ షర్మిల రాక

## భారీగా తరలిరావాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపు



**మచిలీపట్నం, నవంబర్ 7 (ఆంధ్రపత్రిక):** ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి శుక్రవారం మచిలీపట్నం రానున్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన శొంఠి నాగరాజు ప్రమాణ స్వీకార మహోత్సవం నగరంలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా షర్మిల పాల్గొననున్నారు. షర్మిల పర్యటన విజయవంతం కావాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా కృష్ణా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ సెల్ చైర్మన్ గా నియమితులైన శొంఠి నాగరాజుని కృష్ణాజిల్లా కాంగ్రెస్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లు కృష్ణ, పిసిసి ప్రధాన కార్యదర్శి ముద్వా మోహన్ రావు, మచిలీపట్నం అసెంబ్లీ కోఆర్డినేటర్ అబ్దుల్ మతిన్, పిసిసి డెలిగేట్ సభ్యులు కోకా ఫణి కుమార్ , వి.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# కొండలమ్మ దేవాలయంలో నేడే పుష్పాలంకరణ, పంచ హారతులు



**వేమవరం (గుడ్లవల్లేరు మండలం) నవంబర్ 7 (ఆంధ్రపత్రిక):** కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం , వేమవరం గ్రామం లో వేంచేసి యున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో 8.11.2024 వ తేదీ శుక్రవారం ప్రాతకాల సమయంలో అమ్మవారికి అభిషేకము, ఉదయం 10 గంటలకు అమ్మవారికి వివిధ రకముల పుష్పాలతో అర్చన కార్యక్రమం సాయంత్రం 5.30 కి పంచహారతులతో వైభవోపేతంగా నిర్వహిస్తామన్నారు. భక్తులు యావన్మంది విచ్చేసి అమ్మవార్లను దర్శించి పూజా కార్యక్రమములను తిలకించి, తీర్థ ప్రసాదములు స్వీకరించి వెళ్లవల సిందిగా కోరుచున్నామని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండల రావు ఒక ప్రకటనలో తెలియజేసారు.

# నూజివీడు నియోజకవర్గ వ్యాయామ ఉపాధ్యాయులు హర్షం



**నూజివీడు, నవంబర్ 7(ఆంధ్రపత్రిక):** అంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఉద్యోగాలలో స్పోర్ట్స్ కోటా 3 శాతం రిజర్వేషన్ పెంచి క్రీడాకారుల జీవితాలలో వెలుగు నింపిన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు గారు నిర్ణయం పట్ల నూజివీడు నియోజకవర్గ ఇంఛార్జ్ పి. రవీంద్ర హర్షం ప్రకటించారు.రెక్కలు ముక్కలు చేసుకుని క్రీడామైదానంలో క్రీడాకారులు ఆటలాడితే స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు రాక కూలి పని చేస్తున్న ప్రతిభ గల క్రీడాకారులేందరో ఉన్నారని ప్రభుత్వ నిర్ణయం వారందరికీ మేలు జరుగుతుందని రవీంద్ర తెలిపారు.ప్రభుత్వ ఈ నిర్ణయం తక్షణమే అమలు లోకి వచ్చేలా చంద్రబాబు చర్యలు తీసుకోవాలని కోరారు.అంతే కాకుండా క్రీడా ప్రాంగాణాల అభివృద్ధి "బెస్ట్ స్పోర్ట్స్ పాలసీ" ప్రతిభ ప్రదర్శించిన క్రీడాకారులకు వారి స్థాయిని బట్టి నగదు పురస్కారాలు ప్రకటించడం.ఈ సందర్భంగా చంద్ర బాబు కి నూజివీడు నియోజకవర్గంలోని ముసునూరు, నూజివీడు, ఆగిరిపల్లి, చాట్రాయి మండల వ్యాయామ ఉపాధ్యాయులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయునులు స్వప్న, రాజేశ్వరి పాల్గొన్నారు.

# విద్యుత్తు చార్జీల పెంపుదలను నిరసిస్తూ సబ్ స్టేషన్ ఎదుట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన




**మైలవరం, నవంబర్ 7: (ఆంధ్రపత్రిక):** రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీల పెంపుదలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు గురువారం మైలవరం విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా కమిటీ అధ్యక్షులు బొర్రా కిరణ్ పాల్గొని సర్దుబాటు చార్జీల పేరుతో వినియోగదారులపై రాష్ట్ర ప్రభుత్వం మోపిన విద్యుత్ ఛార్జీల భారాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ధర్నాలో పాల్గొన్న నేతలంతా ప్లే కార్డు లు మరియు లాంతర్లు పట్టుకుని నిరసన తెలిపారు. కుడి చేత్తో ఇస్తూ ఎడమ చేత్తో ప్రజల దగ్గర నుండి కూటమి ప్రభుత్వం వసూళ్లు చేస్తుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రజల కు కరెంట్ షాక్ ఇచ్చిన కూటమి సర్కార్‌జగన్ బాటలోనే నడుస్తుం దన్నారు. ఎన్నికలలో అమలు పరచలేని హామీలు ఇచ్చి అవి అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని మండిపడ్డారు. విద్యుత్తు సర్దుబాటు చార్జీల భారం అప్పటి జగన్ ప్రభుత్వానిదేనని ఈ రోజు కూటమి ప్రజాప్రతినిధులు మాట్లాడటం బాధాకరం అన్నారు. ప్రజలపై రూ.వేల కోట్ల భారం వేయడం వల్లే ప్రజలు వారిని కాదని మీకు అధికారం ఇచ్చారని, కానీ వైకాపా చేసిన పాపం అని ఈ రోజు ఈ కూటమి ప్రభుత్వం ఛార్జి ల పేరుతో ప్రజల దగ్గర దోచుకోవటానికి సిద్దమయ్యారా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వానికి ఓట్లు వేయడమే ప్రజలు చేసిన పాపమా అని ప్రశ్నించారు. విద్యుత్తు కొనుగోళ్లలో అవకతవకలు జరిగాయని గతంలో మీరు ప్రతిపక్షం లో వున్నప్పుడు చెప్పారని, ఇప్పుడు దానిపై ఏం చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే ప్రజలకు హై ఓల్టేజ్ షాక్ ఇచ్చారని అన్నారు. ఇప్పటికే రూ. 6 వేల కోట్ల భారాన్ని మోపి, ఇది చాలదన్నట్లు ఇంకో రూ.12 వేల కోట్ల భారం వేసేందుకు ఈ ప్రభుత్వం సిద్ధం అవుతుందని అన్నారు. సుమారు18 వేల కోట్ల భారం ప్రజల పై మోపడం దారుణమన్నారు. సర్దుబాటు ఛార్జీల పేరుతో వేసిన రూ.18 వేల కోట్ల భారాన్ని తక్షణమే రద్దు చేయాలని బొర్రా కిరణ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి పోతురాజు ఏసుదాస్, మైలవరం నియోజకవర్గం, మండలం నాయకులు శీలం రామకృష్ణ, దోసపాటి గిరి కుమార్, పిట్టల నాగేశ్వరరావు, అన్నవరపు దుర్గారావు, మనసం సుధాకర్, అద్దగిరి మనుయ్య, అక్కల ప్రసాద్, చెఱుకు ఆనందరావు, యూ శ్రీను, మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా పోస్టుకున్న విలువ

# దళిత రైతు ప్రాణానికి లేదా

### ఇన్వెస్టిగేషన్ నుంచి చీరాల డిఎస్పీని తప్పించాలి:నీలం నాగేంద్ర



**అద్దంకి /బల్లికురవ నవంబర్7( ఆంధ్రపత్రిక):** రాష్ట్రంలో సోషల్ మీడియా పోస్టుకున్న విలువ దళిత రైతు ప్రాణానికి లేదని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం బల్లికురవ మండలం చిన్న జమ్మలమడక గ్రామానికి వచ్చిన నాగేంద్ర కొద్దిరోజుల క్రితం బలవన్మరణానికి పాల్పడ్డ మాదిగ రైతు చింతల శీను కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ చింతల శీను బలవన్మరణం కేసు విచారణ నుంచి చీరాల డిఎస్పి జగదీష్ నాయక్ ను తప్పించాలని డిమాండ్ చేశారు. డిఎస్పీ జగదీష్ నాయక్ చింతల శీను బలవన్మరణం కేసును విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కనుసన్నల్లో దర్యాప్తు చేస్తున్నారని మండిపడ్డారు. సమస్యకు మూలమైన భూమి ఉన్న చిన్న జమ్మలమడకకు రాకుండా, బాధితులను విచారించకుండా డీఎస్పీ జగదీష్ నాయక్ దూర దూరంగా ఉంటున్నార న్నారు. రెవిన్యూ పోలీస్ అధికారులు మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు భయపడి చింతల శీను కుటుంబాన్ని ఇంతవరకు పరామర్శించలేదన్నారు. బల్లికురవ తహసిల్దార్ కార్యాలయం నుండి కలెక్టరేట్కు రిపోర్ట్ పంపలేద న్నారు కొంతమంది నేతలకు భయపడి వీఆర్వో కూడా చింతల శీను ఇంటి వరకు వెళ్లేందుకు జంకుతున్నారన్నారు ఆది నుండి చింతల శీను కుటుంబం వ్యవసాయ కుటుంబం అని సుమారు 20 ఎకరాల భూమి ఈ కుటుంబానికి ఉందన్నారు చింతల శీను కుటుంబం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన నేపథ్యంలో సర్వే నెంబరు 756లో భూమి ఆక్రమణకు గురైందన్నారు మన్నేపల్లి వెంకటేశ్వర్లు ముఠా చింతల శీను భూముల్ని తమ పేరిట అక్రమంగా ఆన్లైన్ చేయించుకున్నారన్నారు రెవెన్యూ అధికారులు అండతో తలెత్తిన భూ సమస్యపై చింతల శ్రీను జెసి కోర్టులో న్యాయపోరాటం చేస్తు న్నారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక మన్నేపల్లి వెంకటేశ్వర్లు ముఠాతోపాటు పోలీసుల వేధింపులు పెరిగి చింతల శీను ఆత్మహత్యకు పాల్పడ్డాడన్నారు రాజకీయ నాయకుల మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన ప్రత్యర్థి పార్టీల కార్యకర్తల్ని అరెస్టు చేయటానికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తున్న కూటమి ప్రభుత్వంలో, మాదిగ రైతు ప్రాణానికి విలువ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మాదిగ రైతు చింతల శ్రీను బలవన్మరణానికి కారణమైన అగ్రకుల నిందితులను ఎప్పుడు అరెస్టు చేస్తారని ? అసలు అరెస్టు చేస్తారా లేదో చెప్పాలని నాగేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చింతల శీను కుటుంబాన్ని పరామర్శించిన వారిలో గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు గంటా సుబ్బారావు మాల మహానాడు ప్రధాన కార్యదర్శి కాకుమాను రవి తదితరులు ఉన్నారు.

## ఘనంగా విసికె పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు

# కైలే జయసుధ జన్మదిన వేడుకలు



**గుంటూరు , నవంబర్ 7( ఆంధ్రపత్రిక ):** గుంటూరు అంబేద్కర్ సెంటర్ వద్ద కైలే జయసుధ విసికె పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జన్మదిన శుభాకాంక్షలు వేడుకలు ఘనంగా జరిగాయి. చార్వాక యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెన్నం డేవిడ్ విలియమ్స్ భీమ్సేన సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు నల్లపు నీలాంబరం జాతీయ ప్రజాసంఘాల జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు నామతోటి ఉదయ శంకర్ క్రిస్టియన్ మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాయపూడి మరియదాసు బిఎస్పి నాయకులు ఓర్సు ప్రేమ రాజు వర్గాన్ని ఏడుకొండలు సిరతగండ్ల వాసు రాష్ట్ర అధ్యక్షుడు పాగళ్ల ప్రకాష్ సోషల్ డెమొక్రటిక్ రాష్ట్ర నాయకులు డెన్నిస్ రాయి సాదు మాల్యాద్రి దాసరి ప్రసాద్ బహుజన నాయకులు దాసరి ప్రవీణ్ యువజన నాయకులు బాజీ కంచర్ల టిడిపి నాయకుల. టైపింగ్ వాయిస్ కుగ్లర్ ఫిజియోథెరపీ కరస్పాండెంట్ డాక్టర్ కర్ర హనుక్ బెంజిమెన్ గుండా బత్తిన శ్రీనివాసరావు కరుణ కుమారి భారత్ సమాజ్ పార్టీ మంచాల జోసెఫ్ మొద్దు సుందర్ రాజ కట్ట రాజు ముస్లిం లీగ్ పార్టీ షేక్ బాషా తదితరులు పాల్గొని ప్రసంగించారు దళిత మహాసభ కొండపల్లి విల్సన్ డాక్టర్ ఎంద్రపాటి సాంబశివరావు డిఎంహెచ్వో మాజీ డాక్టర్ ప్రసాద్ రావు ఆర్.బి.ఐ పార్టీ లక్ష్మీనారాయణ కైలా జయసుధ గురించి వక్తలు కొనియాడారు. ముఖ్యంగా దళితుల యొక్క సమస్యలు పరిష్కరించడంలో జయసుధ కృషి అభినందనీయమని అన్నారు. గడిచిన కాలంలో దళితుల పక్షాన నిలబడి దళితుల రాజ్యాధికార సాధనకై ముందుకు అడుగులు వేస్తూ వికేసి పార్టీని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి రాజ్యాధికారం సాధించడమే అంతిమ ధ్యేయంగా జయసుధ కృషి చేస్తున్నారని రానున్న రోజుల్లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. సామాజిక రాజకీయ రంగాల్లో చురుకైన పాత్ర బోధిస్తూ మహిళలు రాజ్యాధికార దిశగా పయనించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల పక్షాన నిలబడి వారి యొక్క ప్రతి సమస్యలలో తానున్నానని మనోధైర్యాన్ని నింపుతూ ప్రజా నేతగా మంచి పేరు సాధించిందని అన్నారు. రానం రోజుల్లో విసికె పార్టీ రాజకీయ చైతన్యంతో ఆంధ్రాలో ముందుకు నడుస్తుందని తెలియజేశారు. ఇంకా ఈ సభలో దళిత బహుజన మహిళ నాయకురాలు పాల్గొన్నారు ప్రసంగించారు.

# వెయ్యి మందిచే పార్టీ సభ్యత్వం లక్ష్యం

### సూపర్ సర్పంచ్ మోది నాయుడు



**రావికమతం నవంబర్ 7 (ఆంధ్రపత్రిక):** మండల కేంద్రంలో వెయ్యి మందిపార్టీ సభ్యత్వం తీసుకునే విధంగా చైతన్యవంతులు చేయాలన్నదే లక్ష్యంగా తీసుకున్నామని ప్రభుత్వం పంచాయతీ సూపర్ సర్పంచ్ గెంజి మోది నాయుడు తెలిపారు. మండల కేంద్రం గంజి వారి రామాలయంలో గురువారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రావికమతంలో ఒక వెయ్యి మందిని పార్టీ సభ్యత్వం తీయించే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే కేఎస్ ఎన్ రాజు ఆదేశాలు జారి చేశార న్నారు. ఈ లక్ష్య సాధనకు కార్యకర్తలు సహకారం అందజేయాలని కోరారు.

# నియోజకవర్గంలో డ్రైనేజ్ సమస్యలను పూర్తిగా నియంత్రిస్తాం

## తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు : నవంబర్ 7( ఆంధ్రపత్రిక ):** బుధవారం గుంటూరు తూర్పు నియోజకవర్గం లో 1,54,56, వార్డుల్లో అధికారులతో కలిసి వార్డు ల పర్యటించి డ్రైనేజ్ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు అధికారులను ప్రతిపాదనలు తయారు చేయమని ఎమ్మెల్యే నసీర్ అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో డ్రైనేజ్ సమస్యలు పేరుకుందని కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఐదు నెలల్లోనే ప్రజా సమస్యలపై దృష్టి పెట్టామని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. వర్షాకాలంలో వర్షపు నీరు ఓవర్ ఫ్లోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాటికి నాంది పలికేందుకు 15 ఫైనాన్స్ కమిషన్ ద్వారా 32 కోట్ల రెండు లక్షల నిధులు కేటాయించి ప్రధాన సిసి డ్రైనే లు 20 రోజుల్లో నిర్మాణ పనులు ప్రారంభించి నియోజక వర్గంలో శాశ్వత పరిష్కారం చూపబోతున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం దిశగా పరుగులు తీస్తుందని అదేవిధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఆంధ్ర రాష్ట్రం పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే మసీద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వేల్చూరి కిరణ్ అన్వర్, జాబి, శైలజ, దిలీప్, శంకర్ , వాణి, తదితర అధికారులు పాల్గొన్నారు.

## నవంబర్ 15 నుండి 17 వరకు

# వివిఐటి బాలోత్సవ్



**గుంటూరు , నవంబర్ 7 ( ఆంధ్రపత్రిక):** ప్రసిద్ధిగాంచిన ప్రపంచ తెలుగు బాలల పండుగ వివిఐటి బాలోత్సవ్ 2024 వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ప్రాంగణం నందు నవంబర్ 15 నుండి 17 వరకు మూడు రోజులపాటు వేడుకలు నిర్వహించనున్నట్లు వివిఐటి కళాశాల చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు. బాలోత్సవ్ సాంస్కృతిక ఉత్సవాలకు సంబంధించిన ప్రచార ప్రతులను ఆయన విడుదల చేసారు. ఈకార్యక్రమములో వివిఐటి ప్రిన్సిపల్ డా వై. మల్లికార్జునరెడ్డి, వివిఐటి బాలోత్సవ్ కన్వీనర్ డా కండె గిరిబాబు, విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈసందర్భముగా వివిఐటి చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ, విద్యార్థులలోని సృజనాత్మకత నైపుణ్యాలను వెలికితీసేందుకు వివిఐటి బాలోత్సవ్ ఒక మంచి వేదికని, వారిలోని ఒత్తిడిని దూరం చేసి ఉత్తేజాన్ని, ఉత్సాహాన్ని కలగచేయటానికి బాలోత్సవ్ దోహదపడుతుందని అన్నారు. 2017 నుండి నిర్వహిస్తున్న వివిఐటిబాలోత్సవ్ నందు పాల్గొను విద్యార్థుల సంఖ్య ప్రతిసంవత్సరం రెట్టింపు అవుతున్న సంగతి విధితమే, గత బాలోత్సవంలో రోజు పదివేల మంది బాలబాలికలతో వేడుకలు నిర్వహించామని ఈసంవత్సరం అంతకన్నా అధికంగా విద్యార్థులు పాల్గొనవచ్చుని తెలిపారు. ఈబాలోత్సవ్ ద్వారా తెలుగు సంస్కృతి, సాంప్రదాయం, విశిష్టత, ప్రాముఖ్యతను ముందు తరాలకు తెలియపరచవచ్చుని అన్నారు. వివిఐటీ ప్రిన్సిపల్ డా వై. మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులలో పోటీతత్వం, నైపుణ్యం పెంపొంది ంచేందుకు వివిఐటి బాలోత్సవ్ కృషిచేస్తున్నదని, విద్యార్థులకు సాంస్కృతిక అంశాలతోపాటు, సాంకేతిక అంశాలలో కూడా బాలోత్సవ్ పోటీలు నిర్వహిస్తున్నదని తెలిపారు. కళాశాలకు చెందిన ఎన్.ఎస్.ఎస్. ఎన్.సి.సి. శాక్ విద్యార్థులు బాలోత్సవ్లో పాల్గొని చిన్నారులకు సహకారం అందిస్తారని తెలిపారు. బాలోత్సవ్ కన్వీనర్ డా కండె గిరిబాబు మాట్లాడుతూ మూడు రోజులపాటు 20 అంశాలు 60 విభాగాలుగా ఈపోటీలు నిర్వహించనున్నామని, ప్రతి విభాగములోను ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు మరియు రెండు ప్రత్యేక బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. ఈవేడుకలలో వక్తృతం, తెలుగు పద్యం, తెలుగులోనే మాట్లాడుదాం, శాస్త్రీయ, జానపద నృత్యం, సంగీతం వంటి సాంస్కృతిక అంశాలలో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుండి ఈవేడుకలకు విచ్చేయు వారికి ఉచిత వసతి మరియు భోజన సౌకర్యము కల్పించనున్నట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్ కొరకు www.balotsav.in వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకున్న ఎంట్రీ ఫారాలను పూర్తిచేసి పోస్టు ద్వారా పంపవచ్చు లేదా వెబ్సైట్ లోని గూగుల్ ఫారంను పూర్తిచేసి సబ్మిట్ బటన్ నొక్కటం ద్వారా అప్ లోడ్ చేయవచ్చుని తెలిపారు. పూర్తి వివరాలకు బాలోత్సవ్ సంధానకర్త బి.జగదీష్ - 7386225336ను సంప్రదించ వచ్చుని పేర్కొన్నారు.

# రైతు జన బాంధవుడు ఆచార్య ఎన్జీరంగా

## ప్రముఖ సాహిత్య వేత్త ముత్తేవి రవీంద్రనాథ్



**గుంటూరు, నవంబర్ 7 ( ఆంధ్రపత్రిక ):** స్వాతంత్ర సమరయోధునిగా, ఆరు శతాబ్దాల సుదీర్ఘ పార్లమెంటేరియన్ గా, గాంధీజీ, పటేల్, నేతాజీ ల వీరాభిమానిగా ముఖ్యంగా రైతు సమస్యలపై జీవితకాలం పోరాటం చేసి నాయకుడు అనే పేరును స్వాధీనం చేసుకున్న ఆచార్య ఎన్.జి.రంగా జీవితం వర్తమాన భావితరాలకు స్ఫూర్తిదాయకమని ప్రముఖ సాహితీవేత్త వచ్చేవి రవీంద్రనాథ్ పేర్కొన్నారు. ఆచార్య ఎన్.జి.రంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్జీ రంగా 124 వ జయంతి వేడుకలు మరియు సాహిత్య పురస్కార ప్రధానోత్సవ సభ 2024 స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం పద్మావతి కళ్యాణ వేదికపై గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సాహితీవేత్త రవీం ద్రనాథ్ మాట్లాడుతూ ఆచార్య రంగా విదేశీ విశ్వవిద్యాలయాలలో చదివిన కానీ మహాత్మా గాంధీ సిద్ధాంతాలను వణికిపుచ్చుకొని గొప్ప దేశభక్తుడిగా, స్వాభిమానంతోనే ప్రజల మనిషిగా నిరాడంబర జీవితాన్ని గడిపారన్నారు. సభకు అధ్యక్షులు వహించిన ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ జక్కంపూడి సీతారామారావు మాట్లాడుతూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోనే తొలిసారిగా తెలుగు మహిళా రచయిత్రులు నుండి కథల పోటీల ను ఆహ్వానించగా పెద్ద ఎత్తున స్పందన వచ్చిందన్నారు. వారు పంపిన కథలను పుస్తక రూపంగా త్వరలో వెలువరిస్తామని చెప్పారు. ఆచార్య రంగ శిష్యునిగా వీరాభిమానిగా ఆయన ఆలోచనలను భావితరాలకు అందించాలని దృఢ సంకల్పంతో ప్రతి ఏడాది మిత్రుల సహకారంతో కార్యక్రమాలు చేస్తున్నట్లు వివరించారు. పురస్కార గ్రంథ సమీక్ష డాక్టర్ వి నాగ రాజ్య లక్ష్మి చేశారు. ఈ సందర్భంగా కథల పోటీల్లో ప్రథమ బహుమతి 'బతుకు సేద్యం' రచయిత్రి శాంతి ప్రబోధ, ద్వితీయ బహుమతి పి సుజాత 'పచ్చబొట్టు', విశిష్ట బహుమతి 'నీలంపు రాసి' రచయిత్రి చంద్ర లత లను సత్కరించి నగదు పురస్కారం అందజేశారు. దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాలను ప్రారంభించగా స్వాగత వచనాలు డాక్టర్ కందిమల్ల సాంబశివరావు, సభా నిర్వహణ డాక్టర్ డాక్టర్ నాగ భైరవ ఆదినారాయణ, వందన సమర్పణ డాక్టర్ వెన్నిశెట్టి సింగారావు గావించారు. కార్యక్రమంలో పలువురు కవులు రచయితలు ఆచార్య ఎన్జీరంగా అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు

## ప్రభుత్వ ఆసుపత్రి సమగ్రాభివృద్ధికై సాహెూ నినాదానికి పూర్తి మద్దతుగా నిలుద్దాం



**గుంటూరు , నవంబర్ 7( ఆంధ్రపత్రిక ):** గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన కార్యాలయంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసినందుకు సూపరెండెంట్ యస్ యస్ వీ రమణకు జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పటైన సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో తన చిత్రపటంతో పాటూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటో కూడా ఉండాలంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు ఇచ్చార న్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరెండెంట్ గా నూతనంగా నియమితులైన యస్ యస్ వీ రమణ తన కార్యాలయంలో ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , డిప్యుటీ సీఎం పవన్ కళ్యాణ్ ల చిత్రపటాలను ఏర్పాటు చేయటం ఎంతో హర్షనీయమన్నారు.

నిత్యం వివిధ వ్యాధులతో వేలాది మంది రోగులు ప్రభుత్వాసుపత్రికి విచ్చేస్తుంటారని, ఈ నేపథ్యంలో పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు వైద్య సిబ్బంది కృషి చేయాలని అయన వైద్యులను కోరారు. అదే విధంగా సూపరెండెంట్ యస్ యస్ వి రమణ ఆసుపత్రి సమగ్రాభివృద్ధి కోసం రూపొందించిన సాహెూ నినాదానికి ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు పూర్తి మద్దతు తెలపాలని ఆళ్ళ హరి కోరారు. కార్యక్రమంలో రెల్లి యువ నేత సోమి ఉదయ్ కుమార్ , జనసేన నగర నేతలు మెహబూబ్ భాషా , బందెల నవీన్, నాజర్ వలి , సాయి, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీల విషయములో వైసీపీ విషప్రచారం పై

# మండిపడ్డ ఎమ్మెల్యే గళ్ళ మాధవి

### తాళ్లాయపాలెం విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**గుంటూరు , నవంబర్ 7( ఆంధ్రపత్రిక ):** వైసిపి అధికారంలో ఉన్న "2019 - 2024 మధ్య విద్యుత్ రంగం 1 లక్షా 29 వేల 5 వందల కోట్లు జగన్ రెడ్డి అప్పు చేశాడని, ఆ పాపమే ఇప్పుడు ప్రజల మీద గుదిబండగా మారిందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి విమర్శించారు. గురువారం తాళ్లాయపాలెంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి చేతుల మీదుగా జరిగిన విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి పాల్గొన్నారు. అనంతరం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ జగన్ రెడ్డి తన పాలనలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన విషయము ఈ రోజు వైసిపి నేతలు మరిచి, నంగనాచి మాటలు మాట్లాడుతున్నారని, విద్యుత్ చార్జీలు చంద్రబాబు నాయుడు పెంచారని విష ప్రచారం చేయటం వైసిపి నేతలకు తగదని విద్యుత్ రంగంలో జగన్ రెడ్డి తన అసమర్థ విధానాలతో ప్రజల నడ్డి విరిచారని, ట్రూఅప్ చార్జీల పేరుతో అదనపు భారం మోపారన్నారు. వైసీపీ ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచడం వల్ల 1.53 కోట్ల మంది ప్రజలు ఇబ్బందిపడ్డారన్నారు. రాష్ట్ర విద్యుత్ రంగంలో ఎవరైనా పెట్టుబడులు పెట్టాలంటే వెనుకంజ వేసే పరిస్థితి నెలకుందన్న విషయం వైసిపి నేతలు గుర్తు పెట్టుకోవాలన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉన్నప్పుడు 1994 - 95 లో దేశమంతా విద్యుత్ రంగం సంక్షోభంలో ఉందని, దీని నుండి ఆంధ్రప్రదేశ్ ను బయటపడేసేందుకు చంద్రబాబు నాయుడు విద్యుత్ సంస్కరణలు తీసుకువచ్చి, 2004 నాటికి మిగులు విద్యుత్ సాధించారాని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. తాము అధికారంలో ఉన్నప్పుడు 2014 - 2019 మధ్య నిరంతర విద్యుత్ 24 గంటలు అందించామని ఎమ్మెల్యే గుర్తు చేశారు. నేడు ఆ దిశగా నవ్యాంధ్ర ప్రదేశ్ అమరావతికి భవిష్యత్తులో నిరంతర విద్యుత్ సరఫరా అందించేలా తాళ్లాయపాలెం లో రాష్ట్రంలోనే మొదటి %+×ూ% విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభించరన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో 5 విద్యుత్ సబ్ స్టేషన్లు ప్రారంభోత్సవాలు,14 సబ్ స్టేషన్లకు సీఎం చంద్రబాబు శంకుస్థాపనలు చేసారని, రాష్ట్ర అభివృధికి, ప్రజా సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.

# నీకేం కావాలో నువ్వే తెలుసుకోవాలి

### మోటివేషనల్ స్పీకర్, ఫిల్మ్, టెలివిజన్ యాక్టర్ కేవీ.ప్రదీప్



**గుంటూరు , నవంబర్ 7 ( ఆంధ్ర పత్రిక ):** విద్యార్థులు తమ జీవితంలో ఏం కావాలో వాళ్లే తెలుసుకోవాలని ప్రము ఖ మోటివేషనల్ స్పీకర్, ఫిల్మ్, టెలివిజన్ యాక్టర్ కేవీ. ప్రదీప్ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో బీటెక్ నాలుగో సంవత్సరం విద్యార్థులకు టేక్ ఆఫ్ టు టేక్ ఓవర్" అనే అంశంపై మోటివేషనల్ సెషన్ను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ మోటివేషనల్ స్పీకర్, ఫిల్మ్, టెలివిజన్ యాక్టర్ కేవీ. ప్రదీప్ మాట్లాడుతూ జీవితంలో ఉన్నతంగా ఎదగాలంటే విలువలు, బలం, వైఖరి, నైపుణ్యాలు, జ్ఞానం అనే ఐదు లక్షణాలను అలవర్చు కోవాల న్నారు. యూనివర్సిటీలో చివరి సంవత్సరం చదువుతున్నప్పుడు జరిగే క్యాం పస్ డ్రైవ్లోనే ఉద్యోగం సాధిస్తే చాలా వరకు ఒత్తిడి తగ్గుతుందన్నారు. విద్యార్థులందరూ మీలో ఉన్న భావాలను ఇతరులతో పంచుకుని మెప్పించి నట్లైతే కమ్యూనికేషన్ స్కిల్స్లో మీరు ముందంజలో ఉన్నట్లు భావించాల న్నారు. వీలైనంత వరకు సోషల్ మీడియా మాధ్యమాలను పరిమిత సమయ ం విధించుకుని వినియోగించాలన్నారు. ప్రస్తుతం కంపెనీలన్నీ ఇండస్ట్రియల్ రెవెల్యూషన్ 4.0ను అనుసరిస్తున్నందు వలన విద్యార్థులందరూ కొత్త టెక్నాలజీలను వేగంగా నేర్చుకునేవారే జీవితంలో ముందుకు రాగలర న్నారు. అంతేకాకుండా ఇంటిగ్రిటీ, నిజాయితీ, టెక్నికల్ స్కిల్స్, స్మార్ట్ థింకింగ్, పాజిటివ్ మెంటల్ ఆటిట్యూడ్, లీడర్షిప్ లక్షణాలు, నెట్ వర్కింగ్, కాన్ఫిడెన్స్, కమ్యూనికేషన్, సబ్జెక్ట్ మీద పట్టు, బాడీ లాంగ్వేజ్ మీద కూడా పట్టు సాధించాలన్నారు. విద్యార్థుల ఎదుగుదలను చూసి కన్న తల్లిదండ్రులు సంతోషపడేలా ఉండాలన్నారు. జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించిన తర్వాత సమాజానికి ఎంతో కొంత తిరిగి ఇవ్వడం కూడా చాలా ముఖ్యమన్నారు. అనంతరం ముఖ్య అతిథిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్తరకంచి గ్రామంలో మాజీ మంత్రి ముద్రగడ పద్మ నాభం పర్యటన



**ప్రత్తిపాడు, నవంబర్ 7 ( ఆంధ్రపత్రిక ):** ప్రత్తిపాడు కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఉత్తరకంచి గ్రామంలో మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం గురువారం పర్యటించారు గ్రామం మూడు రోడ్ల జంక్షన్లో ఉత్తరకంచి గ్రామస్తులు ఆయనను ఘనంగా స్వాగతం పలికారు ఆ గ్రామంలోని తన అనుచరులను అభిమానులను పేరుపేరునా ముద్రగడ పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు గ్రామానికి చెందిన ముద్రగడ అనుచరుడు దండు భాస్కరరావుకు ఇటీవల గుండెకు సంబంధించిన శాస్త్ర చికిత్స జరిగిందని తెలుసుకుని ఆయన గృహానికి ముద్రగడ వెళ్లి భాస్కర్ రావు ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు ముద్రగడ పద్మనాభం రాజకీయ చరిత్రలో మొట్టమొదటిసారిగా ప్రజల పక్షాన ఉద్యమంచే పట్టి 12 రోజులు పాటు ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్ కి ఎదురుగా ముద్రగడ ఆమరణ నిరాహార దీక్ష చేయటం రాష్ట్రవ్యాప్తంగా ఆ రోజుల్లో ఉత్తర కంచి ఉద్యమం పేరేల్లింది ఉత్తర కంచి గ్రామంలోకి అడుగుపెట్టిన వెంటనే ముద్రగడ ఆ ఉద్యమ విశేషాలను గుర్తుతెచ్చుకున్నారు కాగా ఉత్తర కంచి గ్రామ ప్రజలు ముద్రగడ అనుచరులు అభిమానులు తామంతా నేటికీ ముద్రగడ పద్మనాభం వెంటేఉంటామని భవిష్యత్తులో కూడా తామంతా ముద్రగడ మనుషులమేనని ఈ సందర్భంగా ఉత్తర కంచి గ్రామస్తులు అన్నారు ఆయన అభిమానులంతా ఆయన తిరుగు ప్రయాణంలో గ్రామం చివరి వరకు ఆయన వెంట ఉండి తమ అభిమానాన్ని చాటుకున్నారు ఈ కార్యక్రమం కార్యక్రమంలో పలు కుటుంబాలకు చెందిన మహిళలు ముద్రగడ పద్మనాభంతో ఫోటోలు తీయించుకున్నారు.

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా స్కంద షష్టి పూజలు



**మొగల్తూరు,నవంబర్ 7 (ఆంధ్రపత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం కే.పీ.పాలెం నార్త్ గ్రామం కందుల పాటీ వారి మేరకు నందు వేంచేసియున్న శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయము నందు గురువారం స్కంద షష్టి సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు కందులపాటి ముత్యాలరావు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన కుమ్మరు పురుగు శ్రీనివాసరావు-మంగతాయారు, కుమ్మరు పురుగు కృష్ణ-హేమ మరియు నాగరాజు కుటుంబ సభ్యులు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఉదయం అభిషేకాలు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వారి ఆర్థిక సహకారంతో ఆలయ ఆవరణలో సుమారుగా 150 మంది అయ్యప్ప స్వాములకు భిక్ష కార్యక్రమం నిర్వహించారు. అలాగే భక్తులకు భారీ అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామం నలుమూలల నుండి భక్తులు సుమారుగా 500 మంది పాల్గొని స్వామివారి ప్రసాదం స్వీకరించారు. ఆలయంలో గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యేశ్వర బాల భక్త సమాజం నిర్వహకులు జవాది కృష్ణ ఆధ్వర్యంలో బృందం సభ్యులు ఆలాపించినభక్తి గీతాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

## గొల్లగూడెంలో టిడిపి సభ్యత్వ నమోదు



**మొగల్తూరు, నవంబర్ 7 (ఆంధ్రపత్రిక):** మొగల్తూరు గ్రామ పంచాయతీ పరిధి గొల్లగూడెంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గురువారం టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. టిడిపి నాయకులు ఇంటింటా తిరిగి టిడిపి సభ్యత్వ నమోదు చేపట్టారు.

## మొగల్తూరులో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన ర్యాలీ




**మొగల్తూరు నవంబర్ 7 (ఆంధ్రపత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు గ్రామంలో శ్రీ పెనుమత్స రంగరాజు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది గురువారం క్యాన్సర్ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. క్యాన్సర్ స్క్రీనింగ్ 35 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ చేయించుకోవాలని క్యాన్సర్ వ్యాధికి ఎవరు భయపడకుండా చికిత్స తీసుకుని పోషకాహారం తీసుకో వాలని, జీవన ప్రమాణం పెంచుకోవాలని మొగల్తూరు ఆరోగ్య శాఖ సిబ్బంది కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కందుల పాటీ లక్ష్మీపార్వతి, ఎం పి హెచ్ ఈ ఓ ఏ.ఎస్.ఎస్.ఎన్ మూర్తి, ఎం.పీ.హెచ్ఎస్ సావిత్రి, బి శ్రీనివాస్, ఆశ మరియు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ అమ్మవారికి 2 కేజీల వెండి ఆభరణాలు బహుకరణ

**మొగల్తూరు నవంబర్ 7 (ఆంధ్రపత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారికి వంకాయల పాలెం గ్రామానికి చెందిన భక్తులు కూసంపొడి మహాలక్ష్మి తాతారావు, వరలక్ష్మి, కూసం పూడి వెంకటేశ్వరరావు-ప్రమీల, మరియు బలం వెంకటేశ్వరరావు-వెంకట నాగ లక్ష్మి, బెల్లం వెంకట దుర్గా సురేష్-దుర్గా ధనలక్ష్మి కుటుంబ సభ్యులు రెండు కేజీలు బరువు గల రెండు లక్షల 75 వేలు విలువ చేసే వెండి సింహము తల, వెండి కలశములు బహూకరించారు. అమ్మ వారికి వెండి ఆభరణాలు బహుకరించిన దాతల కుటుంబ సభ్యులను బండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ కార్య నిర్వహణ అధికారి మోకా అరుణ్ కుమార్ మరియు సిబ్బంది అభినందించారు.



## విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శివప్రసాద్‌కు అభినందనల వెల్లువ

**మొగల్తూరు నవంబర్ 7 (ఆంధ్రపత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండల విద్యుత్ శాఖ ఏఈగా పనిచేస్తున్న ఎం శివప్రసాద్ కు ఉన్నత అధి కారులు పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మొగల్తూరు మండల విద్యుత్ శాఖ కార్యాలయ ఏ.ఈ.గా పనిచేస్తున్న ఎం. శివప్రసాదను నల్లజర్ల డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సుమా రుగా రెండు సంవత్సరాలు పాటు మొగ ల్తూరు మండల విద్యుత్ శాఖ కార్యాలయం ఏఈగా ఎం శివప్రసాద్ బాధ్య తలు చేపట్టి మొగల్తూరు కాళీపట్నం కెపి పాలెం సబ్‌స్టేషన్ పరిధిలో వినియో గదారులకు ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు విశిష్టమైన సేవలు అందించి అటు ఉన్నతాధికారులు ఇటు క్రింది స్థాయి సిబ్బంది సమన్వయం తో పనిచేసి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుని పదోన్నతపై నల్లజర్ల డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా బదిలీపై పదోన్నతి పొంది వెళ్లడం పట్ల విద్యుత్ శాఖ కార్యాల సిబ్బంది, మరియు ఆయన అభిమా నులు, పాత్రికేయులు, మొగల్తూరు మండల విద్యాశాఖ వినియోగదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నల్లజర్ల డివిజన్ విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా బదిలీపై వెళ్తున్న శివప్రసాద్ కు అటు ఉన్నత విద్యుత్ శాఖ అధికారులు ఇటు మొగల్తూరు నరసాపురం నరసాపురం రూరల్ మండలాలకు చెందిన విద్యుత్ శాఖ ఏఈలు మరియు కార్యాలయం సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.



# డిసెంబర్‌లో పోలీస్ రిక్రూట్మెంట్

### గంజాయి నేరస్తులపై పీడీ యాక్ట్ - రావులపాలెం రూరల్ సర్కిల్ పోలీస్ స్టేషన్ తనిఖీ

### ఏలూరు రేంజ్ ఐజీ అశోక్ కుమార్



**రావులపాలెం,నవంబర్ 7 (ఆంధ్రపత్రిక):** అక్రమ కార్యకలాపాలు గంజాయి రవాణా, విక్రయాలపై కూడా నిఘా పెట్టామని ఏలూరు రేంజ్ ఐజీ జి.వి.జి. అశోక్ కుమార్ హెచ్చరించారు.రావులపాలెం రూరల్ సర్కిల్ పోలీస్ స్టేషన్ ను బుధవారం రాత్రి ఆయన తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మోటార్ సైకిళ్లపై ఏజెన్సీ ప్రాంతాలకు వెళ్లి 10 నుంచి 15 కేజీల వరకు గంజాయిని తీసుకొచ్చి స్థానికంగా విక్రయాలు చేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. గతంలో గంజాయ రవాణా చేసిన వారే కొత్తగా ఈ తరహాలో రవాణా, విక్రయాలు చేస్తున్నట్టు గుర్తించామన్నారు. గత ఐదేళ్లలో గంజాయి కేసుల్లో ఉన్న వారి వివరాలను సేకరించి వారి కదలికలపై నిఘా పెట్టామని చెప్పారు. మళ్ళీ మళ్ళీ ఇదే నేరాలకు పాల్పడితే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేసేలా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సోషల్ మీడియాలో ఇతరులను రెచ్చగొట్టి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సోషల్ మీడియా గ్రూపుల్లో వివాదాస్పద పోస్టులు పెడితే అడ్మిన్లు అప్రమత్తమై డిలేట్ చేయాలని, లేనిపక్షంలో పోస్టులు పెట్టిన వారితో పాటు అడ్మిన్లు బాధ్యులు అవుతారని ఐటీ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.జిల్లాల విభజన తర్వాత అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పోలీసు సిబ్బంది కొరత ఏర్పడిందని, డిసెంబర్ నెలలో పోలీస్ రిక్రూట్మెంట్ జరగనున్న నేపథ్యంలో అవసరమైన సిబ్బందిని నియమిస్తామని వెల్లడించారు. జిల్లాల విభజన తర్వాత ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కాకినాడ జిల్లాలో ఉండడానికి అధిక శాతం సిబ్బంది మొగ్గు చూపడంతో జిల్లాలో కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్ల కొరత ఉందని చెప్పారు. దీనిని దృష్టిలో పెట్టుకొని త్వరలో జరిగే రిక్రూట్మెంట్ అనంతరం ట్రాఫిక్, శాంతి భద్రతల సమస్యలు ఉండే రావులపాలెం, అమలాపురం టౌన్ వంటి ప్రాంతాలకు ఎక్కువ మంది సిబ్బందిని నియమిస్తామని చెప్పారు. ప్రత్యేకంగా సి.సి.ఎస్ సిబ్బందిని ఏర్పాటు చేస్తామన్నారు. కోనసీమ ముఖద్వారంగా, జాతీయ రహదారిని ఆనుకుని ముఖ్య కూడలిగా ఉన్న రావులపాలెం ప్రాంతం ప్రాధాన్యతను గుర్తించి కొద్ది నెలల క్రితం స్థానిక పోలీస్ స్టేషన్ ను అప్ గ్రేడ్ చేసామని చెప్పారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ హౌస్ ఆఫీసర్ గా ఉండేలా రావులపాలెం టౌన్ పోలీస్ స్టేషన్, మూడు పోలీసు స్టేషన్లతో రూరల్ సర్కిల్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసామన్నారు. జాతీయ రహదారిపై ట్రాఫిక్ సమస్యలు, చోరీలు ఎక్కువ జరుగుతున్నట్టు గుర్తించి ఏలూరు రేంజ్ లోనే ఈ ఒక్క పోలీస్ స్టేషన్ మాత్రమే అప్ గ్రేడ్ చేసామని గుర్తు చేసారు. రిక్రూట్మెంట్ అనంతరం ఇక్కడ ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు సి.సి.ఎస్ ఎస్సైని నియమిస్తామని చెప్పారు.గత నెల రోజులుగా పాత నేరస్తుల వివరాలను సేకరిస్తున్నామని తెలిపారు. కొంత కాలంగా వేలిముద్రలను సేకరించే వ్యవస్థ పనిచేయకపోవడంతో పాత నేరస్తులను గుర్తించే వీలు లేకుండా పోయిందన్నారు. ప్రస్తుతం మరమ్మత్తులు పూర్తి చేసామని పాత నేరస్తుల కదలికలపై నిఘా పెట్టామని చెప్పారు. వారి వేలిముద్రలు, ఫోటోలను డేటా బేస్ సాఫ్ట్వేర్ లో అప్ లోడ్ చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా అధికారుల మధ్య సమన్వయ లోపం వల్ల ఉభయ గోదావరి జిల్లాల్లో నేరస్తులు ఒక జిల్లాలో నేరం చేసి మరొక జిల్లాకు వెళ్ళి తప్పించుకు తిరుగుతున్నారని దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టామని చెప్పారు. నెలకు ఒకసారి అన్ని జిల్లాల సి.సి.ఎస్ టీంలతో సమావేశం ఏర్పాటు చేసి అధికారుల మధ్య సమన్వయం పెంచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. నేర సమాచారాన్ని ఒకరికొకరు పంచుకోవడం ద్వారా నేరస్తులపై నిఘా ఉంచేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఛేధించలేకపోయిన చోరీలు, దోపిడీ కేసులపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు.నేరాలను అదుపు చేసేందుకు ప్రతి జిల్లాలో 8 నుంచి 10 వేల సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. అందులో భాగంగా గౌతమి, వశిష్ట గోదావరి బ్రిడ్జిలపై ఆత్మహత్యాయత్నం చేసే వారిని గుర్తించేందుకు సి.సి కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. కంట్రోల్ రూమ్ కి అనుసంధానం చేసి ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే స్థానిక పోలీసులను అప్రమత్తం చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ బి.వి.కృష్ణారావు, కొత్తపేట డీఎస్పీ వై. గోవిందరావు, రావులపాలెం టౌన్, రూరల్ సిఐలు ఎం. శేఖర్ బాబు, సి.హెచ్.విద్యాసాగర్, ఆలమూరు, కొత్తపేట, ఆత్రేయపురం ఎస్సైలు ఎం. అశోక్, జి. సురేంద్ర, ఎం. రాము తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉచిత గ్యాస్ సిలిండర్



**ఖాళీ సిలిండర్ ఉంటేనే గ్యాస్ బుక్ చేయాలి -గ్యాస్ డెలివరీ సమయంలో అదనపు ఛార్జీలు వసూలు చేస్తే చర్యలు -జాయింట్ కలెక్టర్ కె మయూర్ అశోక్**

**విశాఖపట్నం, నవంబర్ 7 (ఆంధ్ర పత్రిక):** అర్హులైన ప్రతి ఒక్కరికి దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సబ్సిడీ అమౌంట్ అందించబడునని, జాయింట్ కలెక్టర్ కే మయూర్ అశోక్ పేర్కొన్నారు. గ్యాస్ సబ్సిడీపై ప్రజలు ఆందోళన చెందవద్దని , ఈ కేవైసీ చేయడం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరి కి లబ్ధి చేకూరుతుందని తెలిపారు. గురువారం జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో దీపం పథకం పై జాయింట్ కలెక్టర్ పత్రికా విలేకరుల సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో దీపం పథకం కింద అర్హులకు ఒక ఏడాదిలో 3 గ్యాస్ సిలిండర్లు పారదర్శ కంగా, ఉచితంగా అందించబడునని తెలియజేశారు. ఈ పథకం క్రింద అర్హులను గుర్తించుటకు 1. ఆధార్ నెంబరు, 2. రేషన్, బియ్యం కార్డు నెంబరు, 3. ఆధార్ నెంబరు తో లింకు చేయబడిన బ్యాంకు ఖాతా నెంబ రు, 4. గ్యాస్ కనెక్షన్ నెంబరు మొదలగు వ్యక్తిగత సమాచారంలు తప్పక కలిగి ఉండాలన్నారు. కొంత మంది వినియోగదారులు ఆధార్ కార్డు, బియ్య ం కార్డు, గ్యాస్ కనెక్షన్ కలిగి ఉన్నప్పటికీ, ఆధార్ లింక్ చేయబడిన బ్యాంక్ ఖాతాను కలిగి ఉండక పోవడం, మరి కొందరు ఆధార్ కార్డు, ఆధార్ లింక్డ్ బ్యాంక్ ఖాతా, గ్యాస్ కనెక్షన్ కలిగి ఉన్నప్పటికీ బియ్యం కార్డు లేక పోవడం వలన లబ్ధి చేకూర దని తెలిపారు. ఈ పథకం అమలులో లబ్ధిదారులు గ్యాస్ డీలర్ వద్ద లేదా గ్యాస్ డెలివరీ సమయంలో డెలివరీ బాయ్ ద్వారా కూడా ఈ-కేవైసి చేసుకో వచ్చునని అన్నారు. ఈ-కేవైసి అంటే రైస్ కార్డు, లబ్దిదారుని ఆధారు కార్డును సంబదిత గ్యాస్ కనెక్షన్ తో అనుసంధానం చెయ్యటమని చెప్పారు. లబ్దిదారులు తమ వివరాలు లేకపోతే ఆయా సంస్థలు, శాఖల నుంచి పొంది నమోదు చేసుకొని ఉచిత గ్యాస్ సిలిండర్లు పొందవచ్చని ఆయన వివరిం చారు. ఈ-కేవైసి ఉచితముగా చేయబడునని ఎటువంటి చెల్లింపులు అవసరం లేదన్నారు.ఈ పథకం క్రింద ప్రయోజనం పొందకోరు లబ్దిదారులు ఆన్లైన్ లేదా ఆఫ్లైన్ ద్వారా రిజిస్టర్డ్ గ్యాస్ ఏజెన్సీతో గ్యాస్ సిలిండర్ కోసం బుక్ చేసుకొని, నిర్ణీత గ్యాస్ ధర యదావిధిగా సంబధిత గ్యాస్ ఏజెన్సీ వారికి చెల్లించాలని, లబ్దిదారుని వద్ద ఉన్న ఖాళీ సిలెండర్ ను గ్యాస్ డెలివరీ బాయ్ కు అంద జేయాలని పేర్కొన్నారు. గ్యాస్ ఏజెన్సీతో బుక్ చేసుకున్న తర్వాత, లబ్దిదారుడు ఉచిత గ్యాస్ సిలిండర్కు అర్హుడని ఒక ఎస్ఎంఎస్ సందేశాన్ని లబ్దిదారుని మొబైల్ కు రావడం జరుగుతుందని, లబ్ధిదారుడు ఇదివరలో గ్యాస్ ఏజెన్సీకి చెల్లించిన మొత్తము పైకం, పట్టణ ప్రాంతాల్లో 1 రోజు తర్వాత, గ్రామీణ ప్రాంతాల్లో 02 రోజుల తర్వాత లబ్దిదారుడు చెల్లించిన గ్యాస్ ఖర్చు మొత్తం లబ్దిదారుడి ఆధార్ లింక్ చేయబడిన బ్యాంక్ ఖాతాకు జమ చేయబడుతుందని వివరించారు. వచ్చే ఏడాది ఆర్థిక సంవత్సరంలో మూడు (03) సిలిండర్లు ఉచితంగా నాలుగు నెలలకు ఒకసారి 1. ఏప్రిల్ నుండి జూలై వరకు మొదట సిలిం డర్ 2. ఆగస్ట్ నుండి నవంబర్ మధ్య రెండవది 3. డిసెంబర్ నుండి మార్చి వరకు మూడవ సిలిండర్ ఉచితంగా అంద జేయబడునని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు అన్ని కేటగిరీ లలో 93784 మంది గ్యాస్ సిలిం డర్లు బుక్ చేసుకున్నారని, 54011 మంది కి డెలివరీ జరిగిందని , వాటిలో అర్హులైన 37385 మందికి 3 కోట్ల రూపాయలు దీపం పథకం కింద లబ్ధి చేకూరు తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల ఆర్థికంగా మేలు చేయు టకు ఉద్దేశించిన ఈ ఫదకం, లబ్దిదారులు వినియోగించుకొని ఎటువంటి అవకతవకలకు గాని, బ్లాక్ మార్కెట్ లో అమ్ముటకు గాని పాల్పడరాదని జిల్లా లోని లబ్ది దారులు అందరుకు విజ్ఞప్తి చేశారు.ఈ పత్రికా సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వి.భాస్కర రావు పాల్గొన్నారు.

# 18 ఏళ్ల లోపు పిల్లలను దత్తత తీసుకోవచ్చు

### జిల్లా సీనియర్ సివిల్ జడ్జి వెంకట శేషమ్మ



**విశాఖపట్నం, నవంబర్ 7 (ఆంధ్రపత్రిక):** జిల్లా సమగ్ర బాలల సంరక్షణ కార్యాలయం నందు డిస్ట్రిక్ట్ సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి వెంకట శేషమ్మ అధ్యక్షతన, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జయదేవి వారి సమక్షంలో అనాథ బాలికలకు ఊయలను ప్రారంబించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇటువంటి ఊయలలు జిల్లాలో పలు ప్రాంతాలలో ఉంచాలని, వాటికి సి.సి కెమెరాల పర్యవేక్షణ ఉండాలని తెలియచేసారు. అనంతరం కార్యాలయం నందు శిశు రక్షణ దినోత్సవం సందర్భంగా లైన్ డిపార్ట్మెంట్స్ అందరితో కలిసి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ వైద్య ఆరోగ్య శాఖ, శిశు సంరక్షణ శాఖ అధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశం నందు వెంకట శేషమ్మ, డిస్ట్రిక్ట్ సీనియర్ సివిల్ జడ్జ్ వారు మాట్లాడుతూ, పిల్లలకు రక్షణగా ఈ శిశు గృహాలు ఉన్నాయని, పిల్లలను దత్తత తీసుకునే వారు చట్ట బద్దంగా దత్తత తీసుకోవాలని అటువంటి వారిని ఉదాహరణగా బీహార్ నుండి ఒక జంట, లోకల్ గా ఉన్న ఒక జంట దత్తత తీసుకుని ఆ పిల్లలకు తల్లితండ్రులవడమే కాకుండా అన్ని విధాలా సంరక్షణ కలుగచేస్తున్నారని కనుక ఎవరూ కూడా చట్ట విరుద్ధంగా దత్తత తీసుకోరాదని శిశు రక్షణ దినోత్సవం అనగా ఒక సంవత్సరము లోపు పిల్లలనే శిశువులు అంటారని, కానీ పిల్లలనగా 5-6 సం.ల పిల్లలు కూడా 18 సం.లు లోపు వారిని చట్టబద్దంగా పిల్లలంటారని, పిల్లలు కలగని వారు ఇక్కడ దత్తత తీసుకోవచ్చని వారికి చట్ట రీత్యా అన్ని వారసత్వ హక్కులు కలుగుతాయని తెలియచేసారు. డా.బి.ఉమావతి మాట్లాడుతూ, పిల్లలు పుట్టేముందే ఏమైనా లోపాలు ఉన్నట్లయితే టిఫ్ఫా స్కానింగ్ ద్వారా తెలుసుకోవచ్చని దాని ద్వారా ముందుగానే ట్రీట్మెంట్ చేయొచ్చని పిల్లలు కలగనివారు ఇక్కడ సంప్రదించి దత్తత తీసుకోవాలని తెలియచేసారు. డెమో బి.నాగేశ్వర రావు, మాట్లాడుతూ, శిశు రక్షణ దినోత్సవం ప్రతీ సంవత్సరం నవంబర్ 7 వ తేదిన జరుపుకుంటామని యూరోప్ లో 1990 మొదట్లో శిశు మరణాల రేటు తగ్గించటానికి చర్యలు తీసుకోవడంలో, అవగాహన కల్పించేందుకు నవంబర్ 07 వ తేదిన శిశు సంరక్షణ దినోత్సవం జరుపుకోవాలని నిర్ణయించారు. తర్వాత అమెరికా, మిగతా దేశాలు కూడా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాయి. నవజాత శిశువు లలో రోగ నిరోధక శక్తిని పెంపొందించటానికి, శిశు మరణాల రేటు తగ్గించటానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో అవగాహన కల్పించటమే దీని ముఖ్యోద్దేశ్యం అని తెలియచేసారు. శిశువులందరికి, పిల్లలందరికీ అన్ని రకాల వ్యాధి నిరోధక టీకాలు సమయానుకూలంగా వేయించి శిశువు కు రక్షణ కలుగచేస్తూ సమతుల్య ఆహారాన్ని అందచేస్తూ శారీరక, మానసిక పెరుగుదల గుర్తిస్తూ ఉండాలని తెలియచేసారు. ఈ సమావేశంలో ఐ సి డి ఎస్ అధికారులు, సిబ్బంది, శిశువులు, తల్లి తండ్రులు, దత్తత తీసుకున్నవారు, లీగల్ సెల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వ్యర్థ పూలతో మహిళలు అగర్బత్తులు తయారు చేయడం స్ఫూర్తిదాయకం

### అగర్బత్తి యూనిట్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ పి ప్రశాంతి



**రాజమహేంద్రవరం, నవంబర్ 7 ( ఆంధ్రపత్రిక):** మహిళలు స్వయం ఉపాధి కార్యక్రమాల ద్వారా వారు తీసుకున్న రుణాలను ఆదాయ వనరులుగా మార్చుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం కడియం ప్రాంతంలో వ్యర్థపూల పదార్థాలతో అగర్బత్తుల తయారీ యూనిట్ లో శిక్షణ పొందిన మహిళలతో కలెక్టర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేడు మహిళలు అన్ని రంగాల్లో ముందడుగు వేస్తున్నారని స్వయం ఉపాధి కార్యక్రమాలు చెప్పడం ద్వారా పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. అక్టోబరు 20 వ తేదీన పర్యావరణ పరిరక్షణ, వ్యర్థ పూల నుంచి ఆదాయ వనరుగా తుని లో ఏర్పాటు చేసిన అగరు బత్తులు తయారీ యూనిట్ ను సందర్శించడం జరిగిందని, అంతటితో ఆగకు ండా యూనిట్ స్థాపన కోసం ట్రైల్ రన్ నిర్వహించి ఎందరికో స్ఫూర్తి దాయకంగా నిలుస్తున్నట్లు స్వయం సహాయక సంఘాల మహిళలని కలెక్టర్ అభినందించారు. మొత్తం 52 మంది శిక్షణ పొందగా, వారిలో తొలి యూనిట్ స్థాపన కోసం 12 మంది ముందుకు రావడం అభినందనీయం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అగరపుత్రుడు తయారు చేసే ప్రక్రియను కలెక్టర్ కు వివరించారు. కెనరా బ్యాంక్ వారి సహకారంతో తొలుత 12 మందితో తొలి యూనిట్ స్థాపన దిశగా మహిళలు అడుగులు వేయడం జరుగు తోందన్నారు. యూనిట్ సందర్భంగా కలెక్టర్ వెంట డిఆర్డిఏ పిడి ఎన్విబిఎస్ మూర్తి, జిల్లా స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ అధికారి కే శ్రీనివాసరావు, స్వయం సహాయక సంఘాల మహిళలు ఉన్నారు.

## మానవులు అందరూ ప్రేమ శాంతి కరుణ కలిగి ఉండాలి: రెవ.పమ్మి అమృతరావు



**రావులపాలెం, నవంబర్ 7 (ఆంధ్రపత్రిక):** ప్రేమ శాంతి కరుణ చూపుటయే ప్రతి క్రైస్తవుని లక్ష్యం అని రెవ .పమ్మి అమృతరావు పేర్కొన్నారు .మండల పరిధిలోని ఈతకోట గ్రామ శివారు గంటి రోడ్ లో గల ఒలీవల స్వస్థత శాల ప్రార్థన మందిరం లో జరుగు చర్చి 9వ వార్షికోత్సావ మహాసభలను ఘనంగా ప్రారంభించారు . అనంతరం అయన మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సారాలుగా ఈ సభలు ను ఎంతో ఘనంగా ,భక్తి శ్రద్దలతో జరిపిస్తున్నామని ,అనేమంది పెద్దలు వచ్చి ఈ సభలలో ప్రసంగిస్తున్నారని ,తద్వారా ప్రేమ ,శాంతి అనేది వ్యాపించచేసి దేశ సౌభాగ్యం కొరకు పాటు పడాలని ,ముఖ్యం గా యువత చెడు వ్యసనాల నుండి బయటకు వచ్చి సన్మార్గం లో నడవాలని వారు పేర్కొన్నారు .దేశాలు మధ్య ,ప్రజలు మధ్య శాంతి సామరస్యం ఏర్పడాలని వారు కోరారు .ఈ సభలలో దేశం లోని వివిధ రాష్ట్రాలు నుండి సేవకులు వచ్చి ఈ రోజు ,రేపు ,ఎల్లుండి ప్రసంగిస్తారని పేర్కొన్నాను .వచ్చిన భక్తులకు విందు ఏర్పాట్లు చేసారు .భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కే.పీ.పాలెం సాయిబాబా ఆలయంలో ఘనంగా ప్రత్యేక పూజలు



**మొగల్తూరు నవంబర్ 7 ( ఆంధ్రపత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం కే.పీ.పాలెం సౌత్ గ్రామం అల్లం వారి మెరకలో వేంచేసి ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయం నందు ఆలయ వ్యవస్థాపకులు అందే రామ కృష్ణ ఆధ్వర్యంలో గురువారం ఉదయం నరసాపురం మండలం తూర్పుతాళ్ల గ్రామానికి చెందిన ఈవన పెద్దిరాజు-వేణు హేమంత్ పవన్ రుత్విక్ సాయి, మాధవి కుటుంబ సభ్యులు శిరిడి సాయిబాబా వారికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించి వారి ఆర్థిక సహకారంతో ఆలయ ఆవరణలో అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామం నలుమూలల నుండి సుమారుగా 200 మంది భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదమును స్వీకరించారు.

## పేరుపాలెంలో ఘనంగా ఆర్యవైశ్య కార్తిక వన సమారాధన



**మొగల్తూరు,నవంబర్ 7 (ఆంధ్రపత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం పేరుపాలెం సౌత్ గ్రామం లో స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వర ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం ఉదయం కార్తీక్ అన్న సమాధాన కార్యక్రమం నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘ నాయకులు జూలూరు తాతాజీ-జానకి, వేముల శ్రీనివాసరావు-ఆదిలక్ష్మి దంపతులు ఉసిరి తులసి మొక్కలకు ప్రత్యేక పూజలు మరియు శ్రీ సత్యనారాయణమూర్తి వ్రత పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం అర్చకులు శ్రీనివాసల కృష్ణచార్యులు వ్రత కార్యక్రమాన్ని జరిపించారు. పేరుపాలెం కాళీపట్నం మొగల్తూరు పసలదీవి నర్సాపురం గ్రామాల నుండి సుమారుగా 500 మంది ఆర్యవైశ్య సంఘ సభ్యులు కార్తీక వన సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. సంఘ అధ్యక్ష కార్యదర్శులు కోట్ల మారయ్య కోట్ల నాగేశ్వరరావు మరియు సంఘ పెద్దల ఆధ్వర్యంలో సభ్యులకు అసౌకర్యం కలగకుండా తగిన పర్యవేక్షణ నిర్వహించారు.





## విట్ ఎడ్యుకేషన్ ఫెయిర్‌లో

# సందడి చేసిన మంత్రి నారా లోకేష్

**విద్యార్థుల వినూత్న ఆవిష్కరణలను ఆసక్తిగా పరిశీలించిన మంత్రి**

**అంతర్జాతీయ యూనివర్సిటీల స్టాల్స్ సందర్శన**

**వీఐటీ ఇంటర్నేషనల్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఫెయిర్ లాంఛనంగా ప్రారంభం**

**మంగళగిరి నవంబర్ 7 (ఆంధ్రపత్రిక) :** ప్రజా రాజధాని అమరావతి ఐనవోలులోని ప్రఖ్యాత విద్యాసంస్థ వీఐటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇంటర్నేషనల్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఫెయిర్ లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆద్యంతం సందడి చేశారు. ముందుగా వర్సిటీ చేరుకున్న మంత్రి నారా లోకేష్ కు యూనివర్సిటీ నిర్వాహకులు, సిబ్బంది, విద్యార్థులు రెడ్ కార్పెట్ వేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎడ్యుకేషన్ పెయిర్ ను రిబ్బన్ కట్ చేసి మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. యూనివర్సిటీ ఆధ్వర్యంలో మొదటి అంతర్జాతీయ ఉన్నత విద్య ప్రదర్శనను పురస్కరించుకుని యూనివర్సిటీ ప్రాంగణంలో మొక్కను నాటారు.

**విద్యార్థుల వినూత్న ఆవిష్కరణలను ఆసక్తిగా పరిశీలించిన మంత్రి**

అంతర్జాతీయ ఉన్నత విద్య ప్రదర్శనలో వివిధ దేశాల ప్రతినిధులు ఏర్పాటుచేసిన స్టాల్స్ ను మంత్రి ఆసక్తిగా తిలకించారు. తమ దేశాల్లో ఉన్నత విద్య అభ్యసించేందుకు గల అవకాశాలు, కోర్సుల వివరాలు, అడ్మిషన్లు, ఉపకారవేతనాలు, సౌకర్యాలు వివరిస్తూ అమెరికా, బ్రిటన్, జర్మనీ, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా,కెనడాకు సంబంధించిన డెలిగేట్స్ ఈ స్టాల్స్ ను ఏర్పాటుచేశారు. స్టాల్స్ మొత్తం కలియతిరిగిన మంత్రి నారా లోకేష్ ఆయా దేశాల ప్రతినిధులతో సంభాషించారు. ఆయా దేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు అందిస్తున్న కోర్సులు, సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా విట్ యూనివర్సిటీ విద్యార్థులు వినూత్నంగా రూపొందించిన వివిధ ఆవిష్కరణలను మంత్రి నారా లోకేష్ వీక్షించారు. వ్యవసాయ పనులకు తక్కువ ఖర్చులో లభ్యమయ్యే, వరదలను గుర్తించగల అత్యాధునిక డ్రోన్ ను ప్రదర్శించగా మంత్రి ఆసక్తిగా తిలకించారు. విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. దీంతో పాటు విద్యార్థులు రూపొందించిన డ్రైవర్ రహిత వాహనం, రోబోటిక్ హ్యాండ్ రోవర్, స్మార్ట్ డాగ్ కోలార్, నెక్స్ట్ జనరేషన్ పీహెచ్ సెన్సార్స్ కలిగిన శక్తి 2.0, మూడు సెకన్లలో 180 కి.మీ స్పీడ్ అందుకోగల హైస్పీడ్ డ్రోన్, హ్యూమనాయిడ్ రోబోట్ ను మంత్రి పరిశీలించారు. ఆయా ఆవిష్కరణల గురించి విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. తమ సృజనతో అద్భుత ఆవిష్కరణలను రూపొందించిన విద్యార్థులను అభినందించారు. వారితో కలిసి సెల్ఫీలు, ఫోటోలు దిగారు.

## ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో

# పర్యావరణానికి ముప్పు

**- ప్రజల్లో అవగాహన పెంచేందుకు యువత ముందుకు రావాలి**

**గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి పిలుపు**



**అమరావతి, నవంబర్ 7 (ఆంధ్రపత్రిక):** ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో (ఈ-వేస్ట్) పర్యావరణానికి తీవ్ర ముప్పు వాటిల్లుతోందనీ, వీటివల్ల ఎదురయ్యే అనర్థాల గురిం చి ప్రజల్లో అవగాహన పెంచేందుకు యువత నడుం బిగించాలని గుంటూరు జిల్లా కలెక్టర్ నాగ లక్ష్మి పిలుపు నిచ్చారు. ప్రముఖ సెల్ఫోన్ల తయారీ కంపెనీ ఒప్పో ఇండియాతో కలిసి ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ గురువారం ఈ-వేస్ట్పై ప్రత్యేక అవగా హనా సదస్సు నిర్వహించింది. పలు పాఠశాలల విద్యార్థులతో పాటు ఎన్విరాన్మెంటల్ సైన్స్ ఇంజినీ రింగ్ విద్యార్థులు సదస్సుకు హాజరయ్యారు. దృశ్య మాధ్యమ పద్ధతిలో వీడియో సందేశాన్ని పంపిన కలెక్టర్ నాగలక్ష్మి ఈ వేస్ట్ వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ, ఏపీ ఎస్ఆర్ఎం. ఒప్పో కంపెనీల చొరవను ప్రశంసించారు. గ్రామీణ ప్రాంతాల్లోని స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘా లు సమస్యను పరిష్కరించడంలో భాగస్వాములు కావాలని సూచిం చారు. విశిష్ట అతిథిగా హాజరైన ఒప్పో ఇండియా కంపెనీ ప్రజా వ్యవహారాల విభాగం అధిపతి రాకేశ్ భరద్వాజ్ మాట్లాడుతూ. ప్రపంచ వ్యాప్తంగా సెల్ఫోన్ల తయారీలో రెండో స్థానంలో ఉన్న భారత్ ఈ-వేస్ట్ రీసైక్లింగ్లో వెనుకబడి ఉన్నామన్నారు. సదస్సు తదనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో రాకేశ్ భరద్వాజ్ పలు వివరాలను వెల్లడించారు. పర్యావరణ పరిరక్షణ కోసం ఒప్పో కంపెనీ రెడ్యూస్, రీయూజ్, రీ సైకిల్ అనే మూడు సూత్రాలను పాటిస్తుందన్నారు. ఈ వేస్ట్ మేనేజ్మెంట్ లో భాగంగా ఎక్కువ కాలం మన్నే సెల్ ఛార్జర్లు, ఇతరత్రా గాడ్జెట్లను తయారు చేస్తున్నామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా రోజుకు 50 మిలియన్ టన్నుల ఈ వేస్ట్ పేరుకుపోతుందనీ, దీన్ని ఎప్పటికప్పుడు తగ్గించకపోతే పర్యావరణానికి ప్రమాదం ఏర్పడే అవకాశాలు ఉన్నాయన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లోని ఐదారు విద్యా సంస్థలతో కలిసి ప్రజల్లో ఈ వేస్ట్ అవగాహనకు కృషి చేస్తున్నామని వివరించారు. యూనివర్సిటీ ఇన్చార్జి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ భరద్వాజ్ శివకుమారన్, డీన్ డాక్టర్ సీవీ టామి, ఎన్విరాన్మెంట్ సైన్స్ ఇంజినీరింగ్ విభాగం అధిపతి డాక్టర్ రంగభాష్యం, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ డెబ్లినా దుత్త ప్రసంగించారు. ఈ సందర్భంగా ఈ వేస్ట్ సేకరణ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఖజానా పెట్టెను ప్రారంభించారు. ఈ వేస్ట్ వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ విద్యార్థులు ప్రదర్శించిన దృశ్య రూపకం ఎంతగానో ఆకట్టుకుంది.

## సోషల్ మీడియా దుష్ప్రచారం

# దారుణం



**ఉగ్రవాదుల కన్నా వారు ప్రమాదకరం - అలాంటి వారిపై చర్యలు తీసుకోకుండా ఉండలేం**

**హోంమంత్రి అనిత హెచ్చరిక**

**అమరావతి, నవంబర్ 7 (ఆంధ్రపత్రిక):** పులివెందుల ఎమ్మెల్యే నోటి నుంచీ వినకూడని మాటలు వస్తున్నాయని హోంమంత్రి వంగలపూడి అనిత ఎద్దేవా చేశారు. రాజకీయాలలో ఎవరున్నా.. మా కుటుంబ సభ్యులను సైతం నీచంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో అమరావతి మహిళా రైతులు మానసిక క్షోభకు గురయ్యారన్నారు. మేం ఏరోజూ మిమ్మల్ని అడ్డుకోలేదన్నారు. ఇప్పుడు వరీ ఆఫీసుల వరీద దాడులు జరగలేదే అంటూ జగన్‌ను ఉద్దేశించి మాట్లాడారు. మాది ప్రజారంజక పరిపాలన.. 28 శాతం క్రైం రేట్ తగ్గిందన్నారు. రాజకీయ లబ్ధికోసం అభంశుభం తెలీని ఆడపిల్లల విషయంలో మాట్లాడొద్దన్నారు. గత ప్రభుత్వ హయాంలో పోలీసులను పని చేయనివ్వలేదని విమర్శించారు.

మేం చేస్తున్న అరెస్టులు తప్పు కాదని.. ఏది పడితే అది మాట్లాడితే చూస్తూ ఊరుకోవాలా అంటూ మండిపడ్డారు. సోషల్ వరీడియాలో పెట్టే పోస్టులు, ప్రచారంపై ఉగ్రవాదుల కంటే ఎక్కువ సీరియస్‌గా తీసుకోవాలన్నారు. ఇలాంటి వారికి బెయిల్ ఇవ్వడానికి వార్ రూం ఏర్పాటు చేస్తారట..భావ స్వేచ్ఛా ప్రకటనకి కూడా ఒక లిమిట్ ఉంటుందన్నారు. సోషల్ వరీడియాను ఉగ్రవాదుల కంటే ఎక్కువగా తీసుకోవాలన్నారు.

పేట్రేగిపోయి సోషల్ వరీడియా ముసుగులో నోటికొచ్చినట్టు బూతులు మాట్లాడితే ఎవరినీ వదలమని హెచ్చరించారు. దీనికోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకు రావడానికి సిద్ధమయ్యామని చెప్పారు. స్పెషల్ కోర్టులు ఏర్పాటు చేస్తామన్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలో పోలీసు తలెత్తుకు తిరిగేలా చేస్తామన్నారు. ఎన్డీఏ కూటమిలో బరి తెగించే వాళ్ళు లేరన్నారు. నా వరీద జాలి ఎందుకు కానీ? చాలామంది ఉన్నారు జాలి పడాల్సిన వారు ఉన్నారన్నారు. టీడీపీ వాళ్ళు పోస్టులు పెట్టినా కూడా వదలమన్న హోంమంత్రి.. మహిళ ఎవరైనా మహిళేనని స్పష్టం చేశారు.

## ఎలక్ట్రిక్ వాహనాల ప్రాముఖ్యతపై

# చర్చ



**అమరావతి, నవంబర్ 7 (ఆంధ్రపత్రిక):** గురువారం విజయవాడలోని రవాణా శాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డితో టాటా, జేఎస్ డబ్ల్యూ ఎంజీ మోటార్ అండ్ మహీంద్రా ప్రతినిధులు సమావేశమై పలు అంశాలపై చర్చించారు. రానున్న రోజుల్లో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం, వాటి ప్రయోజనాలపై మంత్రికి వివరించారు. ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిక్ మొబిలిటీ పాలసీలో, బ్యాటరీ ఎలక్ట్రిక్ వెహికల్స్ వంటి జీరో ఎమిషన్ వెహికల్స్ మాత్రమే ప్రమోట్ చేయాలని కోరారు.

## ప్రతిపక్ష హోదా లేనప్పుడు

# అసెంబ్లీకి వెళ్లి ఏం లాభం

**అందుకే అసెంబ్లీకి రాదల్చుకోలేదన్న జగన్**

**అమరావతి, నవంబర్ 7 (ఆంధ్రపత్రిక):** అసెంబ్లీ సమావేశాలకు దూరంగా ఉండాలని వైసీపీ నిర్ణయించింది. ప్రతి 3 రోజులకు ఒకసారి వరీడియా ద్వారా చంద్రబాబును ప్రశ్నిస్తానని వైసీపీ అధినేత వైఎస్ జగన్ ప్రకటించారు. అసెంబ్లీలో అధికార, ప్రతిపక్ష కూటమి ఉంటాయని.. మేం కాకుండా ప్రతిపక్షం లేనపుడు మమ్మల్ని ప్రతిపక్షంగా గుర్తించాలని జగన్ కోరారు. ప్రతిపక్షాన్ని గుర్తిస్తే ఎంత మంది ఎమ్మెల్యేలు ఉన్నా నాయకుడు ఉంటారు కదా అంటూ వ్యాఖ్యానించారు. 40 శాతం ఓట్లు వచ్చిన వారిని గుర్తించరా అంటూ ప్రశ్నించారు. ప్రతిపక్ష నాయకుడిగా గుర్తిస్తే సభలో మైక్ ఇవ్వాలి.. సభా పక్ష నాయకుడికి, ప్రతి పక్ష నాయకుడికి మైక్ ఇస్తేనే ప్రజా సమస్యలు చెప్పే అవకాశం ఉంటుందని జగన్ పేర్కొన్నారు. సమస్యలు చెప్పనీయకుండా ఉండటానికే ప్రతిపక్ష పార్టీని గుర్తించటం లేదన్నారు. మైక్ ఇస్తే ప్రభుత్వాన్ని ఎండగడతామని భయమని ఆయన అన్నారు. మైక్ ఇవ్వనపుడు అసెంబ్లీకి వెళ్లి ఉపయోగం ఏమి ఉందని అన్నారు. వరీడియా సమక్షంలో



ప్రతిపక్షంగా వ్యవహరిస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ నెల 11వ తేదీ నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాల్లో బడ్జెట్ సహా కొన్ని చట్ట సవరణ బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. ఇప్పటివరకూ ఉన్న ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌తో ఈ నెలాఖరుతో ముగియనున్న నేపథ్యంలో పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలన్న దానిపై బీఏసీలో చర్చించి నిర్ణయం తీసుకున్నారు.

## అన్న ప్రసాద భవనాన్ని

# సందర్శించిన టీటీడీ చైర్మన్

**తిరుమల, నవంబర్ 7, (ఆంధ్రపత్రిక) :** తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద భవనాన్ని బుధవారం రాత్రి టీటీడీ నూతన చైర్మన్ బి.ఆర్.నాయుడు పరిశీలించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులతో పాటు భక్తులతో కలిసి అన్న ప్రసాదం స్వీకరించారు. డిప్యూటీ ఈవో రాజేంద్ర అన్న ప్రసాదం కార్యాకలాపాలను చైర్మన్ కు వివరించారు. అన్న ప్రసాద భవనంలో ఒకరోజులో ఎంతమంది భక్తులు అన్న ప్రసాదాలను స్వీకరిస్తారు, అందిస్తున్న వివిధ రకాలైన ఆహార పదార్థాలు, అన్న ప్రసాద భవనం పని చేసే వేళలు తదితర విషయాల గురించి సవివరంగా తెలియజేశారు.



# స్టార్టప్‌లను ప్రారంభించాలి

**పాలసముద్రం నవంబర్ 7 (ఆంధ్రపత్రిక) :** అమరావతిలోని విట్ యూనివర్సిటీ ప్రాంగణంలో విట్-ఏపీ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన ఇంటర్నేషనల్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఫెయిర్‌ను విద్య ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. విద్యార్థులు రూ పొందించిన అధునాతన డ్రైవర్ లెస్ వ్యాన్, డ్రోన్, రోబోట్ వంటి నవీన ఆవిష్కరణలను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో లోకేష్ మాట్లాడుతూ... యువత ఉద్యోగం సాధించడంపై కాకుండా జాబ్ క్రియేటర్స్‌గా తయారుకా వాలన్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని స్టార్టప్‌లను ప్రారంభించాలన్నారు. ఇందుకు ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ సంపూర్ణ సహాయ, సహకారాలను అందిస్తుందని, రూ. 250కోట్లతో సీడ్ ఫండ్ ను కూడా ఏర్పాటుచేశామని చెప్పారు. యువత ఆకాంక్షలకు మద్దతుగా నవీన ఆవిష్కరణలు, పరిశోధనలు, అకడమిక్ ఎక్సలెన్స్‌లో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉండేలా బలమైన విద్యావ్యవస్థ నిర్మాణానికి కలిసి పని చేద్దామని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐటీ మినిస్టర్ శ్రీ నారా లోకేష్ గారు మరియు రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి భీమనేని చిట్టిబాబు నాయుడు గారు హాజరవడం జరిగింది.



## ఎమ్మార్పీ ఉల్లంఘనలు, బెల్టు షాపుల్ని

# ఉపేక్షించొద్దు

**తప్పు చేసిన వారు ఎవరైనా శిక్ష తప్పదనే సంకేతాలివ్వాలి**

**కల్తీ మద్యం రహిత రాష్ట్రంగా ఏపీని తయారు చేద్దాం**

**తక్కువ ధరకే మద్యంతో పాటు.. మద్య నిషేధానికీ కృషి చేయాలి**

**ఎక్సైజ్ సిబ్బందితో సమీక్షా సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర**

**అమరావతి, నవంబర్ 7 (ఆంధ్రపత్రిక):** మద్యం షాపుల్లో ఎమ్మార్పీ ఉల్లంఘనలు, బెల్టు షాపుల ఏర్పాటును సహించేది లేదని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఎక్సైజ్ శాఖ అధికారులకు సూచించారు. మంగళగిరిలోని ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయంలో మద్యం షాపుల నిర్వహణపై ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. కొత్త మద్యం పాలసీ అమలు, షాపుల కేటాయింపును పారదర్శకంగా అమలు చేసినందుకు అధికారులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు తెలిపారు. 3396 మద్యం షాపుల కేటాయింపులో ఎక్కడా ఎలాంటి వివాదాలకు తావులేకుండా చేయడం సంతోషకరం అన్నారు. గత కొద్ది రోజులుగా మద్యం షాపుల్లో ఎమ్మార్పీ ఉల్లంఘనలు, బెల్టు షాపుల ఏర్పాటుపై వస్తున్న ఆరోపణలపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవలని సూచించారు. బెల్టు షాపుల ఏర్పాటు చేసినట్లు తేలితే ఎంతటివారినైనా ఉపేక్షించొద్దన్నారు. ఎక్కడైనా ఉల్లంఘనలు జరిగినట్లు గుర్తిస్తే భారీ జరిమానాలతో పాటు కఠినమైన చర్యలు తప్పవని, మాట వినకుంటే షాపు లైసెన్సు కూడా రద్దు చేస్తామనే హెచ్చరిక ప్రతి షాపు నిర్వాహకులకు తెలియజేయాలి. ప్రజారోగ్యం సంక్షేమమే ధ్యేయంగా మద్యం పాలసీని అమల్లోకి తీసుకొచ్చాం. మద్యం అమ్మకాలలో ఎలాంటి కల్తీని ఉపేక్షించేది లేదని, బెల్టు షాపులను పూర్తిగా కట్టడి చేయాలని సూచించారు. కల్తీ మద్యం నివారించడానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు.




మద్యం వినియోగదారుల ఆరోగ్యాన్ని కూడా దృష్టిలో పెట్టుకున్నాం. ప్రాథమిక స్థాయిలో ఎక్స్‌ట్రా న్యూట్రల్ ఆల్కహాల్‌పై ఇప్పటి వరకు 6 పారామీటర్స్ ప్రకారం పరీక్షలు జరుగుతుండగా.. ప్రస్తుతం వాటిని 13కు ప్రజలపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం. ఇప్పటి వరకు బాటిలింగ్‌కి సిద్ధంగా ఉన్న విస్కీ, బ్రాందీ, వోడ్కా, రమ్‌లో ఆల్కహాల్ శాతాన్ని మాత్రమే పరీక్షిస్తుండగా.. ఇకనుండి తొమ్మిది రకాలుగా పరీక్షించాలని నిర్ణయించాం. ఈ పరీక్షలకు గ్యాస్ క్రోమోటోగ్రఫీ విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చాం. బి ఐ ఎస్ మార్గదర్శకాలకు అనుగుణంగా రాష్ట్రంలోని ఎక్సైజ్ ల్యాబుల్లో పారదర్శకంగా పరీక్షలు నిర్వహించాలని అధికారుల్ని సూచించారు. ముఖ్యంగా బెల్టు షాపులు, ఎమ్మార్పీ ఉల్లంఘనలపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కల్తీ మద్యం రహిత రాష్ట్రంగా మార్చేలా చూడాలని అధికారులను సూచించారు. మద్యం వినియోగదారులకు తక్కువ ధరకే నాణ్యమైన మద్యం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అదే సమయంలో డీ అడిక్షన్ కేంద్రాలను ఏర్పాటు చేసి వీలైనంతగా మద్య వినియోగాన్ని నియంత్రించాలని మంత్రి కొల్లు రవీంద్ర అధికారులను సూచించారు. సమావేశంలో ఎక్సైజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా, ఎక్సైజ్ డైరెక్టర్ నిశాంత్ కుమార్, ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ, అడిషనల్ కమిషనర్స్, జాయింట్ కమిషనర్స్, డిప్యూటీ కమిషనర్లు, ఎక్సైజ్ సూపరింటెండెంట్లు పాల్గొన్నారుం

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com